# అభివృద్ధిలో ఆలస్యం జరిగే శిశువులకు

# ముందుగా చేయదగిన పనుల కరదీపిక - వరుస క్రమం - 2

## కఠినమైన చలనం మరియు సున్నితమైన చలనం


రచయితలు

డాక్టర్ అమర్ జ్యోతి పెర్షా

ఎన్. సి. శ్రీనివాస్

ఆర్. సి. నిత్నవారె



ISO 9001 Registered

జాతీయ మానసిక వికలాంగుల సంస్థ

(వికలాంగజనుల కార్యవిభాగము, సామాజిక న్యాయ మరియు అధికారిత మంత్రాలయము, భారత ప్రభుత్వము)

(ఐ యస్ ఒ 9001 : 2008 సంస్థ)

మనోవికాస్‌నగర్, సికింద్రాబాద్-500 009. ఆంధ్రప్రదేశ్, ఇండియా

దూరవాణి : 040-27751741 ఫ్యాక్స్ : 040-27750198

ఇ-మేల్ : library@nimhindia.org

వెబ్‌సైట్ : www.nimhindia.org, www.nimhindia.gov.in

# అభివృద్ధిలో ఆలస్యం జరిగే శిశువులకు ముందుగా చేయదగిన పనుల కరదీపిక

## వరుస క్రమం 2 - కఠినమైన చలనం మరియు సున్నితమైన చలనం

రచయితలు
డాక్టర్ అమర్ జ్యోతి పెర్షా
ఎన్.సి. శ్రీనివాస్
ఆర్.సి. నిత్నవారె

కాపీరైట్ © 2012
జాతీయ మానసిక వికలాంగుల సంస్థ
సికిందారాబాదు - 500 009

పున:ముద్రణ 2013

**IMPORTANT**

© All rights including copyrights reserved with National Institute for the Mentally Handicapped, the publishers. No part of this book shall be reproduced or copied in any form or by any means (graphic, electronic or mechanical) or reproduced on any information storage device, without the written permission of the publishers.

## అభివృద్ధిలో ఆలస్యం జరిగే శిశువులకు ముందుగా చేయదగిన పనుల కరదీపిక

క్రమం 1. జ్ఞానం, శ్రవణం, దృష్టి

క్రమం 2. కఠినమైన చలనం, సునితమైన చలనం

క్రమం 3. మాటలు, భాష, ప్రతిస్పందనలు, సాంఘిక అంశాలు

ISBN 81 89001 98 1

# విషయసూచిక


ముందుమాట

ఉపోద్ఘాతము

పరిచయము

అభివృద్ధిలో రంగాలు

| | |
|---|---|
| 1. కఠినమైన చలనం | 13 to 64 |
| 2. సున్నితమైన చలనం | 65 to 128 |
| అనుబంధం | 129 to 134 |
| పరిశీలన గ్రంథాలు | 135 to 144 |

टी.सी. शिवकुमार
निदेशक
**T.C. SIVAKUMAR**
Director

राष्ट्रीय मानसिक विकलांग संस्थान
(सामाजिक न्याय और अधिकारिता मंत्रालय, भारत सरकार)
**NATIONAL INSTITUTE FOR THE MENTALLY HANDICAPPED**
(Ministry of Social Justice and Empowerment, Government of India)
(An ISO 9001 : 2008 Institution)

# ముందుమాట

వైకల్య పునరావాస రంగంలో పనిచేసే నిపుణుల కార్యాచరణలో మొట్టమొదటి అంశం వైకల్యాన్ని ఆపటమే అవుతుంది. కొన్ని సందర్భాల్లో ఈ విషయం వారి దృష్టినుండి దూరమవుతాయి. అలాంటి సందర్భాల్లో ముందుగా చేపట్టదగిన పనులు మొట్టమొదటి ముఖ్యమైన మెట్లు అవుతాయి. అపుడే వైకల్యానికి గురికాగల పిల్లలు, గురిఐనవారి తీవ్రతను తగ్గించటానికి వీలవుతుంది. స్థాపించినప్పటి నుండి, జాతీయ మానసిక వికలాంగుల సంస్థ 0–3 సంవత్సరాల వయసున్న పిల్లల (ఎవరికైతే చేపట్టదగిన పనులు అవసరమవుతాయో) పై దృష్టిసారిస్తూనే ఉంది. సేవలందించిన తర్వాత పొందిన అనుభవాలు అనుసరించి రెండు విద్యాకార్యక్రమాలు రూపొందించాము P.G.Diploma in Early Intervention and M.Sc. in Disability Studies (Early Intervention). ఈ కార్యక్రమాల్లో శిక్షణ పొందినవారు సరైన సేవలందిస్తూ, క్షేత్రస్థాయిలో మానవ వనరుల్ని ఏర్పరచగలుగుతారు.

పై పనులుకాక, జాతీయ మానసిక వికలాంగుల సంస్థ కొన్ని జిల్లాల్లో ముందుగా చేపట్టదగిన పనుల కేంద్రాలను స్థాపించింది. వాటి ద్వారా క్షేత్రస్థాయిలో ఎంతవరకు సేవలు అవసరమో లెక్కించటానికి వీలుకలుగుతుంది. ఇదేకాక స్వల్పకాలిక శిక్షణ కార్యక్రమాల్ని సేవలందించేవారికోసం ఏర్పాటు చేస్తున్నాము. ఈ కార్యక్రమాలన్నిటిని సజావుగా నడపటానికి జా.మా.వి.సం శిక్షణ సామగ్రిని తయారుచేసి శిక్షణార్థుల నైపుణ్యాలు పెంచటానికి ప్రయత్నించింది. కానీ విశాలంగా వ్యాపించి ఉన్న జనాభా, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని వారి పరిస్థితి ఒక గొప్ప సవాలుగా నిలిచి ఉంది. ఇందుకోసం సరైన కరిక్యులం, దాంట్లో వేర్వేరు విషయాల సంయమనం కల్పించటం ద్వారా ఆరోగ్య, స్త్రీ, శిశు సంక్షేమ అభివృద్ధి మరియు వైకల్యపునరావాస రంగాల్లోని నిపుణులు, వైద్యులు మొ॥ వారి నైపుణ్యాలు పెంచటానికి ప్రయత్నించటం జరిగింది. జా.మా.వి. సంవత్సరంలోని ఈ విభాగం సభ్యులు ఈ ప్రయత్నంలో కావలసిన శిక్షణ కరదీపికలు తయారుచేసి ఇంతవరకు చేరని వారిని చేరటానికి నడుంకట్టారు. వారి ప్రయత్నంగానే ఇపుడు మూడు వేర్వేరు శిక్షణ కరదీపికలు తయారు చెయ్యటం జరిగింది. అభివృద్ధిలో ఆలస్యం జరిగే శిశువులకు ముందుగా చేపట్టదగిన పనుల కరదీపిక.

క్రమం 1. జ్ఞానం, శ్రవణం, దృష్టి
క్రమం 2. కఠినమైన చలనం, సున్నితమైన చలనం
క్రమం 3. మాటలు, భాష, ప్రతిస్పందనలు, సాంఘిక అంశాలు

ఈ కరదీపిక ఈ క్షేత్రంలో ఉండే నిపుణులకు పరిశీలన గ్రంథంగా ఉపయోగపడుతుంది. దీనితో సరైన శిక్షణ కార్యక్రమాల ద్వారా ఇప్పుడు ఉన్న వారికంటె ఎక్కువ మంది సేవలందించి మానవవనరుల్ని పెంచవచ్చు.

డాక్టర్ అమర్‌జ్యోతి పెర్సా నేతృత్వంలోని బృందం ఈ 'సేవా కరదీపిక'ను రూపొందించటంలో తీసుకున్న శ్రమను నేను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. ఈ కరదీపిక ఈ రంగంలో ఒక విశిష్టమైన గ్రంథం అవుతుంది.

జా.మా.వి.సం ఈ విషయంపై ఇప్పటికే ప్రచురించిన గ్రంథాలు, పోస్టరులు, బ్రోషరులు, కరపత్రాలతో ఈ మూడు వరుస ప్రచురణలు కలిసి ఒక సమగ్ర పేకేజిగా తయారవుతుందని విశ్వసిస్తున్నాను.

ఈ భాగంతో జా.మా.వి.సం॥ ముందుగా చేపట్టదగ్గ కార్యాల సేవల్ని దేశంలోని అన్ని మూలలకు తీసుకువెళ్తుందని గట్టిగా నమ్ముతున్నాను.

తేది : 1 మార్చ్ 2011
స్థలం : సికిందరాబాద్.

(టి.సి. శివకుమార్)

मनोविकास नगर, सिकंदराबाद - 500 009 तार : मनोविकास दूरभाष : (का) 27759267 (नि) 27992617 फेक्स : 040-27758817
Manovikasnagar, Secunderabad - 500 009. Grams : MANOVIKAS Phones : 27759267 Fax : 040-27758817
E-mail : director@nimhindia.org, nimh.director@gmail.com Website : www.nimhindia.org

# ఉపోద్ఘాతము

వృత్తిసంబంధ నిపుణులు, వైద్యులు, విషయ నిపుణులు మొ॥ వారి విషయం కాని పిల్లల అభివృద్ధికి సంబంధించిన అవసరాల్ని దృష్టిలో పెట్టుకుని ఈ పుస్తకం తయారు చెయ్యటం జరిగింది. ప్రాథమిక సమాచారాన్ని ఈ పుస్తకంలో ఇచ్చాము. అవసరమైన చోట సాంకేతిక వివరాలు, పూర్వరంగం కూడా దీంట్లో పొందుపరిచాము. ఈ పుస్తకం చదివి అవగాహన చేసుకుంటే వీరంతా శిశువులకు, తల్లిదండ్రులకు ముందుగా చేపట్టగల ప్రణాళికను, సేవలను అందించగలరు. అయినా ప్రతి విభాగం సమగ్రంగా రచించబడి పాఠకులు సేవలందించగలరని నమ్ముతున్నాము. కానీ పాఠకుల వ్యక్తిగత విషయాన్ని తప్ప మిగిలిన దానిలో నిష్ణాతులుకాలేరు. కాబట్టి ఈ రంగంలో నిపుణుల్ని సంప్రదించటం తప్పనిసరి.

ఈ పుస్తకంలో వేర్వేరు వ్యక్తులకు ఇవ్వదగిన సేవల గురించి తెలిపాము. వైకల్యం చెందగల శిశువులు, అభివృద్ధిలో ఆలస్యం జరుగుతున్న శిశువులు, లేక ఇప్పటికే వైకల్యం ఉండే శిశువుల గురించి వివరించాము. దీనిలో ఉపయోగించిన భాష సరళంగా ఉండి సాంకేతిక పదజాలాన్ని సులభమైన పదాలతో వివరించటం జరిగింది. వివరించిన విషయాల్ని వీలైనన్ని చిత్రాలతో, బొమ్మలతో సరళతరం చేశాము. శిశువులు ఎదుర్కొనే సమస్యలు / వైకల్యాలను ఒక ఎర్రని జెండాతో సూచించటం చేశాము. అలాగే వేర్వేరు వైకల్యాలను కన్ను, చెవి, చక్రాలబండితో సూచించటం జరిగి ఎలాంటి మార్పులు చెయ్యాలో సూచించాము.

ఈ పుస్తకంలో రెండు అభివృద్ధి భాగాలు ఉన్నాయి. 1. కఠినమైన చలనం 2. సున్నితమైన చలనం

ప్రతి భాగంలో రెండు విభాగాలు ఉన్నాయి. మొదటి దాంట్లో సంక్షిప్తమైన పరిచయం, దాని తర్వాత అభివృద్ధి దశలు, మైలురాళ్లు, వాటి ప్రాముఖ్యం, లోపాలు, ఆలస్యాలు, విపరీత/అసాధారణ పరిస్థితుల వివరాలు, వాటివల్ల శిశువుపై కలిగే ప్రభావాలు ఇవ్వటం జరిగింది. రెండో విభాగంలో శిశువు సాధించాల్సిన నైపుణ్యాలు, దానికై మనం చేపట్టదగిన పని / పద్ధతులు ఉంటాయి. ఇక్కడకూడా ఎన్నో బొమ్మలతో విషయాన్ని వివరించి పాఠకుల అవగాహన పెంచటానికి ప్రయత్నించాము ఎక్కడైతే మార్పులు చెయ్యాలో, అవసరమవుతాయో అక్కడ వాటిని సూచించాము.

**కఠినమైన చలనం :** ఒక పరిచయం తర్వాత శిశువు కఠినంగా చేసే చలన వివరాల్ని, అభివృద్ధి మైలురాళ్లను (శిశువు మొదటి 36 నెలల కాలం వరకు) వివరించటం జరిగింది. పాఠకుని అవగాహన కోసం చలన అభివృద్ధిలోని కొన్ని సూత్రాలను సూచించాము. చలన వ్యవస్థలో వచ్చే కొన్ని వైద్యలక్షణాల్ని వివరించి విపరీత పరిస్థితులు, చలన లోపం వల్ల ఏర్పడే ప్రవర్తన మార్పులు వివరించాము. అలాగే శిశువు అభివృద్ధిపై చలన లోపాలు ఎలాంటి ప్రభావాన్ని చూపుతాయో కూడా ఇక్కడ ఇచ్చాము. చలన నైపుణ్యాల్ని అభివృద్ధి చేయదలచిన నిపుణుడు అనుసరించాల్సిన సలహాలు ఇచ్చాము. శిశువును ఎత్తుకోవటం, తీసుకువెళ్లటం మొ॥ ఈ ప్రక్రియలో ముఖ్యమైనది కాబట్టి ఆ వివరాలు పటాలతో ఇచ్చాము.

ముఖ్యంగా 23 అంశాలను వివరించాము. ఒక్కోదాంట్లో శీర్షిక, సాధారణ శిశువు ఎలా ప్రవర్తిస్తాడో ఆ వివరాలు, దాని ప్రాముఖ్యత, సమస్యలు, ఆలస్యాలు, విపరీత/అసాధారణ పరిస్థితులు ఇవ్వటం చేశాము.

అలాంటి పరిస్థితుల్లో చేపట్టదగిన పనులు, సోపానాలు, పద్ధతులు వివరంగా రాశాము. ప్రత్యేక లోపాలు, వైకల్యాలకు ప్రత్యేక గుర్తులు ఇచ్చి మార్పులు సూచించాము.

చివరగా మెదడు పక్షవాతం ఉన్న శిశువులకు కొన్ని క్రీడలు సూచించాము.

**సున్నితమైన చలనం:** ఈ భాగం పరిచయం శిశువులు చేసే పనులలో చెయ్యి ప్రాముఖ్యత అర్ధం చేసుకోవాలని తెలుపుతుంది. శిశువు చెయ్యి పనులు చెయ్యటానికి ముందు ఎలాంటి సరళమైన కృత్యాలు చేయగలగాలో తెలిపాము. అలాగే చెయ్యి ప్రాథమిక చలన నైపుణ్యాలు, వాటిలో క్లిష్టమైన అంశాలు వివరించాము. ఏ వయస్సులో ఏ చలన నైపుణ్యం అభివృద్ధి చెందాలో ఇవ్వటం జరిగింది. సున్నితమైన చలన అభివృద్ధిలో కొన్ని ప్రాథమిక సూత్రాలు కూడా క్లుప్తంగా ఇచ్చాము.

వివిధ సున్నితమైన చలన నైపుణ్యాలు, వాటి అభివృద్ధి దశలు వివరిస్తూ, చలన ఆలస్యాలు, అసాధారణ ప్రవర్తన/పరిస్థితి, వాటి వల్ల ఏర్పడే ప్రవర్తన గుర్తులు పట్టికలో ఇచ్చాము. ఈ లోపాలవల్ల జ్ఞానం సంపాదించటం, సంభాషించటం, సాంఘిక అభివృద్ధిపై దుష్ప్రభావాల్ని స్పష్టంగా చూపించటం జరిగింది. కొన్ని సందర్భాల్లో చేయాల్సిన మార్పులు, చలన నైపుణ్యాల్ని అభివృద్ధి చేసే కొన్ని కృత్యాల్ని పాఠకులకు సూచించాము.

ఈ విభాగంలో ఒక్కో అంశంపై శీర్షిక, సాధారణంగా శిశువు అభివృద్ధి ఎలా ఉంటుంది, ప్రాముఖ్యత, అసాధారణ పరిస్థితుల్లోని సమస్యలు, చేపట్టదగిన పనులు వివరించాము. ఇలా 22 అంశాల గురించి వివరించాము. అవసరమైన చోట పటాలు ప్రచురించాము. లోపాలు, మార్పులు సరైన గుర్తులతో వివరించాము.

ఈ భాగంలో 12 అంశాలను సాధారణంగా జరిగే అభివృద్ధి, దాని ప్రాముఖ్యం చర్చించాము. అభివృద్ధిని పెంపొందించటానికి, సమస్యల్ని సాధించటానికి చేపట్టదగిన కార్యాలు/కృత్యాల్ని సూచించాము.

ఈ మూడు పుస్తకాలను అనువాదం చేసిన శ్రీ కే.వేణుగోపాల్ రావు (A.P.E.S. (Retd.), S.C.E.R.T., Hyderabad) గారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాము.

- డాక్టర్ అమర్ జ్యోతి పెర్షా
- ఎన్.సి.శ్రీనివాస్
- ఆర్.సి.నిత్సవారె

# పరిచయము

ముందుగా చేపట్టగల పనులంటే అంగవైకల్య క్షేత్రంలో అభివృద్ధిలో ఆలస్యం జరగగల శిశువులు లేక ఇప్పటికే అభివృద్ధి ఆలస్యమయిన శిశువులకు మార్గదర్శనం, సహాయం, వాటి అమలు. మనదేశంలో ఇప్పటికే ఈ సేవలు సేవాతత్పరత గల వ్యక్తులచే అందించబడుతుంది. కానీ విస్తృతమైన, నాణ్యతగల సేవలు చాలా తక్కువగా అందుబాటులో వున్నాయి. శిక్షణ పొందిన వారు చాలా తక్కువగా ఉన్నారు. వారుకూడా వారి క్షేత్రాల్లో మాత్రమే నైపుణ్యం కలిగి ఉన్నారు.

మానసిక వైకల్యం జ్ఞానరంగ తరుగుదల క్షేత్రంలో ముందుగా చేపట్టదగిన కార్యక్రమాలు చాలా క్లిష్టమైన ప్రక్రియ. ఎందుకంటే జ్ఞానరంగ అభివృద్ధి, ప్రజ్ఞ సాధించటానికి చలనం, మాటలు, భాష, సంభాషణ, దృష్టి, శ్రవణ జ్ఞానాలు, సాంఘికీకరణ మొ॥ కారకాలుగా ఉంటాయి. కుటుంబం, ఇంటి వాతావరణం, సాంఘిక, ఆర్థిక పరిస్థితులు, సంస్కృతి, నమ్మకాలు మొ॥ కూడా పిల్లల అభివృద్ధిని ప్రభావితం చేస్తాయి. కాబట్టి ఈ కార్యక్రమంలో డాక్టర్లు., ఫిజియోడాక్టర్లు, వృత్తి డాక్టర్లు, భాషణ డాక్టర్లు, శ్రవణ నిపుణులు, శిశు అభివృద్ధి నిపుణులు, మనోవిజ్ఞాన నిపుణులు, సంఘసేవకులు, నర్సులు, ఇతరుల నుండి వృత్తిసంబంధిత మరియు సాంకేతిక విషయాలు అవసరమవుతాయి.

**సంధించాల్సిన జనభా :** అభివృద్ధిలో వెనకపడబోయే శిశువులు, అభివృద్ధిలో ఇప్పటికే వెనకపడిపోయి వైకల్యం చెందిన చిన్న పిల్లలు మనం సంధించాల్సిన జనాభా. ఈ జనాభా చాలా వైవిధ్యమైన జట్టు. వారిలో రకరకాల రోగలక్షణాలు, రోగ నిర్ధారణలు, లోపాలు, సామర్థ్యస్థాయిలు, పరిస్థితులు, చిక్కులు మొ॥ కలిగివుంటారు. దానికి అనుగుణంగా వారికి ఇవ్వాల్సిన కృత్యాలు వేర్వేరుగా ఉంటాయి. అవి సంపూర్ణంగా, సమగ్రంగా ఉండాలంటే నిపుణులు పాలుపంచుకోవాల్సి ఉంటుంది.

ఈ రంగంలో నిపుణులతో విశిష్ట సేవలు అత్యున్నత సంస్థల్లోనూ, పట్టణ ప్రాంతాల్లో మాత్రమే లభిస్తుంది. సుమారు 70% భారతీయులు పల్లెల్లో ఉంటారు. అలాటప్పుడు సేవలు అవసరమున్న జనాభాకు ఈ సేవలు అందుబాటులో లేకపోవచ్చు. ఇవన్నీ దృష్టిలో ఉంచుకొని ముందుగా చేపట్టాల్సిన పనుల పథకంవేసి అమలు చెయ్యటం ఒక పెద్ద సవాలు.

**కరిక్యులమ్ :** మనం సంధించాల్సిన విషయాన్ని బట్టి, అంటే శిశువు, కుటుంబం, ఇల్లు మొ॥ వేర్వేరు పాఠ్యప్రణాళికలు ఉన్నాయి. అందులో శిశువు కేంద్రబిందువుగా ఉంటుంది. శిశువుకే మనం చేయదగ్గ పనులు చేపడతాము. మనం ఏంచేసినా శిశువు అభివృద్ధిని పెంచటం, కొత్త నైపుణ్యాలు సాధించటం, స్వతంత్రంగా పనులు చెయ్యటం, తర్వాత రాబోయే వైకల్యాన్ని నిరోధించటం మొ॥ కొరకే.

ప్రతిఒక్క కరిక్యులంలో శిశువు ఏమి నేర్చుకోవాలి, దానికి సరైన పద్ధతి ఏది అనే విషయాలు ఉంటాయి. కరిక్యులంను రూపొందించే సమయంలో గుర్తుంచుకోవాల్సిన విషయాలు ఏవంటే, ప్రతి శిశువు ప్రత్యేక లక్షణాలు కల్గి ఉంటుంది. అభివృద్ధి, తదితర సంబంధిత సమస్యల్ని కల్గి ఉంటుందనే విషయాలు. అందుకే ఈ కార్యక్రమం ప్రణాళిక వ్యక్తిగతంగా తయారుచేసి అవసరమైన చోట శిశువు అవసరాలకనుగుణంగా మార్పుల్ని సూచించటం జరిగింది.

ఈ కరిక్యులాలు చివరగా ఉపయోగించే వారిని బట్టి మారుతుంది. వేర్వేరు విభాగాల్లో నిపుణులు, నిపుణులు కానివారు, ఉచ్చస్థాయి, మధ్యమ, క్షేత్రస్థాయి ఉద్యోగులు లేక శిశువుల పోషకులు. అలాగే ఈ కార్యక్రమం ఎక్కడ అమలుచేస్తామో అంటే ఇల్లు, కేంద్రం, గ్రామీణ, పట్టణ ప్రాంతాలు మొ॥ దాన్ని బట్టి కూడా కరిక్యులం మారుతుంది. అందుకే కరిక్యులం శాసనం లాగా కాకుండా కొంత సడలింపుకి అవకాశం ఉండాలి.

ఈ కార్యక్రమంలో పనిచేసే వ్యక్తులు సాధారణ శిశువు అభివృద్ధి, దానికి విరుద్ధంగా ఉండే సందర్భాల గురించి తెలుసుకోవాలి. అందువల్ల కరిక్యులంలో శిశువుల చలన, జ్ఞాన, భాష, సంభాషణ, జ్ఞానాభివృద్ధి, సాంఘికీకరణం, క్రీడలు గురించిన విషయాలు పొందుపరచాలి. ఈ విషయాలన్నిటిని సౌలభ్యాని కోసం వేర్వేరుగా వివరించినా, ఆ విషయాలు ఒకదానిపై మరొకటి ఆధారపడి ఉంటుందని తెలుసుకొని పాటించాల్సి ఉంటుంది.

క్షేత్రస్థాయిలో పనిచేసే సేవకులు, సంచార ఉపాధ్యాయులకు ఉపయోగపడే కరిక్యులంలు చాలా ఉన్నాయి. అవి సూచన గ్రంథాలు. వాటిని అధ్యయనం చేసి, ముందుగా చెయ్యాల్సిన కార్యక్రమాలు చేపట్టటానికి ఉపయోగపడ్తాయి. ఆ గ్రంథాలు అభివృద్ధిలో ఆలస్యం కాగల శిశువులు, ఇప్పటికే అభివృద్ధి కొద్దిగా ఆలస్యమైపోయిన శిశువులకు పనికి వస్తాయి. ఆ గ్రంథాల్లో మార్పుచేసుకునే అవకాశం లేదు. వైద్యపరమైన ప్రాథమిక విషయాలు వాటిలో పొందుపరచలేదు. క్షేత్రస్థాయి సేవకులు ఈ గ్రంథాలలోని విషయాలు పోషకులకు శిక్షణ ఇచ్చి తెలుపుతున్నారు.

**బహుళ శాస్త్రాల ద్వారా చేరుకొనుట :** అందించే సేవల నాణ్యత పెంచటానికి నిపుణుల సేవలు అవసరం. వేర్వేరు రంగాల్లోని నిష్ణాతుల సేవలు, జ్ఞానం ఉపయోగించటం ఈ పద్ధతి విశేషం. కానీ ఈ పద్ధతి అందరికి అందుబాటులో ఉండకపోవచ్చు, సేవల్ని ఒక కప్పుకింద అందివ్వలేకపోవచ్చు, ఎక్కువ ఖర్చుకావచ్చు. అందుకే బహుళశాస్త్రాల ద్వారా కాకుండా మరోపద్ధతిని అవలంబిస్తున్నాము. ఇందులో ఒక రంగానికి చెందిన నిపుణుడు వేరే రంగాల నిపుణులు అందించే సేవల్ని తానే అందించే విధంగా అతనికి శిక్షణ ఇవ్వబడుతుంది. అందువల్ల తల్లిదండ్రులకు తక్కువ ఖర్చుతో తమ శిశువుకి కావలసిన సేవలు లభిస్తాయి. అలాగే అన్ని రంగాల నిపుణుల మార్గదర్శనం, సహాయం ఒకే రంగానికి చెందిన నిపుణిడి ద్వారా లభిస్తుంది. ఇలా చెయ్యటం వల్ల పిల్లల సమయం వృథాకాదు, అందురు నిపుణులరాకకు ఎదురు చూడాల్సిన అవసరముండదు. అందువల్ల ఈ పద్ధతిలో సేవలు కావలసిన వారికి అందుబాటులో ఉంటుంది. ఆమోదయోగ్యం మరియు తక్కువ ఖర్చుతో లభిస్తాయి.

**సేవలు అదించే వ్యక్తులు:** ఈ సేవలు వైద్యశాలలు, పిల్లల ఆసుపత్రులు, శిశు మార్గదర్శన కేంద్రాలు, పునరావాస సంస్థలు, కేంద్రాలలో లభిస్తాయి.

శిశువులు, ముఖ్యంగా గ్రామాల్లోని వారికి, ఈ సేవలు అందివ్వాలంటే ఇప్పటికే పనిచేస్తున్న సంస్థలు, వ్యవస్థలు, అంటే ఆరోగ్యసేవలు, మాతా శిశు సంక్షేమ సేవలు మరియు వికలాంగుల పునరావాస సేవలు మొ॥ వాడుకుంటే చాలా సౌకర్యవంతంగా తక్కువ ఖర్చుతో పొందవచ్చు. తల్లిదండ్రులు సాధారణంగా తమ శిశువుల సమస్యలకు వైద్యుల్ని సంప్రదిస్తారు ఎందుకంటే వారికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా వైద్యశాలల్లో వైద్యులు అందుబాటులో ఉంటారు.

అందుకే ఆ వైద్యులనే ముందుగా చేపట్టదగిన సేవలందించే వారుగా పనిచేయటానికి కావలసిన శిక్షణ ఇవ్వాలని నిర్ణయించటం జరిగింది. ఇతర రంగాల్లోని నిపుణులకు కూడా ఈ శిక్షణ ఇవ్వాల్సివుంది. వారెవరంటే ఫిజియోథెరపిస్ట్‌లు, వృత్తిసంబంధ థెరపిస్ట్‌లు, భాషా థెరపిస్ట్‌లు, శ్రవణ నిపుణులు, పునరావాస నిపుణులు, శిశు అభివృద్ధి నిపుణులు, శిక్షణ పొందిన నర్సులు కూడా ఈ సేవలందించటానికి అర్హులు. వీరిలో కొందరు జిల్లా వైద్యశాలల్లో ఉంటారు. అలాంటి వారికి శిక్షణ ఇచ్చి వారి వృత్తి జ్ఞానాన్ని ఉపయోగించి శిశువులకు ముందుగాచేపట్టదగిన కార్యక్రమం అమలు చెయ్యవచ్చు.

**శిక్షణ :** పైన చెప్పిన నిపుణుల్ని ఈ కార్యక్రమంలో వాడుకోవాలంటే స్వల్పకాల శిక్షణ ద్వారా వారికి పునశ్చరణ, తగిన కరిక్యులం ఇచ్చి సేవలందించే నైపుణ్యాల్ని పెంచవచ్చు. అందుకే వారిని దృష్టిలో పెట్టుకుని వారి శిక్షణ అవసరాలను తీర్చే విధంగా ఈ కరిక్యులం రూపొందించటం జరిగింది. అయినా వీరిలో ప్రతి ఒక్కరు అవసరమైనపుడు ఇతర రంగాల నిపుణుల్ని సంప్రదించాల్సి ఉంటుంది. ఈ కరదీపిక ఈ సేవలందించే వారికి ఒక పరిశీలన గ్రంథంగా పనికి వచ్చి వారు శిశువుకు చేపట్టదగిన కార్యాల రూపకల్పనలో నైపుణ్యం పొందటానికి సహాయపడగలదు.

-- 0 --

# కఠినమైన
# చలనం

# కఠినమైనచలన నైపుణ్యాలు

## పరిచయం

శిశువు వయసునుబట్టి శిశువు చలనప్రవర్తనలోని మార్పుల ప్రక్రియే చలన అభివృద్ధి. ప్రతి శిశువులో స్వతహాగా నిర్వహించే వ్యవస్థలో ప్రక్రియ ఈ చలన అభివృద్ధి. ఇది చాలా గమనశీలమైన ప్రక్రియ. అభివృద్ధి నిరంతరం జరుగుతుంది. ఈ అభివృద్ధి సరళరేఖగా లేక సర్కిలాకారంలో జరుగుతుంది. అలా జరిగే సమయంలో అభివృద్ధి స్థిరత్వం, అస్థిరత్వానికిలోనవుతుంది.

చలన అభివృద్ధిలో చాలా సున్నితమైన దశలు ఉంటాయి. అప్పుడు కొన్ని రకాలైన ఉద్దీపనలకు స్పందించటం జరుగుతుంది. అలాంటి సమయాల్లో శిశువు సరైన ఉద్దీపనలను పొందలేకపోతే దాని అభివృద్ధి కుంటుపడవచ్చు.

### కఠినమైనచలన అభివృద్ధి – మైలురాళ్లు

- 3–4 నెలలు – శిశువు తలను ఎవరి సహాయం లేకుండా పైకి ఎత్తుతుంది.
- 4–5 నెలలు
  - ప్రక్కలనుండి దొర్లుతుంది
  - కూర్చోగలదు.
  - తలను రెండు వైపులా త్రిప్పగలదు
- 6–8 నెలలు
  - కూర్చోగలదు
  - దొర్లుతుంది రెండువైపులా
  - వీపు నుండి కడుపు మీదికి, కడుపు మీద నుండి వీపు మీదికి తిరగగలదు
- 9–11 నెలలు
  - వస్తువుల్ని ఆధారంగా చేసుకుని నిలబడగలదు.
  - కూర్చోగలదు (స్వతంత్రంగా)
  - కూర్చోన్న స్థితినుండి దొర్లాడే స్థితికి, అక్కడ నుండి కూర్చున్న స్థితికి వస్తుంది.
  - నిలబడగలదు విశ్వాసంతో
  - ఒంటరిగా నడవటం ప్రారంభిస్తుంది.
  - 2 లేక 3 సెకండ్లు నిలబడగలదు
  - ఒక చేయి పట్టుకుంటే నడవగలదు
  - మెట్లపక్కన ఉన్న ఆధారంతో మెట్లు ఎక్కగలదు
  - ఆధారం లేకుండా వెనక్కి నడవగలదు
- 13–15 నెలలు – ఒంటరిగా బాగా నడవగలదు
- 16–18 నెలలు – కొంచెం ఆధారం లేదా ఎలాంటి ఆధారం లేకనే మెట్లు ఎక్కుతుంది.
- 18–20 నెలలు – నడుస్తూ వస్తువుల్ని తన్నటం (బంతి), నిలబడి ముందుకు వంగటం, మళ్లా నిలబడటం (దేన్ని పట్టుకోకుండా), మెట్లు ఎక్కటం, దిగటం
- 24 నెలలు – పరుగెత్తుతుంది, ఎగురుతుంది, బంతిని ఒక వస్తువుపైకి విసురుతుంది.
- 26–30 నెలలు – బంతిని పట్టుకోవటం, ఒక కాలిపై 1 లేక 2 సెకండ్లు నిలబడగలదు.
- 36 నెలలు – నేలపై ఆటంకాలున్నా నడుస్తుంది, నేలపై గీచిన గీతపై నడుస్తుంది. ఒక కాలిపై తన శరీరాన్ని 5–6 సెకండ్లు సమతుల్యం చేస్తుంది. ఒంటికాలిపై కుంటగలదు.

## చలన అభివృద్ధి - క్రమం

శిశువుల పెరుగుదలలో చలనం చాలా ముఖ్యమైన విషయం, ఒక విశిష్టక్రమంలో జరుగుతుంది. అది కఠినమైనచలనం నుండి సున్నితమైన చలనం, ముందు నేర్చుకున్న నైపుణ్యం కన్నా తర్వాత నేర్చుకునేది భిన్నంగా ఉంటుంది. చలనం వల్ల శిశువు తన శరీరాన్ని ఉపయోగించటం నేర్చుకుంటుంది. తనలో నమ్మకం కూడా పెరుగుతుంది.

### సెఫలోకాడల్ (Cephalocaudal) :

దీని ప్రకారం శిశువు ముందు తల, తర్వాత ఇతర అవయవాల చలనాలను (కాలివరకు) సాధిస్తుంది. ముందు తల, తర్వాత మొండెం, చివరగా క్రింది అవయవాల నియంత్రణ జరుగుతుంది.

### ప్రాక్సిమల్ నుండి డిస్టల్ (Proximal to Distal) :

అంటే శరీరం మధ్య భాగాల నియంత్రణ తర్వాత ఆ భాగానికి దూరంగా ఉన్న భాగాల నియంత్రణ అని అర్థం చేసుకోవాలి. శరీరం కలయికల వల్ల ఏర్పడింది కాబట్టి మధ్య ప్రాంతం తల, కన్ను, తర్వాత చివరగా ఉన్న భాగాలకు స్థిరత్వాన్ని కల్గించాలి. మొండెం పైన ఉన్న తలకు, క్రిందున్న కాళ్లకు అటు ఇటు ఉండే చేతులకు ఆధారం.

మొండాన్ని నియంత్రించటం వల్ల భుజాలు, తుంటి భాగం నియంత్రణ చేయబడుతాయి. భుజాలు చేతులకు, తుంటి భాగం కాళ్లకు ఆధారమైనవి కాబట్టి వాటి నియంత్రణ కూడా అవసరమే. ప్రాక్సిమల్ నియంత్రణ వల్ల డిస్టల్ నియంత్రణ సాధ్యం కాకున్నా ఆ రెండిటికి ప్రాథమిక సంబంధం ఉంది.

## సాధారణ స్పందననుండి నిర్ధిష్టమైన స్పందన

శిశువు ఏదైనా ఉద్దీపనకు ముందుగా శరీరాన్నంతా స్పందింపచేస్తుంది. తర్వాత ఏభాగం స్పందించాలో ఆ భాగమే స్పందించటం నేర్చుకుంటుంది. ముందు రెండుచేతులు స్పందించగా తర్వాత కావలసిన చేతిని మాత్రమే స్పందించేటట్లు చేస్తుంది. దీన్ని వేరుచేయటం అంటారు.

మానవ చలనాలన్నీ స్థిరత్వం, కదలికలు అనే లక్షణాలు కలిగి ఉంటాయి. ఈ రెండు లక్షణాలు 'అందుకోవటం' అనే కృత్యానికి పనికి వస్తాయి. ఇందుకు స్థిరమైన తల, మొండెం ఉండాలి.

### చలన లోపాలు : ఈ పదజాలాన్ని ఎక్కడ అవసరమో అక్కడ వివరించాము

- తుంటిభాగంలో కదలికలేకపోవటం
- మోకాళ్లు తగులుతూ ఉండే కాళ్లు
- వేళ్లు ముడిపడిన చేతులు
- బిగుసుకుపోయిన శరీరం
- వెనక్కి వంగిన శరీరం, వాలిన తల
- పిరుదులపై కూర్చోలేకపోవటం
- స్పందనలు అతిగా ఉండటం
- కాలిమునివేళ్లపై నిలబడటం
- సరిగా గెంతలేకపోవటం
- జలకన్యలా పాకటం
- చెట్టుమొద్దులా ప్రక్కకు తిరగటం

- వెన్నెముక ముందుకు వంగి గూనిలాగా అయిపోవటం
- కాళ్లను W లాగా పెట్టి కూర్చోవటం
- తలను స్థిరంగా ఉంచలేకపోవటం
- కాళ్లను కత్తెరలా పెట్టి కూర్చోవటం
- అంగవైకల్యం
- కండరాలు సరిగా పనిచెయ్యలేకపోవటం
- పక్కటెముకలు అసాధారణంగా కదలటం
- చేయిసరైన కోణంలో లేకపోవటం

### ప్రవర్తన సూచికలు

- శరీరాన్ని నిటారుగా ఉంచలేకపోవటం
- శరీరాన్ని మధ్యస్థంగా ఉంచలేకపోవటం
- చలనం చాలా తక్కువగా ఉండటం
- తలను పైకెత్తలేకపోవటం
- శిశువు ప్రక్కకు తిరిగి బోర్లపడలేకపోవటం
- వస్తువుల్ని అందుకోలేకపోవటం, వాటిని చేరలేకపోవటం
- వస్తువుల దగ్గరకు చేరటంలో ఆలస్యం
- మోచెయ్యి, ఇతర అవయవాల సహాయంతో బోర్లాపడలేకపోవటం
- బోర్లాపడి ఉన్నపుడు శరీరాన్ని మోకాళ్లు, చేతులపై ఎత్తలేకపోవటం
- దొర్లడంలో ఆలస్యం
- నోటి దగ్గరకు చేతిని తీసుకుపోలేకపోవటం
- శరీరాన్ని సరిగా కదల్చి కూర్చోలేకపోవటం
- ఛాతి ఎముకలు బలహీనంగా ఉండడం వల్ల సరిగా శ్వాసించలేకపోవటం

## చలనలోపాల వల్ల ఇతర రంగాల అభివృద్ధిపై ప్రభావం

### జ్ఞాన అభివృద్ధి

- **సరిగా చూడలేకపోవటం**
  లోతును, దూరాన్ని సరిగా తెలుసుకోలేకపోవటం
  స్పర్శజ్ఞానం సరిగాలేకపోవటం
- **అవగాహన లోపం**
- **తక్కువ నోటి స్పర్శ**
- **నోటికి సంబంధించిన అయిష్టత**

భాష : – పెదాలు, బుగ్గలు సరిగా కదల్చలేకపోవటం

- నాలుక ముందుకు రాలేకపోవటం
- దవడ ముందుకు రావటం
- దవడకు స్థిరత్వంలేకపోవటం
- నోటి చలన స్పందనలు తక్కువగా ఉండటం

తినటం : – నమలలేకపోవటం, మింగలేకపోవటం

- నోటిని మూయలేకపోవటం

జ్ఞానం – జ్ఞానసంబంధ చలన అభ్యసనంలో ఆలస్యం

- స్పందనలు తక్కువగా ఉండటం
- ప్రాథమిక భావనలు నేర్చుకోలేకపోవటం

ప్రధాన చలన నైపుణ్యాలు

- తల నియంత్రణ
- ప్రక్కకు తిరిగి బోర్లాపడటం
- కూర్చోవటం
- పాకటం
- దోగాడటం
- నిలబడటం
- నడవటం
- ఎక్కటం (మెట్లు)
- పరిగెత్తటం
- ఎగరటం
- గెంతటం

చలన నైపుణ్యాల్ని పెంపొందించటానికి కొన్ని సూచనలు :

- శిశువుకి ఆడుకోటానికి సురక్షితమైన స్థలం ఇవ్వండి. నేర్చుకోవటానికి అవకాశాలు కల్పించండి.
- ఆడుకునే సమయంలో శిశువు కంటికి 8 అంగుళాల దూరంలో వస్తువుల్ని ఉంచండి. వాటిని నిదానంగా ఒకవైపు నుండి మరోవైపుకి జరపండి.
- శిశువు ఆటవస్తువును కళ్లతో అనుసరించి దాన్ని చేరుకునేటట్లు చెయ్యండి.
- తోపుడు బండి (మూడు చక్రాలుండేవి) శిశువు నడక నేర్చుకోటానికి అంత ఉపయోగకారి కాదు. కొంత వరకు అపాయకరం కూడా (దానితో రోజుకి 10–15 ని॥లు మాత్రమే శిశువును నడిపించండి).
- శిశువు నేలపైనే ఆడుకునేటట్లు చూడండి.
- ఆడుకునేందుకు అమ్మే మట్టిముద్ద (Clay) వల్ల కొన్ని చేతి నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయి.
- ఉయ్యాల ఊగటం, మెట్లు ఎక్కటం, వేర్వేరు ఉపరితలాలపై నడవటం, పరిగెత్తటం చెయ్యటం వల్ల శిశువుల అవగాహన, శరీర బలం, అవయవాలసమన్వయం పెరుగుతుంది.

- కళలు, చేతిపనులు, రంగు బలపాలు పట్టుకోవటం, రంగులు వేయటం, మణికట్టు కదల్చటం, చుక్కలు పెట్టటం, గీతలు గీయటం మొ॥ చేతి నైపుణ్యాల్ని పెంచుతాయి. అలాగే సమస్యసాధన, సృజనాత్మకత పెంపొందుతుంది.
- నిర్లక్ష్యంగా గీతలు గీయటం వ్రాతకు నాంది. రాసే పరికరాన్ని పట్టుకోవటం తెలుస్తుంది.
- చలన లోపాలున్న శిశువును పోటీలలో పాల్గొనమని బలవంత పెట్టకండి.
- అలాగే సరిగా చేయనపుడు తిట్టకండి, కోప్పడకండి.
- చలనాని కోసం మీరు ఇచ్చే కృత్యాలు ఒక రకంగా శిశువుకి ఆహ్లాదం, సంతోషం కలిగించేవిగా చూడండి.
- కృత్యాల్లో వైవిధ్యం ఉండేటట్లు చేసి శిశువుకి వేర్వేరు అనుభవాలు కలిగేలా చూడండి.
- పోటీలేని, పునరావృతమయ్యే కృత్యాలు అభ్యాసాలు చేయించి చలన నైపుణ్యాలు అభివృద్ధి చెయ్యండి.
- అంగవైకల్యం గల శిశువుల్ని జాగ్రత్తగా పట్టుకోవటం, కూర్చోపెట్టటం చాలా అవసరం. అప్పుడే శిశువు తన చలనాలపై నియంత్రణ సాధించగలుగుతుంది.
- ఈ విషయాలన్ని ఏదో ఒక సమయంలో కాక రోజంతా పాటించటం మంచిది.
- అన్ని సమయాల్లో శిశువు సుఖంగా, సంతృప్తిగా ఉండేటట్లు చూడండి.
- శిశువు వేర్వేరు సమయాల్లో వేర్వేరు భంగిమల్లో ఉండేటట్లు చూడండి.
- అందువల్ల శిశువు అన్ని కోణాల నుండి వస్తువుల్ని గమనించటానికి వీలవుతుంది.
- అప్పుడే శిశువు తన కండరాలన్నిటిని ఉపయోగించటానికి వీలుకలుగుతుంది. శిశువు భంగిమను అరగంటకొకసారి మార్చాలి.
- శిశువు భంగిమ ద్వారా మన లక్ష్యం చేరుకోవచ్చు కానీ భంగిమనే లక్ష్యం కాదు.

## శిశువుని ఉంచే స్థితి

### ప్రక్కకు తిప్పి ఉంచే స్థితి

- శిశువుని ప్రక్కకు తిప్పి ఏదైన వస్తువు (లేకుంటే గోడకు) అడ్డంగా ఉండేటట్లు చెయ్యండి
- పైకాలుని శరీరానికి $90^0$ వరకు ఎత్తి ఉంచండి.
- తలకింద దిండులాంటి వస్తువు ఉంచి తలను పైకెత్తేటట్లు చెయ్యండి.
- అలాగే చేతిని కూడా పైకెత్తండి.

### శిశువుని ఆధారంతో కూర్చో పెట్టే స్థితి

- శిశువుని ప్రక్కకు త్రిప్పండి
- శిశువు తల, భుజాలు క్రింద మీ చెయ్యి పెట్టి ఆధారం కల్గించండి.
- రెండో చేతిని శిశువు తుంటిభాగాని కింద పెట్టండి.
- అప్పుడు శిశువుని కూర్చోపెట్టటానికి ప్రయత్నించండి.
- శిశువు సమతుల్యం చెయ్యటానికి వీలైనంత తక్కువ సహాయం ఇవ్వండి.
- అలా కూర్చుండ పెట్టినపుడు శిశువు ముందుకు పడిపోకుండా చూడండి. అలా జరిగితే శిశువుతో 'తలపైకెత్తు' అనే ఆజ్ఞను ఉపయోగించి సహాయం చెయ్యండి.

### శిశువుని ఒక తలగడ / దిండుపై ఉంచటం

- శిశువుని కడుపుపై పడుకోబెట్టండి
- శిశువు గుండె దగ్గర పట్టుకుని శిశువుని లేపండి.
- శిశువును దిండు ఒడ్డుపై కూర్చోపెట్టండి. చేతులు నేలను తాకేటట్లు చెయ్యండి.
- శిశువు కాళ్లను $90^0$ వరకు పైకి లేపి తలను ముందుకు వంచండి.

# చేయదగిన కార్యక్రమాల వివరాలు

## (అనుబంధం - అ లో


ఉన్న విషయాల పట్టికకి అనుగుణంగా రాయబడినది.
(ప్రతి ఒక అంశం గురించి, అందులో శిశువు సాధారణంగా అభివృద్ధి చెందకపోతే చేపట్టాల్సిన పనుల్ని సూచించటం జరిగింది.)

| | |
|---|---|
| | సమస్య వివరణ |
| చేయదగిన పనులు | చేయదగిన పనులు |
| | శిశువుకి దృష్టిలోపం ఉంటే |
| | శిశువుకి శ్రవణలోపం ఉంటే |

# కఠినమైనచలన నైపుణ్యాలు

## అంశం 1 శిశువు కడుపు మీద పడుకుని తలను ఇటు అటు తిప్పుతుంది. వయస్సు 0-1 నెలలు


### సాధారణంగా



శిశువు పుట్టగానే కడుపు మీద పరుండబెడితే తలను పైన పటంలో చూపినట్లు ఒక వైపుకు తిప్పుతుంది. దాని వల్ల శ్వాస అవయవాల్లో గాలి ప్రయాణించే మార్గం అడ్డులేకుండా అవుతుంది.

### ప్రాముఖ్యత

ఈ చర్య శిశువు పుట్టినప్పటినుండే చేసే రక్షణ చర్యలాంటిది. శిశువు ఇలా చెయ్యటం వల్ల ముక్కులోని శ్వాశించే గొట్టాలు ఖాళీ అయి గాలి సులభంగా ప్రవహించే వీలుకలుగుతుంది. ఈ చర్యవల్ల మెడలోని కండరాలు బలపడి భూమ్యాకర్షణ శక్తికి వ్యతిరేకంగా తలను, మెడను పైకి ఎత్తే ప్రక్రియ ప్రారంభమవుతుంది.




ఉత్పన్నమయ్యే సమస్య

**కడుపుపై పడుకోపెట్టినపుడు శ్వాస దారిని ఖాళీ చెయ్యలేకపోవటం**

### చేయదగిన పని

- శిశువుని కడుపుమీద పడుకోపెట్టండి. ఒక చేత్తో దాని ఒక భుజాన్ని పట్టుకొని, తలను జాగ్రత్తగా రెండో చేత్తో ఆ భుజం వైపుకి తిప్పండి.



- శిశువుని కడుపు మీద పడుకోపెట్టండి. పటంలో చూపినట్లు రెండు వేళ్లతో మెడ క్రింద, వీపుపై పాముండి, రెండు భుజాల మధ్య కూడా అలాగే చెయ్యండి. అక్కడున్న కండరాలు ఉత్తేజం పొంది తలప్రక్కకి తిప్పటానికి, తలను పైకి లేపటానికి సహాయపడుతుంది.



- శిశువుని తల్లి ఒడిలో ఉంచండి. ఏదైనా ఆట వస్తువును చూపిస్తూ శిశువు తలను ఒక ప్రక్క నుండి మరోవైపు బొమ్మను చూసేటట్లు చెయ్యండి.



- శిశువు వీపు నేలపై ఉండేటట్లు పడుకోపెట్టండి. దానితో మాట్లాడండి. ఒక గంట, లేదా శబ్దం చేసే ఆట వస్తువుతో శబ్దం చేస్తూ శిశువు తలను ఒక వైపునుండి మరోవైపుకి తిప్పేటట్లు చెయ్యండి. అవసరమైతే తలకు ఆధారం కల్గించి తిప్పేటట్లు చెయ్యండి. తలను రెండు వైపులా సులభంగా తిప్పేలాగ చూడండి.



- శిశువు ముఖం దగ్గరకి ఒక చేతిగుడ్డలాంటి దాన్ని ఉంచండి. దాన్ని తప్పించుకోటానికి శిశువు తలను ప్రక్కకి తిప్పేటట్లు చెయ్యండి.





శిశువుకి దృష్టిలోపం ఉంటే శబ్ధంచేసే గిలకలాంటి ఆట వస్తువును ఉపయోగించి తలను ఒక వైపునుండి మరోవైపుకి తిప్పేటట్లు చెయ్యండి. తల్లి కంఠం కూడా దీనికి ఉపయోగించవచ్చు. శిశువు అలా తలను తిప్పినపుడు దానికి బహుమతి రూపంలో మెల్లగా తాకటం, ముద్దివ్వటం చెయ్యండి.

# అంశం 2 శిశువు కాళ్లు చేతులు ఆడిస్తూ ఆడుకుంటుంది. వయస్సు 0-2 నెలలు.

## సాధారణంగా

సాధారణంగా పిల్లలు 1 నెల నిండగానే చేతులు, కాళ్లు బాగా ఆడిస్తారు. ఒకవేళ శిశువు నెలలు నిండకముందే పుడితే ఈ పని చెయ్యటానికి మనం కొంచెం సహాయం చెయ్యాల్సి ఉంటుంది.




## ప్రాముఖ్యత




ఈ ప్రాథమికమైన చర్య, శిశువు తర్వాత చేయబోయే పాకటానికి, నడవటానికి నాంది అవుతుంది. తన శరీర అవయవాలను గురించి తెలుసుకోటానికి కూడా ఈ చర్యలు పనికి వస్తుంది. వీటి ద్వారా చెయ్యి-కన్ను, చెయ్యి-నోరు, పాదాలు-నోరు మొ॥ భాగాల సమన్వయం జరగటం ప్రారంభమవుతుంది.
శిశువుకి చర్య-ప్రతిచర్య గురించిన అవగాహన ఈ క్రీడాపద్ధతి ద్వారా తెలుస్తుంది.

## చేయదగిన పని

- పటంలో చూపినట్లు మోకాళ్లు, నడుము (కటి) భాగాల్ని సున్నితంగా మడవండి. మోకాళ్లను ఛాతివరకు వచ్చేటట్లు చెయ్యండి. ఒకసారి ఒక కాలుకే అభ్యాసము చేయించండి. శిశువు తడిచిన బట్టలు మార్చే సమయంలో ఈ ప్రక్రియ చేయించండి.



- శిశువు మణికట్లవద్ద, పాదాలపైనా, పటంలో చూపినట్లు శబ్ధం చేసే గజ్జెలు లాంటి ఆభరణాలు ధరింప చెయ్యండి. శిశువు కాళ్లు చేతులు కదిలించినపుడు అవి శబ్ధం చేయటం వల్ల మళ్లీ మళ్లీ కదపటానికి ప్రోత్సాహం దొరుకుతుంది.




- శిశువు శరీరానికి దగ్గరగా వేలాడేటట్లు ఏదైనా శబ్ధం చేసే వస్తువును వేలాడదీయండి. శిశువు కాలుచేతులు ఆడించినపుడు ఆ వస్తువుకి తగిలి శబ్ధం చేస్తే ఆ శిశువు ఎక్కువసార్లు అలా కాళ్లు చేతుల్ని ఆడించటానికి ప్రోత్సహించబడతుంది.



కాళ్లు చేతులు ఆడించకపోవటం, అసాధారణ / విపరీతమైన పరిస్థితులు


కప్పలాగా పడుకునే శిశువు

ఇలాంటి శిశువుని Hypotonic child అంటారు. పటంలో చూపినట్లు శిశువు కాళ్లు చేతులు దూరంగా పెట్టి పడుకుంటుంది. అందువల్ల ఈ శిశువు సాధారణ శిశువులా కాళ్లు చేతులు ఆడించలేకపోతుంది.



## చేయదగిన పని

శిశువు వీపుమీద పడుకోబెట్టి పటంలో చూపినట్లు చిన్నచిన్న దిండ్లు/తలగడలు లేక టర్కీ టవల్సు భుజాల కింద, మోకాళ్ల కింద, నడుము (కటిభాగం) కింద పెట్టండి. దాని కాళ్లు, నడుము (కటి భాగం) దగ్గరకి తెచ్చి వాటిని, ఆడించటం పరిచయం చేసి అలవాటు చెయ్యండి.




అలాగే శిశువుని వీపుపై పడుకోబెట్టటానికి దిండ్లు, టర్కిటవళ్లు భుజాలక్రింద, మోకాళ్ల పక్కన ఉంచండి. అలాచేస్తే శిశువు భుజాలు, నడుము భాగాలు వెనక్కి తిరిగిపోకుండా ఉంటాయి.

**సూచన :** ఇలాంటి పిల్లలకు ఈ వ్యాయామం వీలైనంత తొందరగా చేయించి భుజం, నడుము (కటి భాగం) దగ్గర ఉన్న కీళ్లకు మృదువుగా ఒత్తిడి కల్గించాలి.

కాళ్లు చేతులు ఆడించకపోవటం, అసాధారణ / విపరీతమైన పరిస్థితులు


**ఈ శిశువులు కాళ్లను కత్తెరలోని కత్తులలాగా పెనవేసుకుని ఉంచుకుంటారు. వీరికి Hypertonia శిశువు అంటారు.**

- ఈ శిశువు చేతులు శరీరం దగ్గరగా బిగుసుకుపోయినట్లు ఉంటాయి. కాళ్లు కత్తెర ఆకారంలా పెనవేసుకుని ఉంటాయి.




## చేయదగిన పని


- శిశువు మోకాళ్లు, నడుము (కటి) బాగాన్ని కొంత వదులుగా చెయ్యటం ద్వారా కాళ్లు ఒక దానిపై ఒకటి రావటం తగ్గించవచ్చు. నడుము కండరాల లోపం తగ్గుతుంది. దాని ద్వారా శిశువు కాళ్లను దూరంగా పెట్టగలుగుతుంది.




- శిశువును ఒక పక్కకు తిప్పి పడుకోబెట్టండి. వీపువైపు ఆధారంగా దిండు / తలగడలు పెట్టండి. పటంలో చూపినట్లు రెండుకాళ్ల మధ్య దిండు / తలగడలు పెట్టండి.



- శిశువుని పటంలో చూపినట్లు గాలినింపిన కారు ట్యూబ్‌పై పడుకోబెట్టండి. మెడ, మోకాళ్ళు, నడుము దగ్గర కాళ్లు వంగి ఉన్నట్లు వుంచండి.



- క్రింది పటంలో చూపినట్లు కాళ్లను మెల్లగా ముందుకు, వెనక్కు వంచుతూ పరిశ్రమ చేయించండి.



**సూచన :** ఎక్కువగా బిగుసుకుపోయిన కండరాలున్న శిశువులకు ఇలాంటి ప్రక్రియ చేయించేముందు వారికి ప్రశాంతత ఏర్పరచండి. కాళ్లు చేతుల్ని మెల్లగా మృదువుగా కదిలించండి.

# అంశం 3 శిశువు తన కడుపుపై పడుకున్నపుడు తలను నిటారుగా శరీరం మధ్యగ నిలబెడుతుంది. ఎత్తుకున్నపుడు కూడా తలను అలాగే నిలబెడుతుంది. వయస్సు 1-3 నెలలు.

## సాధారణంగా


భూమ్యాకర్షణ శక్తికి వ్యతిరేకంగా తలను ఎత్తినపుడే శిశువుకి తలపైన నియంత్రణ ప్రారంభమవుతుంది. సాధారణంగా శరీరం ఏ భంగిమలో ఉన్నా శిశువు తలను నిటారుగానూ, మధ్యస్థంగా నిలబెడుతుంది.



## ప్రాముఖ్యత

శరీరానికి మధ్యస్థంగా తలను ఉంచటం, కాళ్లు చేతుల్ని మధ్యస్థ రేఖకు అటు, ఇటు కదల్చటం చాలా ముఖ్యమైన ప్రక్రియ.


తర్వాత కాలంలో శిశువు చేసే చాలా పనులకు ఈ సామర్థ్యం నాందిలాంటిది. (పాలు తాగటం, అన్నం తినటం, తల దువ్వుకోవటం మొ॥)



రాగల సమస్యలు
**శరీరానికి మధ్యస్థంగా తలను నిలబెట్టలేకపోవటం**

## చేయదగిన పని

- క్రింది పటంలో చూపినట్లు శిశువుని ఉంచి, ఛాతి కింద దిండు / తలగడ పెట్టి తలను, ఛాతిని పైకొచ్చేటట్లు చెయ్యండి. శిశువు తలను పైకెత్తేటట్లు సహాయపడండి. శిశువు అలా చేయటానికి రంగురంగుల ఆట బొమ్మలు, శబ్దం చేసే వస్తువులు శిశువు కళ్లకు కొంచెం పైనగా చూపించండి.



- పై కృత్యం చేస్తున్నపుడు శిశువుతో మాట్లాడుతూ ప్రతిస్పందించండి. ఇలా వీలైనంత ఎక్కువ సమయం శిశువు తలను పైకి ఎత్తి శరీరానికి మధ్యస్థంగా ఉండేటట్లు చెయ్యండి.




- తర్వాత శిశువును పక్కకు తిప్పి పడుకోబెట్టి వీపుకి ఆధారం కల్గించండి (క్రింది పటం చూడండి). శిశువు చూడటానికి ఆకర్షణీయమైన ఆటబొమ్మలు తన ముందు ఉంచండి. ఇలా కూడా తల, వీపు, కాళ్లు చేతులు ఒకే సరళరేఖలో ఉండటానికి సహాయం దొరుకుతుంది.



శిశువుకి దృష్టిలోపం ఉంటే బాగా శబ్దాలు చేసే ఆట వస్తువుల్ని ఈ కృత్యాల్లో ఉపయోగించండి.


రాగల సమస్య

**శిశువు తలను, కాళ్లను బిగుసుకు పోయినట్లున్న భంగిమలో పెడ్తుంది.**




## చేయదగిన పని

- పటంలో చూపినట్లు శిశువును పడుకోబెట్టి దిండు / తలగడలను భుజాలక్రింద, మోకాళ్ల క్రింద, తల క్రింద పెట్టండి.



- ఇలాంటి శిశువును ఒక గుడ్డ ఉయ్యాలలో పడుకోబెట్టటం మంచిది.




సూచన : ఇలాంటి శిశువు మెడ క్రింద చెయ్యి పెట్టకండి. అది ఒక ఉద్దీపనగా మారి తల ఇంకా వెనక్కి వెళ్లటం జరగవచ్చు. భుజాలకు సహకరిస్తు చేతులు పెట్టడం మంచిది.

రాగల సమస్య

**కొందరు శిశువులు తలను ఒకవైపుకి వంచి ఉంచుతారు. (ఏదో లోపం వల్ల అలా జరుగుతుండ వచ్చు)**

- ఇలా ఉన్న శిశువులు కాళ్లు, చేతులు శరీరానికి ఒక వైపునే ఉండి మెడ కిందికి వెళ్తాయి. అందువల్ల వీళ్లు కాళ్లు చేతుల్ని సరిగా కదపలేరు. వాటిని శరీరానికి మధ్యస్థంగాను ఉంచలేరు.




## చేయదగిన పని

- వీలైనంతవరకు శిశువు తలను శరీరానికి మధ్యస్థంతా ఉండేటట్లు చూడండి. అంటే క్రింది పటంలో చూపినట్లు గాలినింపిన కారు ట్యూబులపై పడుకోబెట్టండి. కాళ్లను మోకాళ్ల వద్ద, నడుము (కటి) వద్ద వదులుగా ఉండేటట్లు చూడండి. తలను మధ్యస్థంగా ఉంచండి.



- తల్లి ఒడిలో చేసే కృత్యాలుకూడా ఇలాంటి శిశువులకు మంచివే. క్రింది 3 బొమ్మలు చూడండి. వస్తువులు, ఆటవస్తువులు శిశువు శరీరానికి మధ్యస్థంగా ఏర్పాటు చెయ్యండి. శిశువు భుజాల్ని సున్నితంగా వెడల్పు చెయ్యటం, మెడను సవరించి కండరాలను బలం చేకూర్చటం చెయ్యాలి. దీని ద్వారా శిశువు శరీరానికి మధ్యస్థంగా పనులు చెయ్యటం నేర్చుకుంటుంది. శిశువును పక్కకు తిప్పి పడుకోపెట్టటం మంచిది. ఇతర భంగిమలు క్రింద చూపిన పటాల్లో చూడండి.




ఇలా చెయ్యటం వల్ల మెడ కండరాలు బలపడి శరీరానికి మధ్యస్థంగా అవయవాలను కదల్చటం మొ॥ లాభాలు కలుగుతాయి. సరైన వ్యాయమం వల్ల భుజాలు వెడల్పుగా అయి చేతుల కదలిక మెరుగుపడుతుంది.


# అంశం 4 శిశువు మోచేతుల మీద, కడుపుపై భారం వేసి తలను, ఛాతిని పైకి ఎత్తుతుంది. వయస్సు 3-5 నెలలు

## సాధారణంగా

శిశువు కండరాల బలం పెరిగేకొద్ది మోచేతులపైన, కడుపుపైనా భారం వేసి తలను పైకి ఎత్తటానికి ప్రయత్నిస్తూ తనచుట్టూ ఉన్న ఆసక్తికరమైన వస్తువుల్ని చూస్తుంది. అదే సమయంలో చేతిని చాచి వస్తువుల్ని పట్టుకునే ప్రయత్నం కూడా చేస్తుంది. శిశువులు 3-4 నెలల వయసులో ఈ సామర్థ్యాన్ని ప్రదర్శిస్తారు.



## ప్రాముఖ్యత




శిశువు వెన్నుపూస కండరాలు బలపడటం వల్ల ఈ కృత్యం చేయగలుగుతుంది. మోచేతుల మీద ఉండటం వల్ల రెండు చేతులతో ఏదైనా వస్తువుతో ఆడుకోవటం వంటి పనులు చేయటానికి వీలవుతుంది. అలాగే శరీరాన్ని ముందుకు తీసుకోవటానికి కూడా ఈ భంగిమ పనికివస్తుంది.


రాదగిన సమస్యలు

**ఈ భంగిమలో శిశువు ఉన్నపుడు తన తల బరువును భరించలేకపోవచ్చు.**

## చేయదగిన పని

- క్రింది పటంలో చూపినట్లు ఒక దిండు / తలగడపై శిశువును ఉంచండి. చేతులు నేలను తాకేటట్లు ఉంచండి. ఇప్పుడు ఆకర్షణీయమైన / శబ్దం చేసే ఆట వస్తువును శిశువు ముందుంచి తలను పైకెత్తేటట్లు చెయ్యాలి.





- పటంలో చూపినట్లు శిశువును ఉంచి ముంజేతులపై బరువును ఆనించేటట్లు చెయ్యండి కొన్ని ఆకర్షనీయమైన వస్తువుల్ని ఉంచి తలను పైకి ఎత్తి ఉంచేటట్లు చెయ్యండి. భుజాలకి ఆధారం కల్గించి తల ఆడే స్థితిలో ఉంచేటట్లు చూడండి.




- పటంలో చూపినట్లు శిశువును ఎత్తుకోండి. నడుము (కటి భాగం) దగ్గర మాత్రమే ఆధారం కల్గించండి. రెండో చేత్తో శిశువు వాలిపోకుండా కాపాడండి (కానీ ముట్టుకోకండి). ఇలా చెయ్యటం వల్ల మొండెంపై నియంత్రణం ఏర్పడి శిశువు తలను నిటారుగా ఉంచటానికి సహకరిస్తుంది.



- పటంలో చూపినట్లు శిశువు మోచేతులపై బరువుని ఆనించేటట్లు నేలపై ఉంచండి. శిశువుని జాగ్రత్తగా, మెల్లగా ఒక ప్రక్క నుండి మరో వైపుకు తిప్పండి. తలను పైకి చూసేటట్లు చెయ్యటానికి ఆకర్షణీయమైన వస్తువులు / బొమ్మలు ఉంచండి. ఆ వస్తువుల్ని అటు ఇటు కదుపుతూ శిశువు వాటిని చూస్తూ తలను కదిలేటట్లు చెయ్యండి.


- క్రింది పటంలో చూపినట్లు శిశువుని పట్టుకుని నేల మీద పడుకోండి. తల కింద ఒక దిండు పెట్టుకోండి. శిశువుని మీ ఛాతిపై పడుకోబెట్టండి. మిమ్మల్ని చూస్తూ ఉన్నపుడు భుజాల్ని సాగదీయండి. తలను పైకి ఎత్తేటట్లు చెయ్యండి. శిశువుతో ప్రతిస్పందనలు చేస్తూ ఉండండి.




# అంశం 5 శిశువు కడుపుపై పడుకొని బరువుని చేతిపై భరిస్తుంది. వయస్సు 4-6 నెలలు.

## సాధారణంగా

వీపు కండరాలకు బలం చేకూరేకొద్దీ శిశువు తన తలను, ఛాతిని చేతులపై భరించి పైకెత్తుతుంది. అపుడు శరీర బరువు చేతులపై ఉంటుంది. భుజాలు, వెన్నెముక చుట్టూ ఉన్న కండరాలు బలోపేతమయినపుడు, కడుపు కండరాలు వ్యాకోచించటం వల్ల, వెన్నెముక కండరాలు వ్యాకోచించటంవల్ల, వెన్నెముక కండరాలు సంకోచించగలిగితే శిశువు ఇలా చేయగలదు.



## ప్రాముఖ్యత



శిశువులు పాకటానికి, దొర్లడానికి ఈ కృత్యం నాందిలాంటిది. భుజాలు, ఇతర పై భాగాలు తగిన బలం పొందటానికి ఈ కృత్యం ఉపయోగపడుతుంది. వెన్నెముక చుట్టు ఉన్న కండరాలు కూడా బలంగా ఉంటేనే శిశువు ఈ నైపుణ్యం సాధిస్తుంది. ఈ భంగిమలో శిశువు తన పైభాగాన్ని భూమ్యాకర్షణ శక్తిని తట్టుకొని చేతులతో పైకి నిలబెట్ట గలుగుతుంది. కొందరు పిల్లలు కూర్చోటానికి ముందు సరైన ఆధారం కోసం ఈ భంగిమను ఉపయోగిస్తారు.


రాగల సమస్య


**కడుపుపై శరీరాన్ని ఆన్చి చేతులపై భారాన్ని ఉంచి తలను, ఛాతిని పైకి లేపలేకపోవటం జరగవచ్చు.**



- శిశువును మీ ఒళ్లో పటంలో చూపినట్లు పడుకోబెట్టుకోండి. ఆకర్షణీయమైన లేక శబ్దం చెయ్యగల ఆటవస్తువును శిశువు ముందు ఉంచి అది తలను పైకి ఎత్తేటట్లు చెయ్యండి. అలాగే వీపును వెనక్కి వంగేవిధంగా శిశువు ఛాతి దగ్గర చెయ్యిపెట్టి కొంత ఆధారం కల్పించండి.

- పటంలో చూపినట్లు మీరు నేలపై కాళ్లు చాచి కూర్చోండి. శిశువుని రెండు కాళ్ల మధ్య ఉంచండి. ఇప్పుడు ఆటవస్తువు దాని ముందు చూపించి తన శరీరాన్ని పైకి లేపటానికి ప్రయత్నించేటట్లు చెయ్యండి. మోచేతులు వంగకుండా ఎక్కువసేపు ఉంచేటట్లు ప్రోత్సహించండి.





- శిశువుని కడుపుపై పడుకోపెట్టండి. రెండు మోచేతులపై శరీరాన్ని భరించే విధంగా ఉంచండి. అపుడు ఒక ఆటవస్తువుని చూపి దాన్ని అందుకోమనండి. అపుడు ఒక మోచేతిపై తన భారాన్ని మోపి రెండోచేత్తో ఆ వస్తువుని అందుకోటానికి శిశువు ప్రయత్నించేటట్లు చెయ్యండి.

- ప్రక్కనున్న పటంలో లాగా శిశువుని దిండుపై పడుకోబెట్టండి. చేతులు నేలపై ఉండేటట్లు చూడండి. అపుడు శిశువుతో మాట్లాడతూ మీవైపు చూసేటట్లు చెయ్యండి.



- క్రింద ఉన్న పటాన్ని చూడండి. మీరు నేలపై పడుకోండి. మీ ఛాతిపై శిశువుని పడుకోబెట్టండి. భుజాలని స్థిరంగా ఉంచటానికి ఆధారాన్ని కల్పించండి. అప్పుడు శిశువు తలను పైకెత్తి చూసేటట్లు చెయ్యండి. శిశువతో మాట్లాడుతూ ఉండండి.




### శిశువు వీపు కండరాలకు బలం చేకూర్చదానికి కృత్యాలు

శిశువు తన బరువును మోచేతులపై, చేతులపై మోపగల శక్తి, బలం రావడానికి తలను నియంత్రణ చెయ్యగల శక్తి రావాలి. అలాగే తలను ఇరుప్రక్కలకి తిప్పటం, శరీర పైభాగాన్ని భూమ్యాకర్షణ శక్తికి వ్యతిరేకంగా ఎత్తగలగటం చెయ్యాలి. అందుకు ఈ క్రింది కృత్యాల్ని చేయించండి.


(అ)




(ఆ)




**తల్లి ఒడిలో :** తల్లి నేలపై పద్మాసనంలో కూర్చోవాలి. శిశువుని పటంలో చూపినట్లు పడుకోపెట్టుకొని ఆట వస్తువు, శబ్ధం చేసేవస్తువు చూపించండి. శిశువు నడుం (కటి భాగం) దగ్గర ఆధారం కల్గించి రెండో చేత్తో శిశువు తలను నెమ్మదిగా పైకి చూసేటట్లు లేపండి.





**సంరక్షకుని శరీరంపై :** నేల మీద పటంలో చూపినట్లు పడుకోండి. శిశువుని మీపై పడుకోబెట్టి పటంలో చూపినట్లు పట్టుకోండి. భుజాలు, శరీరపై భాగాలకి ఆధారం కల్గించి శిశువు తలను మధ్యస్థంగా నెలబెట్టేటట్లు చెయ్యండి. శిశువుతో మాట్లాడండి, లేదా పాటలు పాడుతూ శిశువు ఎక్కువసేపు తలను మధ్యస్థంగా ఉంచేటట్లు సహాయం చెయ్యండి. తర్వాతవారే స్వతంత్రంగా తలను అలా పెట్టేటట్లు చెయ్యండి.


**ఉయ్యాల ఉపయోగించి :** క్రింది పటంలో చూపినట్లు శిశువుని ఉయ్యాలలో పడుకోబెట్టండి. తలా, చేతులు బయటికి రావాలి. చేతులు నేలను తాకేటట్లు చూడాలి. ఉయ్యాలను మెల్లగా ఊపండి. శిశువుతో మాట్లాడుతూ ఉండండి. తగిన ఆధారాన్ని కల్పించి తల నిటారుగా మధ్యస్థంగా ఉంచేటట్లు సహాయం చెయ్యండి ఈ ప్రక్రియ చేయటంలో తగిన జాగ్రత్తలు తీసుకోవటం అవసరం.



పైకృత్యాల్లో శిశువు అందుకోటానికి చేతుల్ని ముందుకు జరిగేలా చేస్తుంది. ముందు ఒక చేత్తో, తర్వాత రెండు చేతుల్తో వస్తువుని అందుకోవటం శిశువుకి నేర్పండి. అలాగే వేర్వేరు దిక్కుల్లో చేతులు కదపటం అలవాటు చేయించండి. తన శరీరాన్ని ముందు చేతి క్రింది భాగంపై ఆన్చటం, తర్వాత మోచేతిపై ఆతర్వాత చేతులపై ఆనించటం అలవాటు చెయ్యండి.


శిశువు ఇలా ప్రయత్నిస్తున్నపుడు తగిన ఆధారాన్ని, సహాయాన్ని అందించండి. ఇందుకు మీరు శిశువు భుజాల నుండి క్రిందికి, చేతుల వరకు సహాయాన్ని అందించండి. మృదువైన ఒత్తిడిని కల్గించి కండరాలకు ఆధారం కల్పించండి.

### కండరాలు బిగుసుకుపోయిన శిశువుకోసం ప్రత్యేక భంగిమలు




కండరాలు బిగుసుకుపోయిన శిశువు తలను పైకెత్తటానికి పటంలో చూపినట్లు చేతుల్ని పొట్టకిందికి తెచ్చి ఆధారం కల్పించుకుంటుంది.

### చేయదగిన పని




పటంలో చూపినట్లు శిశువును ఒక ఏటవాలు తలపై పడుకోబెట్టండి. ముడుచుకుని ఉన్న చేతుల్ని ముందుకు తీసుకురండి. అవి శిశువు శరీరాన్ని భరించే విధంగా పట్టుకోండి. అపుడు శిశువు తన తలను పైకెత్తటానికి ప్రోత్సహించండి.




### చేతులపై, క్రింది భాగం కండరాలు బిగుసుకుపోయిన శిశువులకు

వీరు తలను పైకెత్తటానికి పటంలో చూపినట్లు శిశువు తన చేతికండరాలను సాగదీయటానికి, నడుం లేపటానికి ప్రయత్నించి భుజాన్ని పైకెత్తి ప్రయత్నిస్తుంది.

### చేయదగిన పని




ఇలాంటి పిల్లల్ని పటంలో చూపినట్లు పెద్ద బంతి (థెరపి బాల్)పై పడుకోబెట్టండి. చేతుల్ని పైకెత్తి వాటిని సాగదీయండి. బిగుసుకపోయిన కండరాలున్న చేతికి భుజం వద్ద ఆధారం కలిగించి ముందుకు సాగనివ్వండి. శిశువు తలను పైకెత్తినపుడు దాని కాళ్లు ఎడంగా ఉండేటట్లు పెట్టండి.



### కండరాలు మరింత ఎక్కువగా బిగుసుకుపోయిన శిశువు

ఇలాంటి శిశువు తల ఎత్తటానికి ప్రయత్నించినపుడు వెన్నెముక వంగటం గానీ, నడుము సాగినట్లుగానీ కనబడవచ్చు.


### చేయదగిన పని



శిశువు శరీర మధ్య భాగానికి ఆధారంగా పటంలో చూపినట్లు తలగడ పెట్టి ఉంచండి. ముంజేతులపై శరీరాన్ని మోసేటట్లు చేసి దాని తలను పైకెత్తటానికి సహాయం చెయ్యండి.

### కప్పలాగా కాళ్లు చేతులు పెట్టే శిశువు

క్రింది పటంలో చూపినట్లు శిశువు కాళ్లు చేతులు కప్పలాగా పెట్టి పడుకొని తలను ఒక వైపుకి త్రిప్పి ఉంచుతుంది.



### చేయదగిన పని

క్రింది పటంలో చూపినట్లు శిశువును ఒక గుండ్రటి దిండుపై పెట్టండి. ముంజేతులపై శరీరభారాన్ని మోసేటట్లు చెయ్యండి. కాళ్లు రెంటిని దగ్గరగా చేసి పట్టుకోండి. ఇపుడు తలను పైకెత్తటానికి సహాయం చెయ్యండి.



అంశం 6

# శిశువు ఆధారం కల్పిస్తే కూచుంటుంది.
## వయస్సు 3-4 నెలలు.

### సాధారణంగా

శిశువు తల నిలకడగా స్థిరంగా అయిన తర్వాత తల్లిదండ్రులు దాన్ని కూర్చోటానికి ప్రోత్సహిస్తారు. ఇది సాధారణంగా 3-4 నెలల మధ్య చెయ్యవచ్చు.



### ప్రాముఖ్యత

తగిన ఆధారంతో శిశువు కూర్చోగలిగితే శిశువుకి తన చుట్టు ఉన్న వాటిని నిటారుగా ఉండి చూసే అవకాశం దొరుకుతుంది. దానికి కావలసినంత విశ్వాసం, నమ్మకం ఏర్పడుతుంది. కూర్చోటం వల్ల కండరాలకు బలం చేకూరుతుంది. కొన్ని రోజుల తర్వాత శిశువు ఆధారం లేకుండానే కూర్చోగలుగుతుంది.





ఎదురయ్యే సమస్య

**శిశువుకి ఆధారం కల్పించి కూర్చోబెట్టినపుడు కూర్చోలేకపోవటం.**


### చేయదగిన పని

- శిశువుని గోడ దగ్గరగా కూర్చోబెట్టి చుట్టూ దిండు / దిండ్లు అమర్చండి.





- ఎత్తైన కుర్చీలో, పటంలో చూపినట్లు, శిశువును కూర్చోపెట్టండి. వెడల్పాటి నవారుతో శిశువును కుర్చీకి కట్టండి. శిశువు వీపు, వెన్నెముక నిటారుగా ఉండేటట్లు చూడండి.



- పటంలో చూపినట్లు మీరు నేలపై కూర్చోండి. శిశువును మీ తొడల మధ్య కూర్చోబెట్టండి. శిశువు తల, వీపు మీ శరీర ఆధారంతో నిటారుగా ఉండేటట్లు చెయ్యండి. ఈ విధంగా కూర్చో పెట్టి శిశువు ఆడుకోవటం, స్నానం చెయ్యటం, అన్నం తినటం చేయించండి.




- పటంలో చూపినట్లు శిశువును ఎత్తుకునే సమయంలో దాని కాళ్లు మీ నడుము చుట్టూ వచ్చేటట్లు చూడండి. దాని నడుం చుట్టూ మీ చెయ్యి ఉంచి ఆధారం కల్పించండి. ఈ విధంగా ఉన్న సమయంలో శిశువుతో మాట్లాడుతూ ప్రతిస్పందనలు కల్గించండి.

# అంశం 7 శిశువు శరీరాన్ని కడుపు మీద నుండి వీపు పైకి తిప్పుతుంది.

## వయస్సు 5-6 నెలలు

### సాధారణంగా




శిశువు తలను పక్కకి తిప్పి, శరీర మధ్యభాగాన్ని మెలిపెట్టి ఒక కాలు సహాయంతో తిప్పుతుంది అలాగే కదులుతున్న ఆట వస్తువుని చూస్తూ తలను కదుపుతుంది. శిశువు తలను తిప్పటం వల్ల కుడివైపునకు తిరిగే ప్రతీకారచర్య మొదలవుతుంది. అప్పుడు శరీరమంతా తిరిగి కడుపుపై నుండి వీపువైపుకి, వీపు వైపు నుండి కడుపు మీదికి తిప్పుతుంది.

ఇలా ఒకవైపునుండి మరోవైపుకు శిశువు తన శరీరాన్ని తిప్పటం అకస్మాత్తుగా జరుగుతుంది.

ఇలా కడుపు మీద నుండి వీపు వైపుకి, వీపువైపు నుండి కడుపు మీదికి శరీరాన్ని తిప్పటానికి శిశువుకి తలపై నియంత్రణ ఉండాలి. అలాగే మెడనుండి నడుం (కటి భాగం) వరకు గల భాగాలు మెలిపెట్టే విధమైన చర్యకు లోనవుతాయి. శిశువు తను ఉన్న స్థితి నుండి మారటానికి ప్రయత్నించే కార్యాల్లో ఇది మొట్టమొదటిది. శిశువు తన 4-5 నెలల మధ్య ఇది చెయ్యగలుగుతుంది.


### ప్రాముఖ్యత




తన శరీరాన్ని కడుపు మీద నుండి వీపు మీదకి, వీపు మీద నుండి కడుపుమీదికి తిప్పటం శిశువు చేసే స్థాన చలనానికి మొదటి చర్యగా నేర్చుకుంటుంది. ఇలా చెయ్యటం వల్ల తన శరీరంలోని కండరాలను సరిగా పని చెయ్యటాన్ని మెరుగుపడుతుంది. ఈ నైపుణ్యం పొందటం వల్ల శిశువు కొంతవరకు స్వతంత్రంగా ఉండటానికి సహాయపడుతుంది.

సమస్యలు

**శిశువు వయస్సు 6 నెలలు దాటినా ఇలా శరీరాన్ని తిప్పటం చేయలేకపోవచ్చు.**



పై పటంలో చూపినట్లు మెత్తని పరుపుపై శిశువుని ఒక చేతి పక్కకి పడుకోబెట్టండి. దాని తలను రెండోచేతి వైపుగా తిప్పండి. అలా తిప్పుతూ శిశువు వీపుపైకి వచ్చేటట్లు చెయ్యండి. అలాగే రెండో వైపు పడుకోపెట్టి పై వ్యాయామం చేయించండి.



మరో విధంగా కూడా శిశువుకి సహాయం చెయ్యవచ్చు. పై పటంలో చూపినట్లు రంగులతో నిండిన ఆటవస్తువును శిశువుకి కనబడేలా, కానీ అందనంత దూరంలో పెట్టండి. అపుడు ఒక కాలును పైకెత్తి శిశువు తిరగటాని ప్రయత్నించేటట్లు చెయ్యండి. శిశువుని పక్కకు తిప్పిపడుకోపెట్టి ఈ చర్యచేసేటట్లు చెయ్యండి. తర్వాత శిశువు వీపుపై పడుకోబెట్టి ప్రయత్నించి శిశువుకి సహాయం చెయ్యండి.




శిశువుకి శ్రవణలోపం ఉంటే క్రింద చూపిన పటం చూడండి. శిశువు కడుపుపై నుండి వీపు మీదికి, వీపు మీద నుండి నడుపైకి తిరగటానికి మంచి రంగులతో ఉన్న శబ్ధం చేసే ఆటవస్తువు (గిలక లాంటిది) ఉపయోగించండి. మీ మాటలు కూడా చాలా ఉపయోగపడ్తాయి. శిశువును తిరగటానికి సహాయపడండి. ఒక వేళ శిశువు తిరగలేకపోతే మీరే దాన్ని పైవిధంగా తిప్పి అలాంటి చర్య తానుకూడా చెయ్యగలదని ప్రోత్సహించండి.

శిశువుకి దృష్టిలోపం ఉంటే తన శరీరాన్ని పై విధంగా త్రిప్పటానికి సహాయం చెయ్యండి.


## శిశువు తన శరీరాన్ని తిప్పటంలో విపరీత / అసాధారణ భంగిమలు.

ఉత్పన్నమయ్యే సమస్యలు

**శిశువు శరీరాన్ని బిగుసుకుపోయినట్లు నిటారుగా చేసి తిప్పుతుంది. మెడ కండరాలు మరింత బిగుసుకుపోతాయి.**




అలాంటి శిశువుని ఈ క్రింది విధంగా సహాయం చెయ్యండి. శిశువుని వీపుపై పడుకోబెట్టండి. నడుము, మోకాళ్ల దగ్గర ఉన్న కండరాల్ని వదులు చెయ్యటానికి కాళ్లను పటంలో చూపినట్లు వ్యాయామం చేయించండి.




ఉత్పన్నమయ్యే సమస్యలు

**శిశువు ప్రతిసారి ఒకే వైపుగా తిరుగుతాడు. అపుడు ఒక చెయ్యి శరీరం కింద ఇరుక్కుపోతుంది.**



### చేయదగిన పని


శిశువును రెండువైపులా తిరగటానికి ప్రోత్సహించండి. ఇరుక్కునిపోయే చెయ్యిని పైకి లేపి సహాయం చెయ్యండి. దగ్గరలో ఆట వస్తువులుంచి ఆ చెయ్యి బయటకి వచ్చేటట్లు చెయ్యండి.



# అంశం 8 శిశువు శరీరాన్ని వీపుపై నుండి కడుపుపైకి తిప్పుతుంది

## వయసు 6–7 నెలలు

### సాధారణంగా




శిశువు తన శరీరాన్ని కడుపుపైనుండి వీపు వైపుకి తిప్పటం ఆకస్మాత్తుగా నేర్చుకుంటుంది. వీపు వైపునుండి కడుపువైపుకి తిప్పటానికి తన తలపై కొంత నియంత్రణ కావాల్సి ఉంటుంది. అలాగే శరీరాన్ని భుజాలు నడుము మధ్య ఒక వైపు త్రిప్పటం కూడా ముఖ్యమైనదే. ముందు తల, భుజం, మధ్యభాగం, నడుము, కాళ్లు తిప్పటం జరుగుతుంది.

### ప్రాముఖ్యత


శిశువు సాధారణ కదలికలు ఎన్ని నేర్చుకున్నా శరీరాన్ని ఇలా తిప్పటం వల్ల భవిష్యత్తులో తను చేయబోయే చాలా చలనాలకు నాందిలాంటిది. శరీరాన్ని తిప్పటం వల్ల శిశువు కండరాలపై నియంత్రణ సాధిస్తుంది. ఈ నైపుణ్యం శిశువును స్వతంత్రంగా ఉండేటట్లు చేస్తుంది. తన చుట్టూ ఉన్న వస్తువుల్ని సరిగా అన్వేషించటానికి ఈ చర్య పనికివస్తుంది.

ఉత్పన్నంకాగల సమస్యలు

**శిశువు 7 నెలలు గడిచినా వీపుపై నుండి కడుపుపై తన శరీరాన్ని తిప్పలేకపోవచ్చు.**



### చేయదగిన పని




పై పటంలో చూపినట్లు వీపుపై వున్న శిశువు నడుము, మోకాళ్లు పట్టు ఒక వైపుకి తిప్పండి. అపుడు శిశువు తన కటి భాగాన్ని తిప్పటానికి ప్రయత్నిస్తుంది. అపుడు ఆకర్షణీయమైన వస్తువుని శిశువుకి ఒక ప్రక్కపెట్టండి. ఆ వైపుకి శిశువు తిరగాలి. ఇలా మళ్లీమళ్లీ ప్రయత్నించి శిశువు ప్రక్కకి తిరగటం బాగా చేసేటట్లు సహాయం చెయ్యండి.


ౖక్రమంగా మీ సహాయం తగ్గించి వెయ్యండి.

ఉత్పన్నంకాగల సమస్యలు


ఒక దుంగదొర్లినట్లుగా శిశువు బిగుసుకుపోయి తిరుగుతాడు. అపుడు కటి భాగంలోని కండరాలు వదులుగా ఉండి మోకాళ్లు రెండూ దగ్గరకు చేరుకుంటాయి. ౖక్రింది పటం చూడండి.




శిశువు ఏవైపుకైనా శరీరాన్ని తిప్పగలదు. సహాయకుడు శిశువు ఎడమవైపుకి తిరగడానికి సహాయం చెయ్యాలంటే కుడికాలుని వంచి, ఎడమకాలుని నిటారుగా చేసి, శిశువుని ఎడమవైపుకి సగం వరకు తిప్పాలి అంటే శిశువు ఎడమవైపుకి తిరిగి పడుకుందన్నమాట. అపుడు ఇంకొంచెం తిప్పి కడుపుపై వుండేటట్లు చెయ్యాలి. ఇలాగే రెండో అంటే కుడివైపు తిరిగేటట్లు సహాయం చెయ్యాలి.









ఉత్పన్నంకాగల సమస్యలు

**పైన వివరించిన శిశువు మోకాళ్లు ఒకదానితో ఒకటి తగులుతుండవచ్చు లేదా కాళ్లు కత్తెరలాగా ఒక దానిపై రెండోది పెనవేసుకోవచ్చు.**

## చేయదగిన పని

శిశువును ఒకపక్కకి పడుకోబెట్టండి. వీపుపైపు ఆధారంగా తలగడ పెట్టండి. కాళ్లని దూరంచేయటానికి వీలుగా పైన పటంలో చూపినట్లు కాళ్ల మధ్య దిండు / తలగడలు పెట్టండి.

# అంశం 9 శిశువు ఎలాంటి ఆధారం లేకుండా స్థిరంగా కూర్చోగలదు

## వయస్సు 6-8 నెలలు


### సాధారణంగా



శిశువు నైపుణ్యాలను ఒక క్రమంలో సాధిస్తుంది. మూడు, నాలుగు నెలల్లో ఆధారంతో కూర్చోగలిగితే ఆ సమయంలో కొన్ని క్షణాలు, తర్వాత కొన్ని నిమిషాలు ఆధారం లేకుండా కూర్చోటానికి ప్రయత్నిస్తుంది.

కూర్చోటంలోని అంశాలు ఏమంటే, శిశువు స్వంతంగా కూర్చోటం, కూర్చున్న స్థితినుండి ముందుకు కదలడం, కూర్చుని ఉన్నపుడు తన శరీర భారాన్ని సమతుల్యంగా ఉంచటం మొదలైనవి.

### ప్రాముఖ్యత



శిశువు జీవితంలో కూర్చోటం ఒక మైలురాయి. అది ఆట, సాంఘిక నైపుణ్యాల అభివృద్ధికి కూడా ఉపయోగపడుతుంది. కూర్చోవటం ద్వారా శిశువు తన శరీరాన్ని భూమ్యాకర్షణ శక్తికి వ్యతిరేకంగా నిలబెట్టటం ముందుగా నేర్చుకొంటుంది. ఇలా కూర్చోనేటప్పుడు తన చేతులు బాగా ఉపయోగించటానికి, తన చుట్టూ ఉన్న పరిసరాల్ని బాగా అన్వేషణ చెయ్యటానికి పనికివస్తుంది. తన జీవితంలో చెయాల్సిన చాలా పనుల్ని ఈ స్థితిలోనే నేర్చుకుంటుంది. తుంటి ఎముకపై తన శరీర పైభాగాన్ని సమతుల్యంగా ఉంచటానికి ఈ భంగిమనే సరైనది.

ఉత్పన్నమయ్యే సమస్య

**శిశువు 8 నెలల తర్వాత కూడా సరిగా కూర్చోలేకపోవటం**

శిశువుని నేలపై కూర్చోపెట్టండి. దాని వెనుక మీరు కూర్చొని కావలసిన ఆధారాన్ని ఇవ్వండి. ఒక ఆకర్షనీయమైన ఆటవస్తువును శిశువుముందు ఉంచండి. దాన్ని అందుకోటానికి రెండు చేతులు ముందుకు పెట్టి ముందుకు కదిలేలాగా ప్రోత్సహించండి. అవసరమయితే మీరే ఆ చేతుల్ని ముందుకు పెట్టటానికి సహాయం చెయ్యండి. శిశువు చేతులపై మీ చేతులు ఉంచి కొంత బరువును తగ్గించే స్పర్శ కల్గించండి అదే భంగిమలో శిశువును ముందుకు, వెనకకు ఊగించండి. అలా వీలైనన్ని సార్లు చెయ్యండి.


- శిశువును కూర్చోపెట్టండి. పటంలో చూపినట్లు రెండు చేతులు ముందు నేలపై పెట్టించండి. భుజం, నడుము దగ్గర ఆధారం కల్గించి సరిగా కూర్చునేటట్లు సహాయపడండి. తర్వాత ఆధారం లేకుండా శిశువు కూర్చునేటట్లు చెయ్యండి.





- పటంలో చూపినట్లు శిశువును చిన్న బల్ల మీద కూర్చో పెట్టండి. దాని కాళ్లు నేలమీద ఆని ఉండాలి. నడుము దగ్గర పట్టుకొని తన శరీరాన్ని సమతుల్యంగా ఉంచేటట్లు స్థిరత్వాన్ని కల్గించండి. మెల్లగా మీ చేతులు తీసేయండి. కాని శిశువు పడిపోయేట్లయితే పట్టుకోటానికి తయారుగా ఉండండి. ఇలా మళ్లీ మళ్లీ చేసి శిశువుకి విశ్వాసం, నమ్మకం కల్గించండి.

- క్రింది పటాన్ని చూడండి, శిశువుని మీ ఒళ్లో కూర్చో పెట్టుకోండి. దాని కాళ్లు మీ తొడలకు రెండు ప్రక్కలా వ్రేలాడేటట్లు ఉంచండి. దాని వీపు మీ తొడలపై ఉంటుంది. ఆ భంగిమ నుండి శిశువును నిటారుగా నిలిచి కుర్చొటానికి ప్రయత్నం చేసేటట్లు ప్రోత్సహించండి. ఈ కృత్యంలో దాని కడుపు కండరాలు పని చేస్తాయి. ఇలా చెయ్యటానికి మీ చేతుల్ని శిశువు నడుము చుట్టు ఉంచి బొటనవేళ్లతో కడుపు దగ్గర కొద్దిగా ఒత్తిడి కల్గించి ఆ కండరాలు పనిచేసేలా చెయ్యండి. ఇపుడు మీ మోకాళ్లని మెల్లగా నేల వైపుకు దించండి. అపుడు శిశువు మరికొంత నిటారుగా కూర్చోటానికి అవకాశం దొరుకుతుంది. ఇవంతా చేస్తున్నపుడు శిశువుతో మాట్లాడుతూనే ఉండండి.





- శిశువు స్వయంగా కూర్చోటం మొదలుపెట్టాక వారికి ఆటవస్తువులు ఇవ్వండి. అపుడు చేతుల్ని శరీరానికి ఆధారంకోసం కాకుండా ఆడుకోటానికి ఉపయోగిస్తారు. అపుడు శిశువుకి ఆటవస్తువుల్ని దాని శరీరానికి అన్ని వైపుల నుండి తీసుకొనేటట్లు చెయ్యండి. ఇలా చెయ్యటం వల్ల శిశువు తన శరీర సమతుల్యం అన్ని దిక్కులా చెయ్యటం అలవాటు చేసుకుంటుంది.

శిశువుకి దృష్టిలోపం ఉంటే పైపటంలో లాగా శబ్దం చేసే ఆటవస్తువుని వ్రేలాడదీయండి. దాన్ని వేర్వేరు దిక్కుల్లో తిప్పుతూ దాని వైపు శిశువు తిరిగేటట్లు చెయ్యండి. అవసరమైన చోట్ల మీరు మాట్లాడతూ శిశువుకి ఉద్దీపనలు కల్గించండి.

- అలాగే శిశువు దగ్గర కూర్చొని దానికి ధైర్యం కలిగిన తర్వాత మాట్లాడుతూ దూరంగా వెళ్లండి. శిశువుకి అందుబాటులో ఆట వస్తువులు ఉంచండి.

ఉత్పన్నమయ్యే సమస్యలు
శిశువు కండరాలను తగినంత బలం లేకపోవటం.





ఇలాంటి శిశువు పటంలో చూపినట్లు కూర్చుంటుంది. మోకాళ్లు ఎడంగా ఉంచుతుంది. శరీరం పైభాగం ముందుకు వాలిపోయి ఉంటుంది. చేతులు నేలపై ఆన్చి ఆధారం పొందుతుంది. వీపు బాణంలా వంగి ఉంటుంది.

## చేయదగిన పని

### ప్రత్యేక కుర్చీ సహాయంతో

క్రింది పటంలో చూపినట్లు శిశువును కుర్చీలో కూర్చోపెట్టండి. (కుర్చీ సీటు ఎలా ఉందోచూడండి). తల వీపు నిటారుగా ఉండేటట్లు చూడండి. అవసరమైతే పటంలో చూపినట్లు మెత్తని నాడాదారంతో కట్టండి. పాదాలు నేలపై ఆని ఉండేటట్లు చూడండి.






### మీ ఒడిలో

శిశువుని మీ ఒళ్లో కూర్చో పెట్టండి. ఛాతి కింద ఆధారం కల్గించేటట్లు పట్టుకోండి. శిశువు పాదాలు నేలపై ఉండేటట్లు చెయ్యండి. దగ్గరలో ఉంచిన లేక మీరు పట్టుకున్న ఆట వస్తువులను అందుకోటానికి శిశువును ప్రోత్సహించండి. పక్కనున్న పటంలో చూడండి.


ఉత్పనమయ్యే సమస్యలు

**శిశువు శరీరంలోని కండరాలు బాగా బిగుసుకుపోయి ఉండటం.**



ఇలాంటి శిశువు తల, భుజాలు వెనక్కి వంగిపోయి ఉంటాయి. వీపు అర్ధచంద్రాకారంగా వంగి ఉంటుంది. కటిభాగం మోకాళ్లు, మడమల దగ్గర నిటారుగా ఉంటుంది. కాలివేళ్లు క్రిందికి చూస్తుంటాయి.

## చేయదగిన పని



- ఈ ప్రత్యేకంగా చేయించిన కుర్చీ (పక్క పటాన్ని చూడండి)లో శిశువును కూర్చో పెట్టండి. కటి భాగంలో, మోకాళ్ల దగ్గర ఆధారం కల్పించండి. తల, శరీర మధ్య భాగం నిటారుగా ఉండేటట్లు చెయ్యండి. అవసరమైతే ఆధారం కల్పించండి. ఛాతి వద్ద మెత్తని నాడాదారంతో కట్టండి.




- ప్రక్కనున్న పటం చూడండి. శిశువుని ఎత్తుకునే సమయంలో దాని శరీర మధ్యభాగం దగ్గర తల్లి చేతులతో ఆధారం కల్పించాలి. శిశువు కాళ్లు వీలైనంత దూరంగా తల్లి నడుముకి రెండువైపులా ఉంచాలి. పటంలో చూపినట్లు.



ఉత్పనమయ్యే సమస్యలు

**శిశువు W ఆకారంలో కూర్చుంటుంది.**


ప్రక్కనున్న పటాన్ని చూడండి. శిశువు ఇలా కూర్చోటం ఒక లోపంగా భావించాలి.



## చేయదగిన పని

మీరు కాళ్లు బార్లా చాపి శిశువును ప్రక్కపటంలో చూపినట్లు కూర్చోబెట్టండి.

శిశువు తల, వీపు నిటారుగా ఉంచి ఆధారం కల్గించండి. ఈ భంగిమలో శిశువును ఆటవస్తువులతో ఆడుకోనివ్వండి.



ప్రక్కపటంలో చూపినట్లు శిశువుని చిన్న బల్లపైన కూర్చోనివ్వండి. నేలమీద కూర్చోపెడితే కాళ్లు W ఆకారంలో పోయె అవకాశం ఉంటుంది. కాబట్టి వీలయినంత కాలం చిన్న బల్లల మీదనే శిశువుని కూర్చోపెట్టటం మంచిది.




### హెమిప్లెజిక్ శిశువు :

కొందరి శిశువుల్లో శరీర సగభాగంలో కండరాలు బిగుసుకుపోతాయి. శిశువు ఇలాంటి శిశువును హెమిప్లెజిక్ శిశువు అంటారు. వీరికి శరీరంలో ఒకవైపు భాగాలు (కుడి లేక ఎడమ) మామూలుగా పనిచేస్తూ రెండోవైపు కండరాలు బిగుసుకుపోయి వుంటాయి. కూర్చునేటప్పుడు ఒకకాలు మామూలుగా ఉండి రెండోది మడుచుకుపోయి ఉంటుంది.

ఒక వైపు చెయ్యి మామూలుగా ఉండి రెండోది ముడుచుకుపోయి ఉంటుంది. (పటంలో చూపినట్లు). వీరు బాగున్న అవయవాన్నే ఎక్కువగా వాడుతుంటారు.

### చేయదగిన పని


క్రింది పటంలో చూడండి. వ్యాధికి లోనైన వైపుకు శిశువును వాల్చి కూర్చోటానికి ఆధారం కల్గించండి. ఆవైపు హస్తాన్ని నేలపై ఉంచనివ్వండి. అలాగే మోకాళ్లని వ్యాధికి లోనైన వైపు వాల్చి ఉంచండి. ఈ భంగిమలో శిశువు ఆటవస్తువుల్ని అందుకోటానికి ప్రోత్సహించండి.



శిశువు కటిభాగం మధ్య తగినంత ఒత్తిడిని కల్గించండి. అపుడు తలను, శరీర పైభాగం పైకెత్తడానికి సహాయం చెయ్యండి. శిశువుని ప్రోత్సహించటానికి ఆకర్షణీయమైన ఆటవస్తువులు శిశువు ముందుంచండి.

# అంశం 10 శిశువు పొట్టను నేలపై ఆనించి పాకుతుంది
## వయస్సు 6-8 నెలలు


### సాధారణంగా



శిశువు 6 నుండి 8 నెలల మధ్య సాధించే నైపుణ్యం పొట్టను నేలపై ఆనించి పాకటం అలా పాకుతున్నపుడు తల నిటారుగా, వీపు సమతలంగా ఉంటుంది. కుడి చెయ్యి, ఎడమ కాలు, లేదా ఎడమ చెయ్యి, కుడికాలు ఏకకాలంలో కదిల్చి శిశువులు ఇలా పాకుతారు. కానీ సాధారణంగా అభివృద్ధి చెందిన శిశువులు ఇలా పాకటం చెయ్యకుండా ఏకంగా దోగాడటం చేస్తారు. (పొట్ట నేలపై తగలకుండా)

### ప్రాముఖ్యత


శిశువు తన శరీరాన్ని కదల్చటానికి ఇలా పాకటం చాలా సహజమైన నైపుణ్యం. నాలుగు కాళ్లతో దోగాడటానికి ఇది నాందిలాంటిది. ఈ కృత్యంలో కాళ్లు చేతులు ఎలా కదులుతాయో గమనించారంటే పెద్ద అయినాక నడిచేసమయంలో లేక పరిగెత్తే సమయంలో మనం కాళ్లు, చేతులు ఎలా కదుల్చుతామో అలాగే ఉంటుంది.



ఉత్పన్నమయ్యే సమసస్యలు


**శిశువు కడుపుమీద ఉన్నపుడు చేతులు, కాళ్లను సరైన విధంగా కదల్చి శరీరాన్ని ముందుకు తీసుకు వెళ్లలేకపోతారు.**

### చేయదగిన పని




- శిశువుని కడుపు నేలపై ఉండేటట్లు పడుకోబెట్టండి. పటం చూడండి. దాని ముందు ఆకర్షణీయమైన ఆటవస్తువులు, శబ్దం చేసే గిలక మొ॥ ఉంచండి. శిశువు తల, కడుపు పైకి మోచేతులు నిటారుగా ఉండేటట్లు చూడండి. అపుడు శిశువు ఆట వస్తువుల వైపు (ముందుకు) జరిగేటట్లు ప్రోత్సహించండి.

- శిశువుని కడుపుపై పడుకోబెట్టండి. దాని భుజం స్థాయిలో ఒక ఆటవస్తువును పట్టుకోండి. అపుడు శిశువు తన బరువుని ఒక వైపుకి మోసేటట్లు చేసి ఆటబొమ్మను అందుకోటానికి ప్రయత్నిస్తుంది. క్రింది పటాన్ని చూడండి.



- శిశువుని కడుపుపై పడుకోబెట్టండి. పటంలో చూపినట్లు శిశువు ఒక మోకాలిని పొట్ట కిందికి వచ్చేటట్లు సహాయం చెయ్యండి. ఒక ఆకర్షణీయమైన ఆటవస్తువుని శిశువుకి అందనంత దూరంలో పెట్టండి. శిశువు దాన్ని అందుకోటానికి ముందుకు వెళ్లేటట్టు ప్రోత్సహించండి. అవసరమైతే శిశువు శరీరాన్ని ఎలా కదపాలో కాళ్లు చేతుల్ని సరిగా కదిపి చూపించండి.



- శిశువు ముందుకు వెళ్లటం ప్రారంభిస్తే ఆటవస్తువుల్ని ముందుకు జరిపి శిశువు వాటిని చేరుకోవటానికి ప్రయత్నించేలా చెయ్యండి.

ఉత్పన్నమయ్యే సమస్యలు

**అంగవైకల్యం ఉన్న శిశువుల్లో మెడకండరాలు బిగుసుకుపోయి కాళ్లు చాలా తక్కువగా కదిలేటట్లయితే శిశువు అసాధారణ పాకటం నేర్చుకుంటుంది. దీన్ని కమాండో క్రీపింగ్ అంటారు.**



ఇలాంటి శిశువులకు కుడిచెయ్యి, ఎడమ మోకాలు, అలాగే ఎడమ చెయ్యి, కుడి మోకాలు ఒకేసారి కదుపుతూ పాకేటట్లు సహాయం చెయ్యాలి. కొన్ని రోజుల తర్వాత శిశువు మామూలుగా పాకటం ప్రారంభిస్తుంది.

ఇలాంటి శిశువుకి పైన చెప్పినట్లు (కుడికాలు, ఎడమచెయ్యి, ఎడమకాలు, కుడిచెయ్యి) అవయవాల్ని సరిగా కదపటం నేర్పించి కమాండో క్రీపింగ్‌ను మాన్పించవచ్చు.


నడవటానికి నాందిగా శిశువులు పాకటం దోగాడటం నేర్చుకోవాల్సి ఉంటుంది. ఈ వయసులో నేర్చుకోకపోతే భవిష్యత్తులో చాలా సమస్యల్ని ఎదుర్కోవాల్సి వస్తుంది.

అంశం 11

# శిశువు చేతులు, మోకాళ్లను ఉపయోగించి దోగాడుతుంది


## వయస్సు 9-11 నెలలు

### సాధారణంగా



దోగాడటం అంటే మోకాళ్ళు, చేతులు ఉపయోగించి శిశువు తన శరీరాన్ని ముందుకు కదిలించటం. అలా దోగాడే సమయంలో ఒక్కో అవయవాన్ని ఒకోసారి ఒకటి లేక రెండు అంగుళాలు కదుపుతుంది. అలవాటయ్యేకొద్దీ కదలిక సులభంగా, వేగంగా జరుగుతుంది. ఒక చెయ్యి, దానికి వ్యతిరేక దిశలోని కాలు మార్చి మార్చి కదిలిస్తూ ముందుకు వెళ్తుంది. కాని 20% శిశువులు ఒకేవైపు ఉన్న మోకాలు, చేయి ఒకే సమయంలో కదుపుతారు.కొంత కాలం తర్వాత సరైన విధంగా పాకడం అలవాటు చేసుకుంటారు.


### ప్రాముఖ్యత



పాకడం పిల్లల అభివృద్ధి మైలురాళ్లలో ముఖ్యమైనది. దీంట్లో మోకాళ్ళు, కాళ్ళు, చేతులు ఒక దాని తర్వాత ఉపయోగించటం నేర్చుకుంటారు. దీని వల్ల శరీర బరువును ముందుకు వెనకకు మార్చి మార్చి మోయటం జరుగుతుంది. ఈ నైపుణ్యం సాధించాక శిశువు వస్తువులు (కుర్చీ మొ॥) పట్టుకుని మోకాళ్లపై నిలబడటానికి, తర్వాత నిటారుగా పాదాలపై నిలబడటానికి సహాయపడుతుంది. కొందరు శిశువులు దోగాడటం చెయ్యకుండానే నిలబడటానికి ప్రయత్నించి విజయవంతమవుతారు.


ఉత్పన్నమయ్యే సమస్య

**శిశువు మోకాళ్ళు, చేతులపై శరీరాన్ని ముందుకు వెళ్లలేకపోవచ్చు.**




- పైన పటంలో చూపినట్లు శిశువుని గుండ్రని దిండుపై పడుకోబెట్టండి. శిశువు చేతులు, మోకాళ్లు నేలను తాకుతుండాలి. శిశువుని ముందుకు, వెనక్కు ఊపండి. అవసరమైతే మోచెయ్యి దగ్గర ఆధారం కల్పించండి.

- క్రింది పటం చూడండి. శిశువుని మీ కాలుపై పెట్టండి. తన శరీర బరువుని చేతులు, మోకాళ్లపై ఆనించేటట్లు చెయ్యండి. ఆ భంగిమలో శిశువుని ముందుకు వెనకకు ఊగించండి. అలాగే కుడి, ఎడమల వైపుకి కూడా ఊగించండి. శిశువు ముందు ఒక అద్దాన్ని పెట్టి తనతో మాట్లాడుతూ ఉండండి. అపుడు శిశువు తన తలను నిటారుగా పైకెత్తటానికి ప్రోత్సహించబడుతుంది.



- పటంలో చూపినట్లు శిశువును పడుకోబెట్టి, దాని భుజం స్థాయిలో ఆకర్షణీయమైన ఆటవస్తువు ఉంచండి (పట్టుకోండి). అపుడు శిశువు తన బరువును ఒక చేతిమీద ఆనించి రెండో చేత్తో ఆటవస్తువుని అందుకోవటానికి ముందుకు కదులుతుంది.



- శిశువుని కడుపుపై పడుకోబెట్టండి. దాని కటి భాగం, మోకాళ్లు కడుపు క్రిందకి వచ్చేటట్లు వంచండి.

  అపుడు శిశువు బరువుని చేతులపై ఆనించే విధంగా కటి భాగం పైకి లేపి మోచేతులు వంచకుండా ఉండటానికి ఆధారం కల్గించండి చక్కని ఆకర్షణీయమైన ఆటవస్తువులు చూపి తలను, ఛాతిని పైకి లేపేటట్లు ప్రోత్సహించండి. క్రింది పటాన్ని చూడండి.





- ప్రక్క పటంలో చూపినట్లు ఒక తువ్వాలుతో శిశువుని పైకెత్తి పట్టుకోండి. అపుడు శిశువు తన బరువుని మోకాళ్లు, చేతులపై ఆనించగలిగిన తర్వాత మీ ఆధారాన్ని (టవల్‌తో పట్టుకోవటం) తగ్గించండి.

- శిశువు చేతులు, మోకాళ్లపై ఉన్నపుడు తన కుడి చెయ్యిని ముందుకి, తర్వాత ఎడమ మోకాలుని ముందుకు కదిపేటట్లు సహాయం చెయ్యండి. అలాగే ఎడమచెయ్యి, కుడి మోకాలు, కదిపేటట్లు చెయ్యండి. శిశువు స్వతహాగా కదిలేంత వరకు ఇలాగే చెయ్యండి.



**సూచన :**

చేతులు, మోకాళ్లపై శిశువు తన శరీరాన్ని సమతుల్యం చేస్తున్నపుడు ఆధారంగా ఉండటానికి గుండ్రటి తలగడను ఉంచండి. లేదా మీ తొడనే దిండులా ఉపయోగించండి. అలాగే శిశువు శరీరాన్ని ముందుకు, వెనకకు, ప్రక్క వైపులకు కూడా ఊపండి. ఇలా చెయ్యటం వల్ల శిశువు తన బరువును ఒక వైపునుండి మరోవైపు మార్చటం నేర్చుకుంటుంది. ఈ కృత్యం శిశువు తన భుజాల, తుంటి ఎముకల్ని స్థిరంగా ఉండేటట్లు చెయ్యగలదు.


ఉత్పన్నమయ్యే సమస్యలు

## దోగాడటంలో అసాధారణ నమూనాలు

- కుందేలులా దోగాడటం


కొందరు శిశువులు రెండు మోకాళ్లను ఒకేసారి ముందుకు కదిలిస్తూ దోగాడుతారు. ఎందుకంటే వాళ్ల కాళ్లు, చేతులు చలము సమన్వయము లోప గ్రస్తమయి ఉంటాయి. చేతులు కన్నా కాళ్లు ఎక్కువ బలహీనంగా ఉంటాయి. అందువల్ల శరీర పైభాగం, తుంటి ఎముక వద్ద కదలికలు సరిగా ఉండవు.

క్రింది పటంలో శిశువు ఎలా ముందుకు కదులుతున్నాడో చూడండి. చేతులు ఒకే చోట పెట్టి రెండు మోకాళ్లను రెంటిని ఒకేసారి ముందుకు జరిపికదులుతాడు.



### చేయదగిన పని

- క్రింది పటం చూడండి. శిశువుని దోగాడే భంగిమలో చేతులు, మోకాళ్లపై ఉంచండి. మోకాళ్లకి కొంచెం క్రింద పట్టుకుని శిశువు ముందుకు కదిలేటట్టు చెయ్యండి. దీనికి దోహదం జరిగేటట్లు కొన్ని ఆకర్షణీయమైన ఆటవస్తువులు పెట్టండి. వాటిని అందుకోటానికి శిశువు ప్రయత్నించటాన్ని మీరు దాని మోకాళ్లని తగిన విధంగా కదుపుతూ సహాయపడండి.



ఉత్పన్నమయ్యే సమస్యలు


**పిరుదులను ఉపయోగిస్తూ ముందుకు కదలటం**

శిశువు తన పిరుదలపై కూర్చొని వాటిని ముందుకు జరుపుతూ కదులుతుంది. శిశువు తన శరీర బరువుని తన చేతులపై సమతుల్యం చెయ్యటానికి ప్రయత్నిస్తుంది కూడా. (పటంలో చూపినట్లు)



## చేయదగిన పని


క్రింది పటం చూడండి. శిశువుని దోగాడే భంగిమలో ఉంచండి. ఒక పెద్ద టవలుని క్రింద చూపినట్లు శిశువు చుట్టూ పెట్టి పట్టుకోండి. టవలుని ముందుకి, వెనక్కి ప్రక్కలకు కదల్చటం ద్వారా శిశువు కదలికల్ని సృష్టించండి. కొంతకాలానికి శిశువు తన శరీరాన్ని చేతులు, మోకాళ్లపై ఆనించగలిగితే ఆధారాన్ని తగ్గించండి. మోకాళ్లు కూడా ఒకటి తర్వాత మరొకటి ముందుకు కదలేటట్లు సహాయం చెయ్యండి.



సూచన : ఇలాంటి శిశువును నేలమీద కూర్చోడానికి ప్రోత్సహించకండి.

# అంశం 12 శిశువు వస్తువుల్ని (కుర్చీ లాటి వాటిని) పట్టుకుని తన శరీరాన్ని పైకి లేపి నిలబడుతుంది. వయస్సు 9-11 నెలలు

## సాధారణంగా




శిశువులు నిలబడటానికి ప్రయత్నించేటప్పుడు ఏదైనా వస్తువు (కుర్చీలాంటి దాన్ని) పట్టుకుని శరీరాన్ని పైకి లేపుతారు. ఇది పదో నెలలో చెయ్యటం చూస్తాము. ఇది చెయ్యటానికి ముందు శిశువు చక్కగా కూర్చోవటం, ఆస్థానం నుండి అటు ఇటు కదలటం నేర్చుకోవాల్సి ఉంటుంది.

## ప్రాముఖ్యత

ఇలా శిశువు వస్తువుల్ని పట్టుకొని నిలబడటం ఎన్నో కృత్యాలకు ఆధారమవుతుంది. ఇలా చేసేటప్పుడు శిశువు భూమాకర్షణ శక్తిని అదిగమిస్తుంది. ఇందుకు శిశువు కడుపు కండరాలు సరిగా, బలంగా పనిచెయ్యాల్సి ఉంటుంది.

శిశువు నిలబడటానికి అలవాటైతే నడవటానికి ఉత్సాహంచూపిస్తుందన్న మాట.


కూర్చోవటం తర్వాత శిశువు చూపించే భంగిమ ఇదే (నిలబడటం). ఈ నైపుణ్యం సాధించటానికి భూమాకర్షణ శక్తిని అదిగమించగల కండరాల అభివృద్ధి అవసరం. శిశువు తన కళ్లకు పైన ఉన్న వస్తువుల్ని పట్టుకోవటం, ఆకర్షణీయమైన వస్తువుల్ని అందుకోవటం అనే కృత్యాలు శిశువు నిలబడటానికి ప్రోత్సాహకాలుగా ఉన్ముఖీకరణకు కారకాలుగా ఉంటాయి. శిశువు 3 నెలల వయస్సు నుండే నిలబడటానికి ఆధారం కలిగిస్తే బలమైన ప్రతిచర్య చేస్తుంది. అప్పుడే శిశువులో నడవాలనే ప్రతిస్పందనలు బీజం వేసుకుంటుంది.



ఉత్పన్నమయ్యే సమస్యలు


**పైన చెప్పిన విధంగా శిశువు వస్తువుల్ని పట్టుకొని పైకి లేచి నిలబడలేకపోవచ్చు.**

## చేయదగిన పని





- పటంలో చూపినట్లు శిశువుని చిన్న బల్లపై కూర్చోపెట్టండి. పాదాలు నేలను తాకుచుండాలి. మీ చేతులతో శిశువు చేతులు పట్టుకొని 'నిలబడు' అని చెప్తు మీవైపుకు లాగండి. నిలబడేటట్లు చెయ్యండి. అలా చేయటం వల్ల శిశువు తన శరీరాన్ని, బరువును పైకి లేపటం నేర్చుకుంటుంది. శిశువును 'కూర్చో' అని చెప్పి వదిలిపెట్టి బల్ల మీద కూర్చోనేటట్లు చెయ్యండి. ఇలా Stand, sit అంటూ శిశువుకి నిలబడటం నేర్పండి.

- ప్రక్కపటంలో చూపినట్లు శిశువుని ఒక తక్కువ ఎత్తు ఉన్న బల్ల దగ్గర కూర్చోపెట్టండి. ఆ బల్లపై ఆకర్షణీయమైన ఆట వస్తువులు ఉంచండి. అపుడు శిశువు దృష్టిని వాటి మీదకి మార్చండి. పటంలో చూపినట్లు శిశువు శరీరాన్ని పట్టుకుని నిలబడటానికి సహాయం చెయ్యండి.




- క్రింది పటంలో చూపినట్లు తల్లి మడమలపై పిరుదులు ఆనించి కూర్చోవాలి. శిశువును ఒక కాలు తల్లి తొడల మధ్య, రెండో కాలు పక్కగా ఉండేటట్లు కూర్చో పెట్టండి. శిశువు పాదాలు నేలపై ఆనించి ఉంచాలి. ఇపుడు ఒక ఎత్తు తక్కువగా ఉన్న బల్లను శిశువు ముందుంచి దానిపై ఆకర్షణీయమైన ఆటవస్తువులని పెట్టండి. శిశువు నడుము దగ్గర పట్టుకొని శిశువు ఆటవస్తువుల్ని అందుకునేటట్లు ప్రోత్సహించండి. శిశువు విజయవంతంగా ఏం చేసినా మెచ్చుకోండి. ముద్దాడండి. ఈ కృత్యం చాలాసార్లు చెయ్యండి.



మరో విధంగా ప్రత్యేకంగా తయారుచేసిన టేబులుపై ఆటవస్తువులు ఉంచండి. ఆ టేబులుకు ఉన్న కర్రీలను ఒకొక్కటిగా పట్టుకొని శిశువుపైకి లేవటానికి ప్రోత్సాహం కలిగించండి. అందుకు శిశువు తుంటి ఎముక వద్ద పట్టుకొని సహాయం అందించండి.






ఉత్పన్నమయ్యే సమస్యలు


**కండరాలు బిగుసుపోయిన శిశువు ఇలా నిలబడలేదు.**

- ఇలాంటి శిశువు తలను వంచి ఉంచుతుంది. చేతులు, వీపు బిగుసుకుపోయి ఉంటుంది. కటి భాగం మోకాళ్లు కూడా బిగుసుకు పోయి వంకరగా ఉంటాయి.

## చేయదగిన పని

శిశువును ఒక గోడను తాకుతూ నిలబెట్టండి. వీపు నిటారుగా ఉండాలి శిశువుకి ముందు ఒక చిన్న టేబులు పటంలో చూపినట్లు ఛాతి, కడుపు భాగానికి ఆధారం కలిగేటట్లు శిశువు ముందు ఉంచాలి. శిశువు చేతులు స్వేచ్ఛగా ఉండి ఆ టేబులు మీద ఉంచిన బొమ్మలతో ఆడుకోటానికి దోహదం చేయండి.





ఉత్పన్నమయ్యే సమస్యలు


**శిశువు కొన్ని భాగాలు బిగుసుకుపోయి ఉండవచ్చు**

- శిశువు మెడ, తల బాగా బిగుసుకుని నిటారుగా ఉంటాయి. కాళ్లు బిగుసుకుని కాలివేళ్లు క్రిందికి బిగుసుకుపోయి నేలను తాకుతుంటాయి.

## చేయదగిన పని

పైన చెప్పిన శిశువు మోకాళ్లు, కడుపు భాగానికి ఆధారం కల్గించి పట్టుకుని నిలబెట్టండి. పటం చూడండి. తల వెనక్కిపోకుండా, వీపు వెనక్కి వంగకుండా ఆధారం కల్పించండి. పాదాలు నేలపై ఆనించేటట్లు చెయ్యండి.






ఉత్పన్నమయ్యే సమస్యలు

**శిశువు కండరాలు బిగుసుకుపోయి, కాళ్లు (కత్తెరలాగా) ఒక దానిపై మరోటి పెనవేసుకుని ఉంటాయి.**

ఇలాంటి శిశువు ఆధారంతోనే నిలబడుతుంది. కాళ్లు పెనవేసుకుని ఉంటాయి. చేతులు మోచేతుల వద్ద, ముంజేయి వద్ద వంకరతిరిగి ఛాతికి దగ్గరకు వచ్చి ఉంటాయి.


## చేయదగిన పని

క్రింది పటాన్ని చూడండి. ఒక కాలు పొడుగ్గా, రెండోది వంచి పెట్టుకుని శిశువుని పటంలో చూపినట్లు కూర్చోపెట్టండి. శిశువు కాళ్లు నేలపై ఉండాలి. శిశువు ముందు తగిన ఎత్తుగల బల్లను ఉంచి దానిపై ఆకర్షణీయమైన బొమ్మలు ఉంచండి. శిశువు నడుందగ్గర రెండు చేతుల్తో పట్టుకొని దాన్ని నిలబడి బొమ్మల్ని అందుకోమని ప్రోత్సహించండి. విజయవంతంగా బొమ్మల్ని అందుకున్న ప్రతిసారి శిశువు మెచ్చుకోండి.



ఉత్పన్నమయ్యే సమస్యలు


**నిలబడలేక పడిపోయేలా ఉండే శిశువు**




కొందరు శిశువులు కాళ్లు దూరం ఉంచి అస్థిరంగా నిలబడతారు అదికూడా ఆధారం కల్పిస్తేనే. చేతులు నిస్తేజంగా క్రిందికి వేలాడుతుంటాయి. పటంలో చూడండి.

## చేయదగిన పని

క్రింది పటం చూడండి. మీరు కుర్చీలో కూర్చొని శిశువుని మీ కాళ్ల మధ్య నిలబెట్టండి. కాళ్లకు, మోకాళ్లకు ఆధారం కల్పించండి. దాని తలను నిటారుగా పెట్టి ముందుకు చూడమని ప్రోత్సహించండి. ఇందుకోసం కొన్ని బొమ్మల్ని దాని కళ్ల ముందు ఉంచవచ్చు. ఇపుడు శిశువును వీపుపై మృదువుగా తట్టటం ద్వారా అది చురుకుగా ఉండేటట్లు చెయ్యండి.




క్రింది పటం చూడండి. శిశువుని గోడకు ఆన్చి నిలబెట్టండి. కాళ్లు నేలపై స్థిరంగా ఉండేటట్లు చూడండి. కాళ్లు నిలువుగా ఉంచండి. భుజం దగ్గర శిశువుని పట్టుకొని దాని రెండు చేతులు శరీరానికి దగ్గరగా ఉండేట్లు పట్టుకోండి.



# అంశం 13 శిశువు బెంచిలాంటి వస్తువును పట్టుకుని నిలబడి, పక్కలకు నడుస్తుంది. వయస్సు 10-12 నెలలు

## సాధారణంగా



శిశువు కుర్చీలాంటి వస్తువును పట్టుకుని నిలబడి ప్రక్కలకు నడుస్తుంది. అలా నడుస్తూ కొంత విశ్వాసం, ధైర్యం ఏర్పడగానే శిశువు పట్టుకున్న వస్తువును కొన్ని సెకండ్లు వదిలేస్తుంది.


శిశువు నడవటం అనేది శరీర అవయవాలు సమన్వయాన్ని తెలుపుతుంది. ఇలాగే శిశువు చాలా కృత్యాలు చెయ్యటంలో ముందు కొంత ఆధారం తీసుకుని తర్వాత స్వతంత్రంగా ఆధారం లేకుండా చేయగలుగుతుంది.

శిశువు వస్తువుల ఆధారంగా ప్రక్కలకు నడుస్తూ అందుబాటులోని వస్తువుల్ని అందుకోటానికి ప్రయత్నిస్తుంది.

## ప్రాముఖ్యత

శిశువు నేలపై కదలటానికి కావలసిన బలం, అవయవాల సమన్వయం, స్థిరత్వం పొందిన తర్వాత వస్తువుల ఆధారంగా నిలబడి ఇంతకు ముందు వారికి కనబడిని, అందుబాటులోలేని వాటిని అన్వేషించటం చేస్తుంది. వస్తువుల్ని పట్టుకొని నిలబడినపుడు శిశువుకి ఛాతి, కాళ్ల కండరాలకు ఎక్కువ బలం, నియంత్రణ ఏర్పడుతుంది. దాని వల్ల శిశువు నిలబడి ఉండకుండా ప్రక్కలకు అడుగులు వేస్తూ నడుస్తుంది. ప్రక్కకి అడుగులు వేసే సమయంలో బరువును మార్చగలగటం నేర్చుకుంటుంది. ఈ నైపుణ్యం శిశువు తర్వాత ముందుకు నడిచేసమయంలో బాగా ఉపయోగపడుతుంది.

శిశువు ఇలా వస్తువుల్ని పట్టుకుని నడవటం నిజమైన నడకకు కావలసిన నైపుణ్యం. నిటారుగా నిలబడి పరిసరాలను చూడటానికి అవకాశాన్ని ఈ నైపుణ్యం సహాయపడుతుంది. ఇలా చేయటం వల్ల శిశువు ఇతరుల సహాయం లేకుండా తనకిష్టం వచ్చిన చోటికి వెళ్లగలుగుతుంది. వస్తువుల్ని తాకుతూ నడవటం వల్ల వాటి ఉపరితలం లక్షణాలు బాగా తెలుస్తుంది. తన చుట్టూ ఉన్న పరిసరాలు గురించి తెలుసుకుంటుంది.




ఉత్పన్నమయ్యే సమస్య

**శిశువు వస్తువుల్ని పట్టుకుని పైకి నిలబడి నడవలేక పోతుండవచ్చు.**

## చేయదగిన పని

- క్రింది పటం చూడండి. ఒక ఆధారాన్ని పట్టుకుని నిలబడేటట్లు శిశువుని నిలబెట్టండి. దానికి కొంచెం దూరంలో ఒక చిన్న టేబుల్‌పై ఆకర్షణీయమైన బొమ్మలు పెట్టండి. ఇప్పుడు శిశువు ప్రక్కకు అడుగులు వేసి ఆ బొమ్మల్ని అందుకునేటట్లు సహాయం చెయ్యండి. ఈ కృత్యం శిశువు కుడివైపు, ఎడమవైపు చేసేటట్లు ప్రోత్సహించండి. క్రమ క్రమంగా దూరాన్ని పెంచి శిశువు ఎక్కు అడుగులు వేసేటట్లు చెయ్యండి.



- క్రింది పటం చూడండి. ఒక కర్ర తీసుకుని శిశువు, మీరు దాన్ని పట్టుకొని ప్రక్కలకు అడుగులు వేసేటట్టు నేర్పించండి. ఈ కృత్యం ద్వారా శిశువు అడుగుల్ని ప్రక్కలకు వెయ్యటం అలవాటు అవుతుంది.



శిశువుకి దృష్టిలోపం ఉంటే నడవటం కొంత ఆలస్యం అవుతుండవచ్చు. దీనికి కారణం ఆ శిశువు నిలబడటానికి భయపడుతుందంతే. అలాంటి శిశువు నిలబడటాని కంటే సుమారు 18 నెలల వరకు నేలపైనే ఉండటానికి ఇష్టపడ్తుంది. నిలబడటానికి ఇష్టం ప్రదర్శించితే, దానికి ప్రోత్సాహం అందించండి. అది నిలబడటానికి, నడవటానికి శబ్ధం చేసే ఆటవస్తువుల్ని వాడండి. వాటిని శిశువుకి కొంత దూరంలో ఉంచండి. ఇలాంటి శిశువులు కాళ్లు దూరంగా ఉంచటం సహజమే. ఎందుకంటే వారికి నిలబడటానికి కావలసిన నమ్మకం, ధైర్యం చాలినంత ఉండదు. నడవటం నేర్చుకున్న, నేర్పిన తర్వాత వారికి నమ్మకం, ధైర్యం కలుగుతుంది.

# అంశం 14 స్వతంత్రంగా ఇతరుల సహాయం లేకుండా శిశువు నిలబడుతుంది. వయస్సు 11-13 నెలలు.


## సాధారణంగా

రెండు కాళ్ల మీద నిలబడటం మానవులు మాత్రమే నేర్చుకునే నైపుణ్యం, పెద్దల, వస్తువుల ఆధారంతో నడిచే సమయంలో శిశువు ఆధారం లేకుండా తాను నిలబడగలదని తెలుసుకొంటుంది. మొదట్లో కొన్ని సెకండ్లు నిలబడగలిగి క్రమంగా కాళ్లును వేర్వేరు విధాలుగా ఉపయోగిస్తూ ఎక్కువ సమయం నిలబడగలుగుతుంది.



మొదట్లో శిశువు తన పెద్దల రక్షణ కల్పించే ఆధారంతో నిలబడుతుంది. అలాగే మొదట్లో శిశువు కాళ్లు ఎడంగా ఉండి బాణం ఆకారంలో ఉంటాయి. శరీరం స్థిరంగా ఉండాలని శిశువు ఇలా చేస్తుంది. నడుము, మోకాళ్లు కూడా వంగి ఉంటాయి. పొట్ట ముందుకు వచ్చి ఉంటుంది. వీపు క్రింది భాగం వంకరగా ఉంటుంది.

## ప్రాముఖ్యత



భూమ్యాకర్షణ శక్తిని ఎదిరించే బలం వెన్నుముక, కాళ్లలో అభివృద్ధి చెందితే శిశువుకి నమ్మకం, ధైర్యం కలుగుతుంది. స్వతంత్రంగా శిశువు నిలబడితే తన చుట్టు ఉన్న పరిసరాలను చేతులతో ప్రతిస్పందించటానికి చాలా అవకాశాలు దొరుకుతాయి. అలాగే శరీర బరువును శిశువు తన కాళ్లపై ఆనించటానికి ప్రయత్నించి నేర్చుకుంటుంది. దానివల్ల తర్వాత కాలంలో శిశువు స్వతంత్రంగా నడవటానికి సహాయపడుతుంది.


### చేయదగిన పని




- శిశువుని పట్టుకుని నిలబెట్టండి. ప్రక్కనున్న పటం చూడండి. ఒక బొమ్మను చూపి దాన్ని శిశువు రెండు చేతులతో అందుకొనేటట్లు చెయ్యండి. లేదా ఒక్కో చేత్తో ఒక్కో బొమ్మ పట్టుకునేటట్లు చెయ్యండి. ఇలా శిశువుతో ఆడుకొనండి. అవసరమైతే తగిన ఆధారం కల్పించండి. క్రమంగా ఆధారం ఇవ్వటం మానెయ్యండి. ఇలా ఆడుతున్నపుడు శిశువుతో మాట్లాడుతూ ఉండండి. అప్పుడే శిశువు ఎలాంటి ఆధారం లేకుండానే తాను నిలబడుతున్నాననే విషయం తెలియకుండా ఉంటుంది.

- క్రింద ఉన్న మొదటి పటం చూడండి. శిశువును మీ ఒళ్లో కూర్చోపెట్టండి. దాని ముందు ఉంచిన బొమ్మల్ని అందుకోవటానికి ఒక్కసారిగా ఎగిరేటట్టు ఆడించండి. ఇలా చెయ్యటం వల్ల శిశువు కండరాల బలం పెరిగి నిలబడటానికి దోహదం కలుగుతుంది. అవసరమైతే నిలబడే సమయంలో శిశువుకి ఆధారం కల్పించండి. (రెండవ పటంలో చూపినట్లు).






- క్రింది పటం చూడండి. శిశువుని కాళ్లు ఎడంగా ఉంచి నిలబెట్టండి. అది అందుకునేంత దూరంలో ఒక చిన్న టేబులుపై ఆటబొమ్మలు పెట్టండి. అపుడు శిశువు భుజాలు ముందుకు వంచి మోచేతిని చాచి బొమ్మల్ని అందుకోవటానికి ప్రయత్నిస్తుంది. అలా చెయ్యటం వల్ల శిశువు స్వతంత్రంగా శరీరాన్ని సమతుల్యం చెయ్యటానికి వీలు కలుగుతుంది.





- ప్రక్క ఉన్న పటం చూడండి. శిశువుని ఒక చిన్న టేబుల్ ముందు నిలబెట్టండి. దాని వెనుక మీరు మోకాళ్లపై కూర్చుని కావలసిన ఆధారం కల్పించండి. శిశువు తన చేతులతో బొమ్మలతో ఆడుకోవటానికి ప్రోత్సహించండి. క్రమంగా మీ ఆధారాన్ని తగ్గించి తర్వాత పూర్తిగా తొలగించండి.

ఉత్పన్నమయ్యే సమస్య
**బిగుసుకుపోయిన కండరాలున్న శిశువు**



కొందరు శిశువులు శరీర కండరాలు బిగుసుకుపోయి ఉండే అవకాశం ఉంది ఇలాంటి శిశువు నిలబడే సమయంలో మెడ, శరీర మధ్య భాగం, చేతులు, కాళ్లు కండరాలు బిగుసుకునిపోయి పటంలో ఉన్నట్లు ఉంటుంది.

## చేయదగిన పని

- మీరు ఒక చిన్న బల్లపై కూర్చోండి. క్రింది పటం చూడండి. శిశువును మీ కాళ్ల మధ్య నిలబెట్టండి. మీ మోకాళ్లతో శిశువును పట్టుకోండి. చేతులతో దాని నడుం దగ్గర పట్టుకోండి. ఇలాంటి స్థితిలో శిశువు చేతులు స్వేచ్ఛగా ఉండి బొమ్మలు పట్టుకోవటం లాంటి పనులు చెయ్యటానికి వీలుంటుంది.




- క్రింది పటం చూడండి. మీరు నేలపై కూర్చోండి. శిశువుని పటంలో చూపినట్లు పట్టుకుని నిలబెట్టండి. మీ శరీరంపై శిశువుని ఆనించి దాని తల, వీపుకు ఆధారం కల్పించండి. ఇలా చేయటం వల్ల వీపు వంకరగా ఉండటాన్ని పోగొట్టవచ్చు.



ఉత్పన్నమయ్యే సమస్యలు


**కాలిమునివేళ్లపై నిలబడటం**

కొందరు శిశువులు కాలివేళ్లపై నిలబడతారు కండరాలు బిగుసుకుపోయిన శిశువులు కాలివేళ్లపై నిలబడతారు. అలాంటి పాపల పాదాలు బొర్లగిలి ఉంటాయి. మోకాళ్లు కూడా బిగుసుకుపోయి నిటారుగా ఉండి వారికి వంగటం కష్టమవుతుంది.




## చేయదగిన పని

ఇలాంటి శిశువుకి ప్రత్యేకమైన బల్ల కావాలి. క్రింది పటంలో చూపినట్లు ఏటవాలుగా ఉన్న బల్లపై శిశువును నిలబెట్టండి. దీని వల్ల కండరాలు వదులవుతాయి. బల్ల ఉపరితలంపై ఒక బంతిని ఉంచి దాన్ని తీయమని శిశువుకి చెప్పండి. అలాగే దాన్ని తన కాలితో తన్నమనండి. ఇలా క్రమంగా చెయ్యటం వల్ల ఈ సమస్య తీరుతుంది.



ఉత్పన్నమయ్యే సమస్యలు

**నిలబడలేక పడిపోయేలా ఉండే శిశువు**



- కొంతమంది శిశువులు అవయవాలు వంకర్లు తిరిగి అసహజంగా నడుస్తారు. వీరిని Floppy Children అంటారు. ఇలాంటి శిశువు కాళ్లు ఎడంగా పెడ్తుంది. చేతులు వదులుగా వేలాడుతున్నట్లు ఉంటాయి. తలకూడా ముందుకో వెనక్కో వాలిపోయి ఉంటుంది.

## చేయదగిన పని

క్రింది పటం చూడండి. మీ తొడలు, మోకాళ్ల మధ్య శిశువుని నిలబెట్టండి. శిశువు మోకాళ్లు, మొండెం వద్ద ఆధారం కల్పించండి. శిశువు ముందు బల్లపై మంచి బొమ్మలు పెట్టి తల నిటారుగా ఉండేటట్లు ప్రోత్సహించండి. తల అలా ఉండటానికి ఏదైనా కృత్యం కూడా చేయించవచ్చు. ఈ సమయంలో శిశువు వీపుపై మృదువుగా తట్టండి. శిశువు చురుకుగా ఉండటానికి ఇది దోహదం చేస్తుంది. శిశువుని 'షబాష్, వెరిగుడ్' అంటూ ఉత్సాహపరచండి, అభినందించండి.




ఉత్పన్నమయ్యే సమస్యలు


**కొందరు శిశువులు మోకాళ్ల లోపలివైపుకి వంగిపోయి ఉండి నిలబడతారు.**




వీరిని హైపోటోనిక్ శిశువులంటారు. మోకాళ్లలోని కండరాల బలహీనత ఈ పరిస్థితికి కారణం. అందువల్ల కండరాల వల్ల కాకుండా ఎముకల వల్ల మోకాళ్లని ఒక స్థితిలో ఆపుతారు.


## చేయదగిన పని

- శిశువు సరిగా నిలబడాలంటే మోకాలు చుట్టూ ఉన్న కండరాలు బలపడాలి. దీని కోసం కూర్చోటం వెంటనే నిలబడటం చెయ్యండి. క్రింది పటాలు చూడండి. ముందుగా శిశువుని చిన్న పీటమీద కూర్చో పెట్టండి. తర్వాత అది చూస్తుండగా రంగుబొమ్మలు ఎత్తుగా టేబులుపై పెట్టి తీసుకోమని చెప్పండి. అపుడు శిశువు నిలబడి బొమ్మతీసుకునేటట్లు ప్రోత్సహించండి.






- క్రింద పటంలో చూపినట్లు ఒక ప్రత్యేక కుర్చీకావాలి. శిశువుని నిలబెట్టి ఆ కుర్చీని ముందుకు తొయ్యమనండి. ఆ సమయంలో మోకాళ్లు లోపలివైపు వంగిపోకుండా ఆధారం కల్పించండి.



- శిశువును ఒక చిన్న బల్లపై కూర్చోపెట్టండి. క్రింది పటంలో చూపినట్లు శిశువు చేతుల్ని మీ భుజాలపై ఉంచి కూర్చోటం, నిలబడటం చేయించండి. శిశువు నిల్చున్నపుడు మోకాళ్లు లోపలికి వంగకుండా ఆధారం కల్పించండి.



# అంశం 15 శిశువు స్వతంత్రంగా నడుస్తుంది. వయస్సు 13-15 నెలలు.

## సాధారణంగా



శిశువులు వస్తువుల్ని పట్టుకుని నిలబడటం నేర్చుకున్నాక కదలడం చేస్తారు. కానీ స్వతంత్రంగా నడవటానికి శరీరాన్ని సమతుల్యంగా ఉంచటం, దూరాన్ని మదింపు చెయ్యటం తెలుసుకోవాల్సి ఉంటుంది. వారు మొట్టమొదట నడిచే సమయంలో చేతులు ఊపటం ఉండదు. కాళ్లను దూరంగా ఉంచుతారు. శరీరాన్ని సురక్షితమైన భంగిమలో ఉంచుతారు. మొట్టమొదట నడిచేటపుడు కాళ్లు వీలైనంత దూరంగా ఉంచుతారు. సరైన ఆధారం కోసం ఇలా చేస్తారు. కాలివేళ్లు ముందువైపుకి తిరిగి వుంటాయి.

మోకాళ్లు కొద్దిగా వంగి ఉంటాయి. చేతులు వెలుపలగా ఉండి శరీరాన్ని సమతుల్యంగా ఉంచేటట్లు ఉంటాయి. అపుడు పాదాలు తడబడుతూ కదులుతాయి. అపుడప్పుడు శిశువు అదుపుతప్పి క్రింద పడుతుంది. కొందరు శిశువులు పక్కవైపుకి నడుస్తారు.

మొదట్లో శిశువు నడిచేసమయంలో కొద్దిగా ముందుకు వంగి ఉంటుంది. క్రింద పడిపోకుండా ఉండటానికి ఒకసారి ఒకపాదాన్నే ముందుకు జరుపుతుంది. కొంతకాలం తర్వాత శిశువు వేగంగా నడుస్తూ గోడ, ఇతర వస్తువులకు ఢీకొని క్రిందపడుతుంది. ఈ విధంగా శిశువు నడవటానికి ముందే పరిగెడుతుందని చెప్పవచ్చు. దీనికి మరోకారణం ఏమంటే నిదానంగా నడవటానికి సమతుల్యాన్ని ఎక్కువ శ్రద్ధతో పాటించాల్సి ఉంటుంది.

## ప్రాముఖ్యత

స్వతంత్రంగా నడవటం వల్ల శిశువు ఆత్మ విశ్వాసం, నమ్మకం, ధైర్యం పెరుగుతుంది. శిశువుల అభివృద్ధి మైలురాళ్లలో ఇది ముఖ్యమైనది. శిశువు తన చుట్టూ ఉన్న పరిసరాల్ని అన్వేషించటానికి ఈ నైపుణ్యం బాగా ఉపయోగపడ్తుంది. పరిగెత్తటానికి, ఎగరటానికి, గెంతటానికి స్వతంత్రంగా నడవటం నాంది లాంటిది.

ఉత్పన్నమయ్యే సమస్యలు


## స్వతంత్రంగా నడవలేకపోవటం



### చేయదగిన పని

- ప్రక్కన ఉన్న పటం చూడండి. మీరు మోకాళ్లపై నిలబడి శిశువును మీముందు నిలబెట్టుకోండి. కటిభాగం దగ్గర ఆధారం కల్పించండి. ఇపుడు శిశువును మెల్లగా ముందుకు తోసి ఒక అడుగు ముందుకు వేసేటట్లు చెయ్యండి.

- క్రింది పటం చూడండి. శిశువుని నిలబెట్టండి. నడుం దగ్గర పట్టుకోండి. ఇపుడు దాన్ని మృదువుగా ముందుకు తొయ్యండి. పాదాల్ని ముందుకు జరపకపోతే మీరు మీ చేతులతో పాదాన్ని పట్టుకుని ముందుకి జరపండి. అడుగు వేసేటట్లు చెయ్యండి. అలాగే రెండోపాదంతో రెండో అడుగు వేయించండి. ఇలా శరీర భారాన్ని ఒక పాదం పైనుండి మరోదానిపై మార్పిస్తూ శిశువు నడిచేటట్లు సహాయం అందించండి.



- మూడు చక్రాల బండిని ఉపయోగించి క్రింద పటంలో చూపినట్లు శిశువుకి సహాయం అందించండి. శిశువు ఎత్తైన వస్తువుల్ని పట్టుకుని నిలబడటం మొదలు పెట్టగానే మూడు చక్రాల బండితో శిశువును నడిపించే ప్రయత్నం చెయ్యండి. తల, మొండెం నిటారుగా ఉండేటట్లు చూడండి. మూడు చక్రాల బండి అందుబాటులో లేకపోతే ఒకకట్టెను మీరు, శిశువు పట్టుకునేటట్లు చేసి (క్రింది పటం చూడండి) శిశువును నడిపించండి.





### ఉత్పన్నమయ్యే సమస్య


**కొందరు శిశువులు కాలివేళ్లపై నడుస్తారు.**

ఇలా కాలివేళ్లపై నడిచే శిశువుల వెనుకవైపు ఉన్న కండరాల్లో లోపం/వ్యాధి ఉంటుంది. ముఖ్యంగా కాలిలోని కండరాలు బలము, సమన్వయలోపంకి గురి అయివుంటాయి.



### చేయదగిన పని


ఇలాంటి శిశువుకు ఏటవాలుగా ఉన్న బల్లను ఉపయోగించాలి. శిశువును క్రిందచూపిన విధంగా బల్లపై నిలబెట్టండి. అవసరమయిన ఆధారం కల్పించి శిశువును ముందుకు నడిపించండి. అలాగే బల్లపై ఉన్న బొమ్మలు అందుకోమని ప్రోత్సహించండి. ఆ బొమ్మని ముందుకు విసరమని కూడా ప్రోత్సహించండి.



## అంశం 16 శిశువు ఒంటికాలిపై నిలబడుతుంది
### వయస్సు 14-16 నెలలు

### సాధారణంగా

ఒంటికాలిపై శరీర బరువును ఆనించి నిలబడటం ఎవరికైనా కష్టమైన పనే. శిశువు శరీరంలో పైభాగం బరువుగా ఉండి క్రింది భాగం తేలికగా ఉంటుంది. కాబట్టి శిశువు తన రెండుకాళ్లపై సమతుల్యం సాధించటానికి కొంత సమయం పడ్తుంది. అందుకే ఒంటికాలిపై నిలబడటం నేర్చుకోవాల్సిన నైపుణ్యం. శిశువు ఎగరడానికి, గెంతటానికి, మెట్లు ఎక్కేసమయంలో ఈ నైపుణ్యం ఉపయోగపడుతుంది.



### ప్రాముఖ్యత

శిశువు తర్వాత తను చెయ్యబోయె సమతుల్య ప్రక్రియలకు ఇది నాందిలాంటిది. శిశువు కూర్చున్నపుడు, నిలబడినపుడు మొ॥ అభివృద్ధి దశలలో తన శరీరాన్ని సమతుల్యం ఎంత బాగా చెయ్యగలిగిందో అంతే బాగా ఒంటి కాలిమీద కూడా నిలబడగలదు. శిశువు దీన్ని చాలా విధాలుగా చేస్తుంది. శిశువు కదులుతున్నప్పుడు, తన ఆధారం కదులుతున్నపుడు, ఏదైనా వస్తువును అందుకోనేటప్పుడు మొ॥

ఉత్పన్నమయ్యే సమస్య


**కొందరు శిశువులు ఒక కాలిపై నిలబడిలేరు.**




### చేయదగిన పని

- ప్రక్క పటం చూడండి. శిశువుని కుర్చీ దగ్గర నిబెట్టండి. అది చూసేట్టట్లు ఒక మంచి ఆటబొమ్మను కుర్చీపై భాగంలో ఉంచండి. వ్రేలాడదీయండి. శిశువు దాన్ని అందుకోటానికి దానికి తెలియకుండానే ఒక కాలు పైకి లేపుతుంది. ఒంటి కాలిపై నిలబడుతుంది. కుర్చీని కొద్దిగా కదపండి. అపుడు శిశువు ఒంటికాలిపై నిలబడుతుంది. కుర్చీని కొద్దిగా కదపండి. అపుడు శిశువు ఒంటికాలిపై నిలబడటానికి ప్రయత్నిస్తుంది.

శిశువు రెండు చేతులు పట్టుకుని ఒక కాలును పైకిత్తేటట్లు సహాయం చెయ్యండి. కొంత అభ్యాసం అయిన తర్వాత మీ ఆధారం తీసేయండి. అలాగే పెన్సిల్ ఉపయోగించి (పటంలో చూపినట్లు) ఆధారం కల్పించండి.






శిశువు బంతిని తన్నేటట్లు చెయ్యండి. అపుడు కూడా ఒంటికాలితో నిలబడటం అలవాటవుతుంది. అలాగే శిశువు నేలపైనున్న ఒక దారాన్ని డాటేటట్లు చెయ్యండి.




క్రింది పటం చూడండి. ఒక నిచ్చెనను నేలపై ఉంచి శిశువును ఆ కట్టెలను దాటి వెళ్లేటట్లు సహాయం చెయ్యండి.



శిశువు ఎన్ని సెకండ్లు ఒంటికాలితో నిలబడుతుందో లెక్కించండి. అభినందించండి. ఆ కాలాన్ని ఎక్కువ చేయించే ప్రయత్నం చెయ్యండి.

# అంశం 17 శిశువు పెద్దల సహాయంతో లేక మెట్లపక్కనున్న అడ్డుకొయ్యల్ని పట్టుకుని మెట్లపై నడుస్తుంది. వయస్సు 16-18 నెలలు.

## సాధారణంగా



శిశువు ముందుగా చేతులు కాళ్లు ఉపయోగించి మెట్లు ఎక్కటానికి ప్రయత్నిస్తుంది. తర్వాత మెట్లపై నిలబడి మెట్లు ఎక్కే సామర్థ్యాన్ని పొందుతుంది. నిలబడటానికి ముందు నేలపై దోగాడినట్లే శిశువు మెట్లపై దోగాడటం విజయవంతంగా చేసిన తర్వాత నిలబడి మెట్లెక్కటానికి ప్రయత్నిస్తుంది. నడవటం ప్రారంభించిన తర్వాత శిశువులు మెట్లపై నడిచి పైకి వెళ్లటానికి ప్రయత్నిస్తారు. దీనికి పెద్దల ఆధారం తీసుకుంటారు. మొదట్లో పైకి పెట్టిన పాదం ప్రక్కనే రెండోపాదం పెట్టి తర్వాత పైమెట్టుపై ఒక పాదాన్ని పెడ్తారు. క్రమంగా ఒక పాదం ఒక మెట్టు మీద పెట్టి రెండోపాదాన్ని రెండో మెట్టు మీద పెడ్తూ పైకి ఎక్కుతారు.

## ప్రాముఖ్యత

మెట్లు ఎక్కటం వల్ల కాలి కండరాలు బలపడతాయి. పైన, క్రింద అనే భావన కలుగుతుంది. పైకి వెళ్లేసమయంలో సమతుల్యాన్ని సాధిస్తారు. అలాగే ఎత్తు, లోతు అనే భావన కలుగుతుంది.

ఉత్పన్నమయ్యే సమస్య

**పెద్దలు ఆధారం కల్పించినా కొందరు శిశువులు మెట్లపైకి ఎక్కలేరు.**

## చేయదగిన పని



- శిశువును ఒక మెట్టుపై నిలబెట్టండి. దాని నడుము దగ్గర పట్టుకొని ఒక కాలునిపై మెట్టుపై ఉంచండి. అపుడు శిశువు తన శరీరాన్ని పైకి లేపేటట్లు సహాయం చెయ్యండి. తర్వాత దాని రెండో పాదాన్ని లేపి మొదటి దాని పక్కన పెట్టండి. నిటారుగా నిలబడేటట్లు చెయ్యండి. ఇలా పైకి వెళ్లడం నేర్పించి క్రమంగా శిశువు మెట్లపైకి వెళ్లే సామర్థ్యాన్ని కల్గించండి.

శిశువు చూపుడు వేలును పట్టుకోండి. శిశువు రెండో చెయ్యి పట్టుకొమ్మని చెప్పండి. ఆ భంగిమలో శిశువు మెట్లపైకి ఎక్కేటట్లు చెయ్యండి. క్రమంగా శిశువు వేలు పట్టుకోవటం మానెయ్యండి.

శిశువు విశ్వాసం పెరిగేకొద్దీ సహాయం చెయ్యటం మానండి.

శిశువు భయపడేటట్లయితే ముందు ఒకటి రెండు మెట్లపైకి వెళ్లడమే అభ్యసన చేయించండి. క్రమంగా ఎక్కువ మెట్లు ఎక్కడం నేర్పించండి.



# అంశం 18 శిశువు మెట్లపక్క ఉన్న అడ్డుకొయ్యల్ని ఆధారంగా చేసుకుని మెట్లు దిగుతుంది వయస్సు 18-20 నెలలు

## సాధారణంగా



శిశువు మెట్లు ఎక్కడం నేర్చుకున్న తర్వాత మెట్లు దిగటం నేర్చుకుంటుంది. కొందరు పిల్లలు కాళ్లు చేతులతో వెనక్కిపాకటం నేర్చుకుంటారు. అలాంటి శిశువులు అదే పద్ధతిలో మెట్లు దిగటం చెయ్యగలరు. తర్వాత మెట్లపై నిటారుగా నిలబడి దిగటం చేస్తారు. దిగేటపుడు కూడా శిశువు ముందు ఒకపాదాన్ని ఒక మెట్టుపై దించి రెండో పాదాన్ని అదే మెట్టుపై పెడతారు. కొంత అభ్యసనం జరిగాక ఒక పాదం ఒక మెట్టుపైన, రెండో పాదం తర్వాత ఉన్న క్రింది మెట్టుపై పెడతారు. ఇలా మెట్లపై సరిగా దిగటం నేర్చుకుంటారు.


## ప్రాముఖ్యత

మెట్లపై క్రిందికి దిగటం వల్ల శిశువు తన భారాన్ని ఒక కాలుపై నుండి రెండో కాలుపైకి మార్చటం నేర్చుకుంటుంది. లోతు అనే భావన కలుగుతుంది. మెట్లు దిగేటపుడు సమతుల్యం మెరుగుపడుతుంది.

ఉత్పన్నమయ్యే సమస్య

**పెద్దల సహాయం ఉన్నా శిశువు మెట్లు దిగలేకపోవచ్చు.**


## చేయదగిన పని



శిశువుని ఒక పైమెట్టుపై నిలబెట్టండి. ప్రక్కనున్న పటం చూడండి. నడుం దగ్గర పట్టుకుని శిశువు ఒక పాదాన్ని క్రింది మెట్టుపై పెట్టేటట్లు చెయ్యండి. తర్వాత రెండోపాదాన్ని అదే మెట్టు మీదకి పెట్టేటట్లు చెయ్యండి. కొన్ని రోజులు ఇలా చేశాక శిశువు వేలుని పట్టుకుని మెట్లపై క్రిందికి వచ్చేటట్లు సహాయం చెయ్యండి. చివరగా ఎలాంటి ఆధారం కల్పించకుండా శిశువు మెట్లు దిగటానికి ప్రోత్సహించండి.

శిశువుకి విశ్వాసం పెరిగేకొద్దీ సహాయం చెయ్యటం మానేయండి.


మెట్లు దిగటానికి శిశువు భయపడుతున్నట్లయితే క్రింద ఉన్న రెండు, మూడు మెట్లను దిగటం నేర్పించండి. తర్వాత పైమెట్లను దిగటం నేర్పటం సులభమవుతుంది.



# అంశం 19 శిశువు కొద్దిసేపు కాలి వేళ్లపై నిలబడుతుంది.

## వయస్సు 22-24 నెలలు

### సాధారణంగా




శిశువు తన శరీర బరువుని సమతుల్యం చెయ్యటం వేర్వేరు దశల్లో నేర్చుకుంటారు మొదట్లో శిశువు రక్షణ కోరుకుంటుంది. ఎందుకంటే భూమ్యాకర్షణ శక్తి తనను క్రిందపడేస్తుందేమోనని భయపడుతుంది. ఆ భయం పోయిన తరువాత, నిలబడి నడవటం నేర్చుకొన్నాక మరికొన్ని నైపుణ్యాల్ని అభివృద్ధి చెయ్యటానికి శ్రద్ధ చూపి వేర్వేరు భంగిమల్లో ప్రయోగాలు చేస్తుంది. ఎత్తుగా ఉన్న వస్తువు అందుకోటానికి ప్రయత్నం చేసే సమయంలో శిశువులు కాలి వేళ్లపై నిలబడటానికి ప్రయత్నిస్తారు. అలా నిలబడటానికి కావలసిన నమ్మకం, ధైర్యం పొందుతారు. అలా నిలబడటానికి వీలైన సందర్భాల్లో ప్రయత్నించి దాన్లో పరిపక్వత సాధిస్తారు.

### ప్రాముఖ్యత

శిశువులు పెరిగినాక ఆటల్లో నేర్పు సంపాదించటానికి ఇప్పుడు కాలివేళ్లపై నిలబడటం నాందిలాంటిది.

ఉత్పన్నమయ్యే సమస్య


**కాలివేళ్లపై నిలబడలేకపోవటం**




### చేయదగిన పని

- శిశువుకి కనబడే విధంగా కొంత ఎత్తులో ఒక ఆకర్షణీయమైన ఆటబొమ్మను బల్లపై పెట్టండి. దాన్ని అందుకునే ప్రయత్నించే సమయంలో కాలివేళ్లపై నిలబడేలా ఆధారం కల్పించండి.


బొమ్మ స్థానాన్ని కొంచెం ఎక్కువ ఎత్తులో మార్చి శిశువుకి ఎక్కువ సవాలు కల్పించండి. మొదట్లో వస్తువును అందుకోటానికి శిశువు ఒక చేయిని ఉపయోగించేటట్లు సహాయం అందించండి.



మరోవిధంగా ప్రక్కన పటంలో మాదిరి చెయ్యండి. మీరు నిలబడి శిశువుని మీ ప్రక్కనే నిలబెట్టండి. మీరు మీ కాలివేళ్లపై నిలుచొని శిశువుని అలాగే నిలబడమని ప్రోత్సహించండి.



క్రింది పటాలు చూడండి. శిశువు పాదం పైభాగం మీద ఏదైనా చిన్న వస్తువు (అగ్గి పెట్టె)ను ఉంచండి. పాదాన్ని రెండో పటంలో చూపినట్లు వస్తువు పాదంపై నుండి జారిపడేటట్లు చెయ్యమనండి.





# అంశం 20 శిశువు నిలుచున్న స్థలంలోనే (రెండు కాళ్లు గాల్లో పెట్టి) దుముకుతుంది. వయస్సు 26-30 నెలలు.

## సాధారణంగా



శిశువులు సంతోషంగా ఉన్నపుడుగానీ, ఆటలాడే మనఃస్థితిలో ఉన్నపుడు దుమకటం చేస్తారు.

## ప్రాముఖ్యత


చిన్న వయసులో నేర్చుకునే దుమకటం, గెంతటం అనే నైపుణ్యాలు శిశువు పెరిగినాక ఆటలు ఆడటానికి బాగా ఉపయోగపడుతాయి. దుమకటం, గెంతటం వల్ల శిశువు శరీర అవయవాలు బలపడతాయి.

- కాలి కండరాలు, వాటి సమన్వయం అభివృద్ధి చెందుతాయి.
- ఇచ్చిన రెండు, మూడు నిర్దేశనాల్ని గుర్తుపెట్టకోవటం అభివృద్ధి చెందుతుంది.
- మనం ఇచ్చే వెనక్కి, ముందుకి, మొ॥ నిర్దేశనాల్ని గుర్తించటం నేర్చుకుంటారు.

ఉత్పన్నమయ్యే సమస్య


**రెండు కాళ్లని గాలిలో ఉంచి గెంతలేకపోవటం.**

## చేయదగిన పని



- సాధారణంగా పెరుగుదలలో ఆలస్యమున్న శిశువులకే ఈ సమస్య ఉంటుంది. అలాంటి వారిని ప్రక్కన చూపిన ఎగిరనిచ్చే సాధనం (trampoline) ఉపయోగించాలి. దానిపై ఎగిరే అభ్యసనం చేయించండి.

- శిశువు చూస్తున్నపుడు మీరు ఒక మెట్టు నుండి క్రింది మెట్టు మీదికి దుమకండి. శిశువును అలాగే దుముకటానికి ప్రోత్సహించండి.




- దుముకటం ఎలాగో ప్రదర్శించండి. శిశువుని అలాగే చెయ్యనివ్వండి. అవసరమైతే పట్టుకోండి. 'దుముకు' అనే నిర్దేశనాన్ని పరిచయం చెయ్యండి. ముందు శిశువు ఒక కాలుని పైకెత్తి రెండోకాలుని పైకెత్తి గెంతటం చేస్తుండవచ్చు. అలా కొన్ని రోజుల చేయించిన తర్వాత రెండు కాళ్లు ఒకేసారి పైకి లేపేటట్లు చెయ్యండి.

- ఈ క్రింది కృత్యం శిశువు మెట్లు దిగటం నేర్చుకున్న తర్వాతనే ప్రయత్నించండి. శిశువు ముందు నిలబడి దాని రెండు చేతులు మీ చేతుల్లోకి తీసుకోండి. మీ మోకాళ్లని వంచి శిశువు కూడా అలా చేసేటట్లు చెప్పండి. తర్వాత శిశువు చేతుల్ని పైకిలేపి మీరు గెంతి చూపండి. శిశువుకి 'దుముకు, గెంతు' అనే సూచన ఇవ్వండి. మీరు గెంతినపుడే శిశువు గెంతేటట్లు ప్రోత్సహించండి. పైన చెప్పిన trampoline ఉపయోగించవచ్చు. మంచం మీద పెట్టిన 2/3 దిండ్లలను కూడా మెట్లలాగా వాడవచ్చు.



- ఇలా పైకి దుమికినపుడు రెండు చేతుల్ని పైకి లేపటం వల్ల కావలసిన బలం ఏర్పడి శిశువు బాగా గెంతటం నేర్చుకుంటుంది.



- పైన చూపిన పటంలోలాగా నేలపై చాక్‌పీసుతో గీతలు గీయండి. గీతలు తాకకుండా వాటిపై నుండి గెంతటం చేయించండి.



- పైన పటంలో లాగా శిశువును ఒక రంగు వృత్తంలో నుండి మరో రంగు వృత్తంలో నుండి దూకమని చెప్పండి. దుమకే ఎత్తును కూడా పెంచుతూ శిశువుకి ప్రోత్సాహం కలిగించండి. దిండ్లు, పుస్తకాలు, వార్తాపత్రికలు వాడవచ్చు.

## అంశం 21

## శిశువు ఎలాంటి ఆధారం లేకుండా మెట్లు ఎక్కుతుంది. ముందు రెండు పాదాలు ఒకే మెట్టుపై ఉంచుతారు. వయస్సు 26-30 నెలలు

### సాధారణంగా



- నేలపై చాక్‌తో గీతలు గీయండి. వాటి మధ్య శిశువు గెంతేలాగా ప్రోత్సహించండి.
- శిశువు మెట్లపై నడిచేటప్పుడు ఒక పాదాన్ని ఒక పై మెట్టుపై ఉంచి రెండోపాదాన్ని అదే మెట్టుపై వుంచుతుంది. తర్వాత ఒక కాలుని పైమెట్టు మీద ఉంచి పైకి వెళుతుంది.
- నేలపై చాక్‌తో గీతలు గీయండి. శిశువును ఆ గీతల మధ్య గెంతమని చెప్పండి. మొదట్లో మెట్టు ప్రక్క ఉన్న అడ్డుకొయ్య (railings) ను ఆధారంగా చేసుకుని మెట్టెక్కుతారు శిశువులు క్రమంగా ఆధారం లేకుండానే మెట్లు ఎక్కుతారు.

### ప్రాముఖ్యత

- చలనంలో రెండువైపుల సమన్వయం మెరుగుపడుతుంది.
- లోతు అనే భావన పెరుగుతుంది.
- కాళ్ళ మధ్య ఉండే తారతమ్యం మెరుగుపడుతుంది.
- భూమ్యాకర్షణ శక్తిని ఎదిరించే కండరాలు బలపడతాయి.

ఉత్పన్నమయ్యే సమస్య

**మెట్ల ప్రక్కనున్న అడ్డుకొయ్యలను పట్టుకోకుండా మెట్లు ఎక్కలేకపోవటం**

## చేయదగిన పని

- శిశువును నడుము దగ్గర పట్టుకుని ముందుకు, వెనకకు ఊపండి. శిశువు తన శరీర బరువును దానికి అనుగుణంగా మార్చుతుంది. దీనివల్ల శిశువు పైమెట్టుపై పాదాన్ని ఎత్తిపెడుతుంది.



- శిశువు టేబులుకి ఉన్న కడ్డీలను రెండు చేతులతో పట్టుకొని నిలబడమనండి. టేబులుపై మంచి ఆటబొమ్మను ఉంచి దాన్ని అందుకోటానికి ఆ కడ్డీపై పాదాన్ని పెట్టమని చెప్పండి.




- శిశువుని నేలపై నిలబెట్టండి. ఒక పాదాన్ని ఒక చిన్న స్టూలుపై పెట్టి ముందున్న ఏదైనా వస్తువుని అందుకోటానికి తన శరీర బరువును ఒక కాలిపై నుండి మరో కాలిపైకి మార్చటం నేర్పండి.



ముందు కావలసిన ఆధారాన్ని కల్పించండి. క్రమంగా స్టూలు సైజు పెంచి అభ్యాసం కలిపించండి.

# అంశం 22 శిశువు రెండు కాళ్లు ఒకేసారి లేపి పైమెట్టు నుండి క్రింది మెట్టుపైకి దుముకుతుంది. వయస్సు 30-36 నెలలు

## సాధారణంగా



గెంతటం, దుమకటం శిశువు అభివృద్ధి మైలు రాళ్లలో ముఖ్యమైనది. శిశువు సంతోషంగా లేక ఆటల సమయంలో ఇలా గెంతుతుంది.

## ప్రాముఖ్యత

గెంతటం శరీర భాగాలను చైతన్యపరుస్తుంది. గాలిలో శరీరాన్ని వరుస క్రమంలో ఉంచే సమాచారం గెంతటం తెలుపుతుంది.

ఆటలలో ఉపయోగపడుతుంది.


భావోద్వేగ ప్రకటనకు అవకాశం లభిస్తుంది.

ఉత్పన్నమయ్యే సమస్య

**రెండు కాళ్ళను గాలిలో లేపి ఒక మెట్టు మీది నుండి క్రింది మెట్టుపైకి దుమకలేకపోవటం**

## చేయదగిన పని

Trampoline అనే సాధనాన్ని (అంశం 20లో చూడండి) ముందుగా ఉపయోగించి ఒకే స్థలంలో గెంతటం నేర్పండి.



క్రింది పటం చూడండి. శిశువు భయపడేటట్లయితే పరుపుపై తలగడలు ఉపయోగించి గెంతటం దుమకటం నేర్పండి.




క్రింది పటం చూడండి. మీరు మూడో మెట్టుపై కూర్చోండి శిశువుని నడుము దగ్గర పట్టుకుని మొదటి మెట్టుపై నుండి క్రిందికి దుమకటం నేర్పించండి. క్రమంగా మీ సహాయం తగ్గించి శిశువు తానే దుముకేటట్లు చెయ్యండి.



# అంశం 23 శిశువు ఎటువంటి ఆధారం లేకుండానే మెట్లపైకి ఎక్కటం, దిగటం చేస్తుంది. వయస్సు 30-36 నెలలు.

## సాధారణంగా




శిశువులు ఆటంకాలు ఉన్నా తమ చుట్టు ఉన్న పర్యావరణాన్ని అన్వేషించటం నేర్చుకుంటారు. శిశువు తన శరీర బరువును సమతుల్యంగా ఉంచి ఒంటికాలి మీద నిలబడగలిగినపుడు ఈ పని చెయ్యగలదు.

## ప్రాముఖ్యత

- నిలబడి ఉన్నపుడు శిశువు శరీరంపై నియంత్రణ అభివృద్ధి చెందుతుంది.
- ఉన్నత స్థాయి చలనము మెరుగవుతుంది.
- మెట్లపైకి వెళ్లే సమయంలో భూమ్యాకర్షణ శక్తిని ఎదిరించే నియంత్రణ, దిగేటపుడు ఇతర నియంత్రణలు మెరుగవుతాయి.

## చేయదగిన పని


- క్రింది పటాలు చూడండి. మొదటి పటంలో ఉన్నట్లు శిశువును ఒక బల్లపైకెక్కి టేబులు మీద ఉన్న వస్తువుల్ని తీసి, బల్లను దిగి వాటిని క్రింద పెట్టడం చేయించండి. అవసరమైతే కొంత సహాయం చెయ్యండి.








తర్వాత ఇంకొంచెం ఎత్తయిన బల్ల లేక మెట్లను ఉపయోగించి అభ్యసనం చేయించండి.

- క్రింది చూపినవి పిల్లల పార్కులో ఉంటాయి వాటిలో ఆడుకునేందుకు శిశువును ప్రోత్సహించండి.










# శిశువును ఎత్తుకొనే విధానం

శిశువు కండరాలు బిగుసుకుపోయి ఉంటే దానిని క్రిందచూపిన విధంగా ఎత్తుకోరాదు. శిశువు ఎక్కువగా వంకరపోయే అపాయం ఉంది.




## చేయదగిన పని

క్రింది చూపిన విధంగా శిశువు అవయవాలను దగ్గరకు చేసి ఎత్తుకోవాలి. అప్పుడు దాని భుజం, తల, నడుము ముందుకు తేబడతాయి.



మరోవిధంగా అలాంటి శిశువును కూర్చోపెట్టి, దాని చంకల క్రింద చేతులు పెట్టి ఎత్తుకోవాలి. అపుడు దాని తల, చేతులు ముందుకు వస్తాయి. అలాగే మోకాళ్లు, నడుము సులభంగా వంగుతాయి. అదే సమయంలో మీ ముంజేతులు శిశువు మోకాళ్లను దూరం చేస్తాయి



# శిశువును ఎత్తుకునివెళ్లే విధానం

## కండరాలు బిగుసుకున్న శిశువును ఎత్తుకువెళ్లే విధానం.

శిశువు కండరాలు బిగుసుకుపోయి ఉంటే ఈ క్రింది 2 విధాలుగా తీసుకువెళ్లకూడదు.





క్రింది విధంగా కూడా శిశువును తీసుకువెళ్ల కూడదు. ఎందుకంటే ఆ భంగిమల్లో శిశువు తనచుట్టు ఉన్న పరిసరాల్ని చూడలేకపోతుంది.





# శిశువును ఎత్తుకుని తీసుకువెళ్లే విధానం

## చేయదగిన పని

### కండరాలు బిగుసుకుపోయిన శిశువును తీసుకు వెళ్లాల్సిన పద్ధతులు

శిశువుకు కావలసినంత ఆధారం కల్పించండి.





శిశువు బొద్దుగా, చాలా బరువుగా ఉంటే దాన్ని ప్రక్కనున్న పటంలో చూపినట్లు ఎత్తుకోవాలి.

శిశువు తలను, శరీరాన్ని సమతుల్యం చెయ్యటం ప్రారంభించగానే భుజం, నడుము దగ్గర ఆధారం కల్పించటం తగ్గించండి.





శిశువు తలను పైకెత్తటానికి ప్రయత్నించటానికి వీలుగా శిశువును పట్టుకోండి.






పైన చూపిన విధంగా శిశువుని పట్టుకోవటం వల్ల మంచి ఫలితం ఉంటుంది.



శిశువుని ఎత్తుకుంటే దాని తల అటు ఇటు చూసే అవకాశం దొరుకుతుంది.
అలాగే దాని చేతులు కదల్చటానికి కూడా వీలవుతుంది.



బాగా బరువుగా ఉన్న శిశువును, ముఖ్యంగా ఆటలాడే సమయంలో ఎత్తుకుంటే బిగుసుకుపోయిన కండరాలు వదులవుతాయి.

అలాగే తల్లిదండ్రులిద్దరితో శిశువు సంభాషించటం, ప్రతిస్పందిచటం చెయ్యగలదు.




శిశువుని ఇంటిలో త్రిప్పేసమయంలో ఎత్తుకోవటం మంచిది. అవసరమైతే ఫిజియోథెరపి డాక్టరుని సంప్రదించితే ఇంకా ఎక్కువ వివరాలు తెలుసుకోవచ్చు.

### చేయదగిన పని

## నిలకడలేని, జారిపోయే శిశువుని సరిగ్గా ఎత్తుకునే విధానం


ఇలాంటి శిశువు మనం ఎత్తుకున్నపుడు ఎక్కువ ఆధారం కావాలనుకుంటుంది. కానీ వీలైనంత తక్కువ ఆధారం ఇవ్వటం చెయ్యండి. అలా చెయ్యటం వల్ల శిశువు శరీరాన్ని సమతుల్యం చెయ్యటం, భూమ్యాకర్షణ శక్తికి వ్యతిరేకంగా పనులుచెయ్యటం నేర్చుకుంటారు. అలాగే ఎత్తుకున్న సమయంలో శారీరకంగా ప్రతిస్పందించటానికి శిశువుకి అవకాశాలు కల్పించండి.

నిలకడలేని జారిపోయే శిశువుని ఎత్తుకుని తిప్పకండి.





ఇలాంటి శిశువు కోసం సంచిలాంటి (పటం చూడండి) పరికరం వాడి మీ వీపుపై ఉంచుకొని తీసుకుని వెళ్లండి.



## శిశువుని ఈ క్రింది విధంగా తీసుకువెళ్లకండి :





## శిశువును ఈ క్రింది విధంగా తీసుకువెళ్లండి :





నిలకడలేని జారిపోయే శిశువుని ఏత్తుకునే సరైన పద్ధతులు

## మెదడుకి పక్షవాతం ఉన్న శిశువులకు ఆటలు, కృత్యాలు కొన్ని క్రింద ఇచ్చాము గమనించండి.

### ఊపటం

ఇలాంటి శిశువుల్ని వేర్వేరు విధాలుగా ఊపాలి. అలా చేస్తే శిశువులో అభివృద్ధి కనబడుతుంది.

**కండరాలు బిగుసుకుపోయిన శిశువును ఊపటం**

ప్రక్కపటంలో చూపినట్లుగా శిశువుని పిర్రలదగ్గర పట్టుకొని ఊపండి. కండరాలు బిగుసుకుపోయిన శిశువుకి దీనివల్ల మంచి ఫలితం ఉంటుంది.



**వేళ్లు, చేతులు, కాళ్లు, మెడ వణికే శిశువును ఊపే విధానం**

ప్రక్కపటంలో చూపినట్లుగా
శిశువును ఊపితే మంచి ఫలితం ఉంటుంది. ఈ విధానం జారిపోయే, నిలకడలేని శిశువుకి (floppy child) కూడా పనికివస్తుంది.





# సున్నితమైన చలనం

# సున్నితమైన చలనం

## పరిచయం

వస్తువును చూడటం, చేరుకోవటం, పట్టుకోవటం దానిని వాడటం మొ॥ సామర్థ్యాల అభివృద్ధి శిశువు జీవితంలో చాలా ముఖ్యమైనది. అపుడే శిశువు తన పర్యావరణంతో ప్రతిస్పందనలు చెయ్యగలుగుతుంది.







పని, ఆట, తన విషయాల్ని చెయ్యటానికి శిశువు చేతుల్ని పనిముట్లుగా ఉపయోగిస్తుంది. చేతి నైపుణ్యాల అభివృద్ధి చేతి ప్రతిస్పందనలు, శరీర భంగిమ, సత్యాన్ని గ్రహించటం, దృష్టి భావనలు మూలాలపై ఆధారపడి ఉంటుంది.

సున్నితమైన చలన నైపుణ్యమంటే కంటి సమన్వయంతో చేతివేళ్లలోని చిన్న కండరాలు ఉపయోగించటం. ఈ నైపుణ్యం శిశువుకి వస్తే శిశువు చిన్న చిన్న వస్తువులైన పెన్సిల్, రంగుబలపాలు, కత్తెర మొ॥ పట్టుకోవటం, వాటిని ఉపయోగించటం చేస్తుంది.

శిశువు ముందుగా కఠినమైన నైపుణ్యాల్ని సాధించి అవి పరిణతి చెంది సున్నితమైన నైపుణ్యాల్ని సాధిస్తుంది. కాబట్టి కఠినమైన నైపుణ్యాలు సాధించటం ఆలస్యమైతే సున్నితమైన నైపుణ్యాలు సాధించటం కష్టమవుతుంది. ఈ నైపుణ్యాలు సాధించటం ప్రారంభమైతే శిశువు పరిసరాలు, పర్యావరణ, ఉద్దీపనలు చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి.

శిశువు మొదట్లో చేసే చలనాలు సంకల్పిత చర్యలు, అంటే చేతితో పట్టుకోవటం మొ॥. ఈ చలనాలకి మెదడు క్రింది భాగం వెన్నుపాముల ప్రభాంతో శిశువు చేస్తుంది. కాలం గడిచేకొద్దీ శిశువు మెదడులోని పైభాగాల నియంత్రణలో సున్నితమైన చలన నైపుణ్యాలు సాధిస్తుంది.

### చేతిని సరిగా ఉపయోగించటానికి కావలసిన కారకాలు :

శిశువు చలనానికి కారణమైనవి దాని 5 జ్ఞానేంద్రియాలు. అవి చేసే ఉద్దీపనలకు శిశువు స్పందించి ఏదో చేస్తూ ఉంటుంది. అందుకు దాన్ని జ్ఞాన-చలన స్థాయిగా చెప్తారు. తర్వాత జ్ఞానేంద్రియాల వల్ల విషయాల్ని గ్రహించే సామర్థ్యాలు అభివృద్ధి చెందుతాయి. (దృష్టి, శరీర అవగాహన, స్పర్శ మొ॥ జ్ఞానాలు)

శిశువులు వస్తువుల్ని పట్టుకుని, దాన్ని అటు ఇటు త్రిప్పి, దాన్ని వదిలేస్తే ఏమవుతుందో చూసేటప్పుడు ఎన్నో విషయాలు నేర్చుకుంటారు. అలా చేస్తున్నపుడు దృశ్యాలు, శబ్దాలు, వస్తువుల స్పర్శల గురించి చాలా విషయాలు నేర్చుకుంటారు. వ్రేలాడుతున్న వస్తువుల్ని అందుకోటానికి శిశువు ముందుగా చాలా ప్రయత్నాలు చేస్తుంది. క్రమంగా చాలా ఆత్మ విశ్వాసంతో వస్తువుల్ని గ్రహిస్తుంది. పట్టుకుంటుంది.

ఈ చర్య బాగా చేయటానికి నేర్చుకోగానే శిశువు వస్తువుల అన్వేషణ చక్కగా జరుపుతుంది. అపుడు శిశువు కొన్ని పనుల్ని ఒక క్రమంలో చేయగలుగుతుంది. ఆదే వూపుతో క్లిష్టమైన పనులు చేయగలుగుతుంది. అంటే కప్పులోని పాలు తాగటం, స్పూనుతో అన్నం తినటం మొ॥.

### చేతి నైపుణ్యాల అంశాలు

చేతిని సరిగా ఉపయోగించటానికి క్రిందివాటి క్లిష్టమైన ప్రతిస్పందనలు అవసరం

- చేతి నైపుణ్యాలు
- శరీరాన్ని నియంత్రణలో ఉంచటం
- గ్రహణశక్తి
- దృష్టి భావన

### చేతి నైపుణ్యాల్లో ప్రాథమిక విధులు

- చేరుకోవటం, వస్తువును స్పృశించటానికి చేతిని ముందుకు కదిలించటం
- అందుకోవటం, వస్తువును చేతితో అందుకోవటం
- పట్టుకోవటం, తీసుకుపోవటం, చేతిలోని వస్తువును ఒకచోటు నుండి మరోచోటుకి తీసుకు వెళ్లడం.
- బుద్ధిపూర్వకంగా వదిలేయటం, వస్తువుని వదిలి క్రిందపోయేటట్లు చెయ్యటం
- రెండుచేతుల్ని ఉపయోగించటం, కొన్ని కృత్యాల్లో శిశువు రెండు చేతుల్ని ఉపయోగిస్తుంది.
- వస్తువుని చేతిలోనే ఉంచటం, ఉపయోగించటం, వస్తువుని అరచేతిలో పెట్టుకొని దాన్ని పరిశీలించటం మొ॥ చెయ్యటం.

## సున్నితమైన చలన నైపుణ్యాలు వాటి సాధారణ అభివృద్ధి

| వయస్సు నెలల్లో | అభివృద్ధి నైపుణ్యాలు |
|---|---|
| 0 -3 | చేతిలో పెట్టిన వస్తువుని గ్రహిస్తుంది. |
| 3-6 | చేతిలో పట్టుకుని ఉన్న వస్తువుని వదిలి క్రిందకి పడేస్తుంది. వస్తువులు, ఆటబొమ్మల్ని నోట్లో పెట్టుకుంటుంది. వస్తువుని ఒక చేతిలో నుండి మరోచేతికి మార్చుతుంది. |
| 6-8 | బొటన వేళ్లు ఉపయోగించి వస్తువుల్ని పట్టుకుంటుంది. చూపుడు వేలితో వస్తువుల్ని చూపిస్తుంది. |
| 8-10 | గోళీలు లాంటి గుండ్రటి వస్తువుల్ని బొటనవేలు, తర్వాతి వేళ్ల మధ్య పట్టుకోగలదు. |
| 10-11 | రంగు బలపాలు పట్టుకుని కాగితం, పలకపై గీతలు గీస్తుంది. పుస్తకంలోని 2/3 పుటలు త్రిప్పగలదు. |
| 12-14 | ఒక వస్తువుపై మరోదాన్ని పెట్టగలుగుతుంది. |
| 14-17 | 3 చెక్కదిమ్మలను ఒకదానిపై మరొటి పెట్టి బిల్డింగ్ ఏర్పరుస్తుంది. |
| 18-22 | పిచ్చిగీతలు, సరళరేఖలు గీస్తుంది. |
| 22-25 | తలుపుకి ఉన్న గొళ్లెం తిప్పుతుంది. పుస్తకం పుటలు ఒక్కొక్కటిగా తిప్పుతుంది. |
| 23-26 | ఆరు చెక్కదిమ్మల్ని ఒకదానిపై ఒకటి పెడ్తుంది. |
| 26-30 | నిటారుగా, అడ్డంగా ఉన్న గీతల్ని అనుకరించి గీస్తుంది. |
| 31-34 | సీసా మూతల్ని త్రిప్పి తెరుస్తుంది. |
| 32 -36 | ఒక వృత్తాన్ని చూసి గీస్తుంది. |

## సున్నితమైన చలన నైపుణ్యాలు - అభివృద్ధి, క్రమం


**దగ్గర నుండి దూరం :** ముందు తల, మొండెం తర్వాత చేతులు కాళ్లు


**అవయవాలు కలిసికట్టుగా కృత్యంచేసి తర్వాత నిర్దిష్టమైన అవయవం పనిచెయ్యటం :** అంటే ముందు ఐదు వేళ్లు ఉపయోగించి, తర్వాత ఒకటి రెండు వేళ్లతో పని చెయ్యటం. మానవ అభివృద్ధిలో ముందు తల, మొండెం తర్వాత ఇతర అవయవాలు పనిచేస్తాయి. మోచేతుల కన్నా ముందే భుజాలు, అలాగే మోకాళ్లకన్నా ముందు కటిభాగం అభివృద్ధి చెందుతుంది. చేతులు అంటే వ్రేళ్లతో చేసే పనులు చలన అభివృద్ధిలో చివరగా వచ్చేవి అని తెలుసుకోవాలి.

## సున్నితమైన చలన నైపుణ్యాలు - అభివృద్ధి

### వస్తువుని చేరుకోవటం


నవజాత శిశువు చేతికదలికలు పొందికలేనివి. కాని కొన్ని నెలల తర్వాత శిశువు చేతులు చురుకదనాన్ని సంతరించుకొని వస్తువుని చేరుకోవటం, అరుదుగా పట్టుకోవటం, పట్టిన వెంటనే వదిలేయటం చేస్తుంది. ముందుగా శిశువు చేతుల్ని తన శరీరానికి దగ్గరనే ఉంచి తర్వాత దూరంగా పెట్టి వాటిని చూస్తుంది. ఆ తర్వాత వస్తువుని పట్టుకోబోయే ముందు అవసరానికంటే ఎక్కువగా చేతిని తెరుస్తుంది. ఈ చర్యలో పరిపక్వత సాధించే సమయానికి చేతులకన్నా శరీరమే వస్తువు వైపుకి కదులుతుంది. అప్పుడు శిశువు చెయ్యిని సరిగా తెరిచి ఉపయోగిస్తుంది.







### వస్తువని గ్రహించటం

శిశువు వస్తువుని చేతిలో ఎన్నో విధాలుగా గ్రహిస్తుంది.






వస్తువుకి వేళ్లు తగలకుండా పట్టుకోవటం




వస్తువు అరచేతిని, వేళ్లను తాకుతూ పట్టుకోవటం

మూడో విధంగా శిశువు వస్తువును వేళ్లతో మాత్రమే తాకుతూ పట్టుకోవటం




నాలుగో విధంగా శిశువు వస్తువుని ఎలా పట్టుకుంటుందో చూడండి.




5. శిశువు మూడు వేళ్లతో వస్తువుని ఎలా పట్టుకుంటుందో చూడండి.

## వస్తువుని పట్టుకునే నైపుణ్యం - రకాలు


గోళాకార పట్టు ఉదా : బంతిని పట్టుకుని విసరటం



స్తూపాకార పట్టు ఉదా : నీళ్లుతాగే గ్లాసుని పట్టుకోవటం




వేళ్లను విస్తరించి వస్తువును పట్టుకోవటం
ఉదా : సాసరును పట్టుకోవటం



వేళ్లను గాలంలాగా చేసి పట్టుకోవటం
ఉదా : సంచి కొండిలను పట్టుకోవటం




## వస్తువుని సున్నితంగా పట్టుకునే నైపుణ్యం - రకాలు




- రెండు వేళ్లు (బొటన వేలు, చూపుడు వేలు)తో వస్తువుని పట్టుకొనటం

ఉదా : తాళం చెవిని పట్టుకునే విధం



- ముని వేళ్లతో పట్టుకోవటం

ఉదాహరణ : పూసలాంటి చిన్న వస్తువును పట్టుకోవటం



- మూడువేళ్లతో వస్తువును పట్టుకోవటం


ఉదాహరణ : పెన్, పెన్సిల్, పట్టుకునే విధానం

పైన చెప్పిన పట్టుకునే విధానాలను ఎన్నో అభివృద్ధి ప్రవృత్తులపై ఆధారపడుతుంది. పరిపక్వమైన బుద్ధి పూర్వకంగా పట్టుకునే విధానం పైచేయి, బొటన వేలు చలనం, నియంత్రణపై ఆధారపడి వుంటుంది. వేర్వేరు వస్తువుల్ని వేర్వేరు విధంగా పట్టుకునే సామర్థ్యం 6-9 నెలల వయస్సులో పెరుగుతుంది.

తర్వాత 9-12 నెలల మధ్య శిశువులు చిన్న వస్తువులను పట్టుకోవటం చేయగలుగుతారు.


అలాగే 12-15 నెలల మధ్య శిశువులు బిస్కెట్ లాంటి బల్లపరువుగా ఉన్న వస్తువును పట్టుకోగలుగుతారు.

## వస్తువును తీసుకువెళ్లటం



దీనికి వస్తువును చేతిలో స్థిరంగా ఉంచుకోవటం, దానిని కదల్చటం మొ॥ చెయ్యగలగాలి. అలాగే వస్తువును గుండ్రంగా తిప్పటం కూడా తెలియాలి.

## స్వతహాగా వస్తువును వదిలివేయటం





దీనికి చెయ్యి స్పర్శ, వేళ్ల కదలిక ముఖ్యం, ముందు శిశువుకి తెలియకుండానే వస్తువు పడిపోతుంది లేదా మనమే శిశువు చేతులో నుండి వస్తువును లాగేసుకోవాల్సి ఉంటుంది.

1. స్వతహాగా వస్తువును వదిలివేయటం 7–9 నెలలు
2. మణికట్టుని వంచి వదలటం 8 నెలలు
3. మణికట్టుని వంచకుండా వదలటం 9–10 నెలలు
4. మణికట్టుని పైకి లేపి వదలటం 12–15 నెలలు

## ఒకే సారి రెండు చేతుల్ని ఉపయోగించటం


వస్తువుల్ని చేరటం, గ్రహించటం, నోట్లోపెట్టుకోవటం, మొ॥ శిశువు చేసే ప్రాథమిక కృత్యాలు. ఈ పనులకి నియంత్రణ భుజం నుండి జరుగుతుంది. అలాగే 10 నెలల వయస్సులో శిశువు ఒకచేత్తో వస్తువును పట్టుకుని రెండోచేత్తో దాన్ని పరిశీలించటం, దాన్ని ఏదో చెయ్యటం, మర బొమ్మలయితే కీ ఇవ్వటం చెయ్యగలదు. పటం చూడండి.





తర్వాత 18–24 నెలల మధ్య ఒకే సారి రెండు చేతులు పనిచెయ్యటం అభివృద్ధి చెందుతుంది.

ఇంకా కఠినమైన కత్తెరతో కత్తిరించటం లాంటి పనులు 2½ సం॥ వయస్సులో ప్రారంభమవుతుంది.



పై నైపుణ్యాలన్నీ అభివృద్ధి చెందటానికి భుజాలు, మోచెయ్యి, మణికట్టు స్థిరపడటం జరగాలి.

## వస్తువును చేతిలో ఉంచుకొని పనిచెయ్యటం :

చేతిపైనే వస్తువు నుంచి దానితో ఆడటం మొ॥ చెయ్యటం. దీనికి కావలసిన చలన నైపుణ్యాలు


- మణికట్టు నియంత్రణ సామర్థ్యం
- బొటనవ్రేలు, ఇతర వేళ్లల కదలికలు
- అరచేతిపై ఉన్న వంపుల నియంత్రణ
- ముంజేయి ఎముకలు సరిగా నియంత్రించటం

**ఈ నైపుణ్యాలకు కొన్ని ఉప అంశాలు ఉన్నాయి అవి క్రింద విశదీకరించాము.**

- వేలు-అరచేయి సమన్వయం. ఈ నైపుణ్యం 12-15 నెలల మధ్య ప్రారంభమవుతుంది.
  ఉదా : చేతిలోని నాణాలను వ్రేళ్లలతో ఎత్తటం.



- అరచేయి - వేలు సమన్వయం ఈ నైపుణ్యం 2-2½ సంవత్సరాలపుడు ప్రారంభమవుతుంది.
  ఉదా : నాణాలు వేళ్ల మధ్య పట్టుకొని కిడ్డి బ్యాంక్ డబ్బాలో వేయటం



- స్థల మార్పిడి : ఈ నైపుణ్యం 3-3½ సం॥ వయస్సులో ప్రారంభమవుతుంది.
  ఉదా : రాయటానికి ముందే పెన్సిల్‌ని వేళ్ల మధ్య పెట్టుకొని వేర్వేరు వేళ్ల మధ్య పట్టుకోవటం.



- త్రిప్పటం : ఈ నైపుణ్యం 2-2½ సం॥ వయస్సులో ప్రారంభమవుతుంది.
  ఉదా : సీసా మూతలను త్రిప్పి తెరవటం



పైన చెప్పిన నైపుణ్యాలను, శిశువు వయస్సు మొ॥ వివరాలు క్రింది పట్టికలో చూడండి.

| వ.సం. | అంశం | వయస్సు |
|---|---|---|
| 1. | చేరుకోవటం | 3-6 నెలలు |
| 2. | పట్టుకోవటం<br>a) అరచేతికి తగలకుండా<br>b) వేళ్ల మధ్య<br>c) పట్టకారులాగా<br>d) మూడు వేళ్లతో | 4-5 నెలలు<br>6-8 నెలలు<br>9 -12 నెలలు<br>18-24 నెలలు |
| 3. | వస్తువుని వదిలివేయటం<br>a) బుద్ధి పూర్వకంగా | <br>9-12 నెలలు |
| 4. | రెండు చేతుల్ని ఉపయోగించటం | 12-24 నెలలు |
| 5. | క్లిష్టమైన పనుల్ని ఒకే చేత్తో చెయ్యటం | 30-32 నెలలు |
| 6. | అరచేతిపై ఉన్న వస్తువును తీయటం మొ॥<br>a) మార్పిడి<br>1. వ్రేలు-అర చెయ్యి సమన్వయం<br>2. అరచెయ్యి-వ్రేలు సమన్వయం<br>b) వ్రేళ్ల మధ్య వస్తువుల్ని మార్చి మార్చి పట్టుకోవటం<br>c) త్రిప్పటం | <br><br>12-15 నెలలు<br>24-30 నెలలు<br>36-42 నెలలు<br><br>24-32 నెలలు |

చేతులతో చేసే నైపుణ్యాల క్రమం మెరుగుపరుచుకోడానికి ఈ క్రింది పట్టిక దోహదపడుతుంది.

### సున్నితమైన చలన నైపుణ్యాలు ఆలస్యమయ్యే పరిస్థితులు

1. వేళ్లతో పట్టకారులా పట్టుకునే నైపుణ్యం 10 నెలలు గడిచినా చెయ్యలేకపోవటం.
2. మూసివున్న పిడికిలిని తెరవలేకపోవటం.
3. వస్తువులని సరిగా గమనించకపోవటం

4. చేతుల్ని సరిగా ఉపయోగించలేకపోవటం
5. చేతుల్ని మధ్యస్తంగా ఉంచి ఉపయోగించలేకపోవటం.
6. వస్తువుని ఒక చేతిలో నుండి మరో చేతికి మార్చలేకపోవటం.

## ప్రవర్తనా సూచికలు

కొంచెం ఎక్కువ వయసున్న పిల్లల్లో ఈ నైపుణ్యాలు ఆలస్యమైతే క్రింది ప్రవర్తన లోపాలు ఉంటాయి.

1. స్పూను ఉపయోగించలేకపోవటం
2. ఆటబొమ్మను పట్టుకోలేకపోవటం
3. చిన్న వస్తువుల్ని వేళ్లతో పట్టి తియ్యలేకపోవటం
4. వయసుకు తగినట్లు పెన్సిల్‌ను పట్టుకోలేకపోవటం
5. చెక్కదిమ్మెలను ఒకదానిపై ఒకటి పెట్టలేకపోవటం.
6. నిర్మించాల్సిన ఆటలు ఆడకపోవటం
7. రెండేళ్ల వయసులోనూ పెన్సిల్ ఉపయోగించకపోవటం.

## ఈ నైపుణ్యంసాధించకపోవటం వల్ల ఇతర అభివృద్ధి విషయాలపై ప్రభావం

సంభాషణ : పై నైపుణ్యం సాధించకపోతే శిశువు ఇతరులతో సరిగా స్పంధించటం / సంభాషించటం చెయ్యలేకపోవచ్చు. ఇతరులతో, పర్యావరణంతో సమర్ధవంతంగా స్పందించటానికి సంభాషణ ముఖ్య సాధనం.

సాంఘిక అభివృద్ధి : ఆటలలో ఉపయోగపడే సున్నితమైన చలన నైపుణ్యాలు సాధించకపోతే శిశువు ఇతరులతో సంఘీభావంతో మెలగలేకపోవచ్చు.

జ్ఞానాభివృద్ధి : సున్నితమైన చలన నైపుణ్యాల అన్వేషణ నైపుణ్యాలు సాధించలేకపోతే శిశువులో జ్ఞానాభివృద్ధి కుంటుపడుతుంది.

## పై సున్నితమైన చలన నైపుణ్యాలను మెరుగుపరిచే కృత్యాలు

### ఈ క్రింది కృత్యాలతో చలన నైపుణ్యాలను మెరుగుపరచవచ్చు.

- మట్టిముద్ద / పిండిముద్దతో నమూనాలు చేయించటం.
- పూసలు గుచ్చటం, అల్లికలు
- ఆకారాలను దిద్దటం, రంగులు వేయటం, కొలతలను, క్లిష్టతను పెంచటం
- పూరీలు, చపాతీలు చెయ్యటం, సులభమైన వంటపనులు చెయ్యటం.
- చుక్కల్ని కలిపి బొమ్మలు, అంకెలు, అక్షరాలు గీయటం.
- కాగితాన్ని మడిచి వస్తువులు ఆకారాలు చెయ్యటం.

## సవరణ చేయగల నైపుణ్యం

శిశువు కూర్చొనే భంగిమ చాలా ముఖ్యమైనదిగా భావించాలి. లేకపోతే నొప్పి, అలసట, చలన నియంత్రణ లేకపోవటంతో పాటు శారీరక నష్టం కలగవచ్చు. శిశువుని కూర్చోపెట్టే భంగిమ ఎలా ఉండాలంటే దాని చేతులు, కాళ్లు, కళ్లు పూర్తిగా ఉపయోగించటట్లు ఉండాలి. అలాగే శిశువు మణికట్టు సరిగా ఉంచబడి వేళ్లన్నిటిని సరిగా కదల్చగలిగి సున్నితమైన చలన నైపుణ్యాలు సాధించటానికి దోహదం కలుగుతుంది.

ఏదైనా కృత్యం చేయించటానికి ముందు క్రింది సూచనలు పాటించండి.

- పిడికిలి బిగించి తెరవటం మార్చి మార్చి చెయ్యాలి.
- చేతివేళ్లను ముడుస్తూ తెరవటం చేయించండి.
- చేతివేళ్లను అటు ఇటు ఊపించండి.
- చేతివేళ్లతో టేబులుపై దరువు వేయించండి
- ఒక్కో వేలిని మడిచి, నిటారుగా చేయించండి.
- వేళ్లతో ఆడే ఆటల్ని ఆడించండి.

# చేయదగిన కార్యక్రమాల వివరాలు

## (అనుబంధం - ఆ లో


ఉన్న విషయాల పట్టికకి అనుగుణంగా రాయబడినది.
(ప్రతి ఒక అంశం గురించి, అందులో శిశువు సాధారణంగా అభివృద్ధి చెందకపోతే చేపట్టాల్సిన పనుల్ని సూచించటం జరిగింది.)

| | |
|---|---|
| | సమస్య వివరణ |
| చేయదగిన పనులు | చేయదగిన పనులు |
| | శిశువుకి దృష్టిలోపం ఉంటే |
| | శిశువుకి శ్రవణలోపం ఉంటే |

# సున్నితమైన చలనం

## అంశం 1 శిశువు చేతిపైన ఉంచిన వస్తువును పట్టుకుంటుంది.
### వయస్సు 0-3 నెలలు

### సాధారణంగా



నవజాత శిశువు తన వేళ్లను సాధారణంగా ముడుచుకుని ఉంచుతుంది. మనం మన వేలిని శిశువు చేతిలో ఉంచితే అది ఎంత గట్టిగా పట్టుకుంటుందంటే ఆ శిశువును పైకెత్తవచ్చు. శిశువు అరచెయ్యి ప్రేరణకు లోనైతే వేళ్లు మూసుకుపోయి వస్తువును గట్టిగా పట్టుకుంటాయి. ఈ చర్య శిశువు 3 నెలల వయసులో చూడగలము. ఈ ప్రతీకార చర్య కండరాల కదలిక ద్వారా తగ్గిపోతుంది.

శిశువు ఒక చేతితో ఏదైనా వస్తువును గట్టిగా పట్టుకున్నపుడు రెండో చెయ్యిలోని వేళ్లుకూడా గట్టిగా ముడుచుకుని ఉంటాయి. ఒక చేయి పనిచేసినపుడు రెండోచెయ్యి అనుగుణంగా చలనానికిలోనవుతుంది.
క్రమంగా ఇలా గట్టిగా పట్టుకునే ప్రతీకార చర్య తగ్గిపోతుంది. అందుకే 5 నెలల వయస్సు రాగానే శిశువు చైతన్యంతోనే వస్తువుల్ని వదిలిపెడ్తుంది. కష్టంగానైనా.

### ప్రాముఖ్యత

వస్తువుల్ని పట్టుకోవటం సున్నితమైన చలన నైపుణ్యాలలో మొదటిదని చెప్పవచ్చు. తర్వాత శిశువు వస్తువుల్ని పరిశీలించటం, వాటితో ఆడుకోవటం, మొదలైన నైపుణ్యాలు నేర్చుకుంటుంది.

### ఉత్పన్నమయ్యే సమస్య

కొందరు శిశువులు ప్రతీకారచర్య వల్ల వస్తువుల్ని వదిలేయకపోతారు. దీని వల్ల తర్వాత చలన అభివృద్ధి కుంటుపడుతుంది.

**సమస్యలు :**

- కండరాలు బిగుసుకుపోవటం వల్ల వేళ్లు ఎప్పటికి మూసుకుని ఉంటాయి.
- బొటనవేలు అరచేతికి అతుక్కుని ఉంటుంది.
- చేతి కండరాలు సరిగా అభివృద్ధి చెందకపోవచ్చు.
- శిశువు శరీరం వెనక్కి వంగిపోవచ్చు.


## చేయదగిన పని



- అభివృద్ధి పెరుగుదల నిదానంగా జరిగే శిశువుల్లో వస్తువుల్ని పట్టుకునే నైపుణ్యం లేకపోవచ్చు. అలాంటి శిశువులకు క్రింది కృత్యాలు సహాయపడుతాయి.

  అ. శిశువు చేతివేళ్ల మూసివుంచితే వేళ్లపై మెల్లగా తట్టండి (చిన్న వేలునుండి మణికట్టు వరకు) అలా చేస్తే శిశువు వేళ్లను తెరిచి మీ వేలిన పట్టుకోగలుగుతుంది.

- చేతిని పైకెత్తటం, తిప్పటం, మొ॥ చెయ్యటం వల్ల శిశువు చేతివేళ్లు తెరుచుకుంటాయి.




- పైన చూపినట్లు శిశువు మోచేతులపై శరీర బరువును ఆనించగలిగితే చేతివేళ్లు తెరుచుకుంటాయి. అలాగే శిశువు తలను నిటారుగా ఉంచి భుజాల్ని ముందుకు, వెనుకకు పట్టుకోవటం ద్వారా కూడా పై ఫలితం లభిస్తుంది.

- ప్రకాశవంతంగా ఉండే లేక శబ్ధాల్ని చేసే ఆటవస్తుల్ని శిశువు కంటికి దగ్గరగా ఉంచండి. వస్తువుల్ని చూసే నైపుణ్యం శిశువుకి ఏర్పడుతుంది.

- అలాగే శిశువు శబ్ధం వచ్చేవైపు తిరిగేటట్లు, చేరుకునేటట్లు ప్రోత్సహించండి.

# అంశం 2 శిశువు శరీర మధ్యస్థంగా ఉంచిన వస్తువును రెండు చేతులతో అందుకొని పట్టుకుంటుంది. వయస్సు 2-4 నెలలు

## సాధారణంగా



శిశువు తన చేతులు పైకెత్తి అందుబాటులో ఉన్న బొమ్మలాంటి వస్తువు అందుకొని పట్టుకొనే సామర్థ్యాన్ని అందుకోవటం అనవచ్చు. ఈ నైపుణ్యానికి శిశువు మొదట్లో అయిన అభివృద్ధి ఆధారంగా ఉంటుంది. అప్పుడే శిశువు వస్తువును చూసి దాన్ని అందుకోటానికి ప్రయత్నించగలదు. మొదట్లో శిశువుకి అందుకోవటం లక్ష్యం కాదు కానీ కాలక్రమేణా తప్పులు చేస్తూ ప్రయత్నిస్తూ వస్తువుల్ని పట్టుకోవటం చేస్తుంది. అలా వస్తువుల్ని అన్వేషించటంపై శ్రద్ధ పెరిగి వాటిని ఖచ్చితంగా అందుకొని వాటి గురించి తెలుసుకుంటుంది. అందుకోవటం ముందుగా రెండు చేతలతోను, వస్తువుని కొట్టటం, తర్వాత దాన్ని మధ్యస్థంగా పట్టుకోవటం, తర్వాత ఒకచేత్తో సరిగా పట్టుకోవటం జరుగుతుంది.

## ప్రాముఖ్యత

శిశువు ఆటబొమ్మలను అందుకోవటం ప్రారంభిస్తున్నపుడు దాని జ్ఞాన, చలన సామర్థ్యాలు సానబెట్టబడుతాయి. అపుడు శిశువు మొట్టమొదటిసారిగా ఒక ఉద్దేశపూర్వక ఆట/కృత్యం కోసం రెండుచేతుల్ని ఉపయోగించటం మొదలు పెడుతుంది.

వెల్లికిలాపడుకుని ఉన్నపుడు శిశువు చేతుల్ని ముడుచుకుని ఉన్న స్థితినుండి విస్తరించటం చెయ్యగలుగుతుంది. శిశువుకి తన చేతులు, వాటి ఉపయోగం తెలిసివస్తుంది.


## సమస్యలు

- శిశువు చేతుల్ని ఉపయోగించటం, చూపుతో అన్వేషించటం ఆలస్యముకావచ్చు
- శిశువు రెండు చేతుల్ని నోటిలోకి పెట్టుకోవటం ఆలస్యం కావచ్చు.
- శిశువు తన శరీర అవయవాల్ని అన్వేషించటం చెయ్యలేకపోవచ్చు
- శిశువు తన చేతిలో పెట్టిన వస్తువుల్ని పట్టుకోలేకపోవచ్చు
- వస్తువుల్ని పట్టుకోవటానికి శిశువు మూసిన వేళ్లతో ప్రయత్నిస్తుంది.
- శిశువు వస్తువుని పట్టుకోవటానికి ఆవస్తువు క్రిందికిగానీ పైకిగానీ చేతిని చాచుతుంది.

కొందరు శిశువులు వస్తువుల్ని అందుకోవటం, పట్టుకోవటం సరిగా చెయ్యలేకపోవచ్చు. ఉదాహరణకు : వేలాడుతున్న వస్తువు పైకిగానీ, క్రిందికిగానీ చేతిని తీసుకుపోవచ్చు. అపుడు శిశువుకు సరైన అభ్యాసం చేయించాల్సి ఉంటుంది.


## చేయదగిన పని

- ప్రక్కపటంలో చూపినట్లు శిశువు చేతుల్ని మెత్తని దారం లేక రిబన్‌తో కట్టేయండి. అలా చెయ్యటం వల్ల చేతులు, వేళ్లు ఒక దానితో ఒకటి తాకుతూ ఉంటాయి.





- Pat a cake, pat a cake అనే రైమ్ పాడుతూ శిశువుతో అభినయం చేయించండి. పై పటం చూడండి. అపుడు శిశువు చేతులు అనుగుణంగా కదిలించండి. రెండు చేతులు శరీర మధ్యస్థంగా ఉండేటట్లు చెయ్యండి. మీ మునివేళ్లతో శిశువు అరచేయి, వేళ్లను తాకండి.



- శిశువు పాలుతాగే సమయంలో పాలసీసాను రెండు చేతులతో పట్టుకునేటట్టు సహాయం చెయ్యండి. క్రమంగా తనే సీసాను పట్టుకునేటట్లు చెయ్యండి, ప్రోత్సహించండి. పైన పటాన్ని చూడండి.


- శిశువు తన వేళ్లను నోటిలోకి పెట్టుకుని చప్పరించటం చేయించండి. తర్వాత గిలకలు మొ॥ సురక్షితమైన వస్తువుల్ని నోట్లో పెట్టుకునేటట్లు ప్రోత్సహించండి.



- శిశువును మీ మోకాళ్లపై కూర్చోపెట్టండి. ఆకర్షణీయమైన వస్తువుల్ని శిశువు ముందు పట్టుకోండి. వాటిని శిశువు అందుకోవాలి అలా చెయ్యకపోతే వస్తువుల్ని శిశువు దగ్గరకి తీసుకువెళ్లండి. అందుకునే సమయంలో దూరంగా తీసుకువెళ్లండి.



- శిశువుని మీ ఒళ్ళోపడుకోబెట్టండి. మీ మెడచుట్టు ఏదైనా రుమాలు, పెద్దపూసల దండను ధరించండి. శిశువు దగ్గరగా ముందు వంగండి. మీ మెడచుట్టు ఉన్నదాన్ని శిశువు చూస్తుంది. దాన్ని అందుకోటానికి శిశువు ప్రయత్నిస్తుంది. వాటిని ముట్టినా, పట్టుకున్నా శిశువుని అభినందించండి. నవ్వి మీ ఆనందాన్ని ప్రదర్శించండి. అవసరమైతే పూసల్ని శిశువుకి దగ్గరగా తెండి. దాంతో శిశువు ఎక్కువ శ్రమ పడకుండా వాటిని అందుకోవటానికి ప్రయత్నిస్తుంది.




- శిశువుని పటంలో చూపినట్లు కూచోబెట్టుకోండి. శిశువుకి దగ్గరగా ఒక బంతిని లేక బలూన్ వ్రేలాడదీయండి. అది ఊగేటట్లు చెయ్యండి. శిశువు దాన్ని చేతితో కొట్టేటట్లు ప్రోత్సహించండి.




- శిశువుని ఒళ్ళో కూచోబెట్టండి. దాని ముందు సబ్బునీటి బుడగలు ఉపించండి. ఆ బుడగల్ని శిశువు ముట్టుకుని పగలగొట్టమని ప్రోత్సహించండి. అలాచేస్తే చప్పట్లు కొట్టండి. నవ్వండి. అలాచేసి శిశువు తన చేతుల్ని ఉపయోగించేటట్లు చెయ్యండి.

**శిశువు చేతుల్ని ఉపయోగించటానికి శరీరానికి మధ్యస్థంగా చేతుల్ని తెచ్చేటట్లు చెయ్యటానికి చేపట్టదగిన కార్యం**

- శిశువును ప్రక్కకి పడుకోబెట్టండి. భుజం ముందుకి ఉండేటట్లు చెయ్యండి.
- ఒక బల్లను వాడి శిశువు చేతులు సరైన స్థానాలో కదిలేటట్లు చెయ్యండి. క్రింద పటాన్ని చూడండి.



- శిశువుని మీ ఒళ్లో కూర్చో బెట్టండి. చేతులు ముందుకు ఉంచండి.



- అపుడు చేతులపై టార్చ్ వెలుతురు వాటిపై వెయ్యండి. అంటుకుపోయే పదార్థాల్ని శిశువు చేతికి అంటించండి. చేతిపై రంగు రిబ్బన్లు లేక గాజులు తొడగండి.



- పైపటాన్ని చూడండి. శిశువును మీ ఒళ్లో కూర్చోబెట్టండి. దాని చేతుల్ని ఒకదానితో ఒకటి రుద్దండి. చేతుల్ని ముఖానికి ముట్టించండి. రెండు చేతి వేళ్లను ఒకదానితో ఒకటి లంకె పడేటట్లు చేసి వేరు చెయ్యండి.
- వస్తువుల్ని, ఆట బొమ్మల్ని మృదువుగా పట్టుకునేటట్లు చెయ్యండి.

## అంశం 3 శిశువు చేతిలో ఉన్న వస్తువుని వదిలివేస్తుంది.

### వయస్సు 3-6 నెలలు

### సాధారణంగా

శిశువు మొదటి నెలల్లో పట్టుకునే ప్రతీకార చర్య బలంగా ఉంటుంది. అందువల్ల తను పట్టుకున్న వస్తువుల్ని వదిలిపెట్టదు. కాలక్రమంలో శిశువు స్వచ్ఛందంగా చేతివేళ్లను తెరుస్తుంది. మూస్తుంది.

శిశువు ఏదైన వస్తువుని పట్టుకోటానికన్నా వదిలివేయటం కష్టమైన పని. శిశువు పట్టినపుడే పట్టుకునే ప్రతీకార చర్య ఉంటుంది. తర్వాత వేళ్లను తెరవటం నేర్చుకుంటుంది. తర్వాత కేంద్ర నాడీ మండలం అభివృద్ధి అయ్యేకొద్దీ వస్తువుల్ని విసిరేస్తూ శిశువు ఆనందిస్తుంది.

### ప్రాముఖ్యత


శిశువు వస్తువుల్ని పట్టుకుంటుందంటే అది తన జ్ఞాన వ్యవస్థని ఉపయోగిస్తుందనీ, (స్పర్శ, దృష్టి) అలాగే పర్యావరణంలోని మార్పులకు చేతులు ప్రభావితమవుతాయని తెలుస్తుంది.

క్రమంగా హస్త నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయి. దాంతో శిశువు తన పరిసరాల్లో ఉన్న వస్తువులపై తన ఇష్టపూర్వకంగా చర్యలు తీసుకుంటుంది.

అలాగే ఇంకా కొన్ని అనుభవాలను శిశువు పొందుతుంది. వస్తువుల్ని పట్టుకోవటం, వదిలిపడవేయటం, ఆవస్తువు పడిపోయే వేగం, అది క్రిందపడగానే వచ్చే శబ్దం మొ॥ శిశువుకి ఉపయోగపడతాయి.


### చేయదగిన పని

A)



(1) శిశువుకి ఒక ఆటబొమ్మను ఇవ్వండి. దానితో కొంత సేపు ఆడుకున్న తర్వాత మరో ఆటబొమ్మను ఇవ్వండి. దాన్ని శిశువు తీసుకోకపోతే శిశువు చేతులో పెట్టండి. మీరిచ్చే రెండో బొమ్మ ఎక్కువ ఆకర్షణీయంగా ఉండేలా చూడండి.

B)



C)



(2) శిశువు రెండు చేతుల్లో రెండు ఆటబొమ్మల్ని పట్టుకోనివ్వండి. తర్వాత మరో ఆకర్షణీయమైన బొమ్మనుగానీ చిప్స్ లేక లాలిపాప్ ఇవ్వండి. మొదటి రెండు బొమ్మల్లో ఒకదాన్ని వదిలి, మీరిచ్చే దాన్ని తీసుకోటానికి సహాయం చెయ్యండి. అలా చెయ్యకపోతే మాటలతో ప్రోత్సహించండి.


(3) శిశువు ఒక చేతిని ఉపయోగించలేని విధంగా చెయ్యండి. (షర్ట్ లోపల ఉంచి లేక తలగడ క్రింద గానీ, ఏదైనా వస్తువు క్రిందగానీ ఉంచండి). మరో చేత్తో బొమ్మని పట్టుకోనివ్వండి. ఇపుడు ఆకర్షణీయమైన బొమ్మను లేదా తినుబండారం ఇవ్వండి. శిశువు మొదటి బొమ్మని వదిలెయ్యాలి.

(4) శిశువు ఒక బొమ్మను వదిలి మరో బొమ్మను వస్తువును అందుకున్న ప్రతీసారి ఉత్సాహపరచి పునర్బలనం కల్గించండి.


**సూచన :** శిశువులు సాధారణంగా ఒక బొమ్మ / వస్తువును చేతిలో పట్టుకుని రెండోది కనబడితే మొదటిదాన్ని వదిలేస్తారు. క్రమంగా రెండోదాన్ని కూడా ఉంచుకుంటారు. ఇది పరిపక్వమైన స్పందన.

### శిశువు వేళ్లను తెరుచుకోటానికి చేపట్టదగిన చర్య

(అ) శిశువు తన చేతి వేళ్లను తెరుచుకోలేకపోతే క్రింది కృత్యాలు చేయించండి.




- శిశువు అరచెయ్యిని గరుకుగా ఉండే (ఇసుక లాంటి) ఉపరితలంపై రుద్దండి.




- శిశువు భుజాల దగ్గర చేతుల్ని పట్టుకుని లయబద్ధంగా కదిలించండి.

- పక్కన చూపినట్లు శిశువు చేతిని పట్టుకుని అరచేతి నుండి వేలి కొనలవరకు మీ ముని వేలితో నిమరండి.




(ఆ) శిశువు వస్తువుని తన పిడికిలి నుండి వదలటం, వేళ్లను తెరవటం, చేతిపై కొంత బరువును పెట్టుకోవటం మొ॥ ముఖ్యమైన పనులు, అందుకు క్రింది చర్యలు చేపట్టండి.





- మోచెయ్యిని వంచకుండా, అరచెయ్యిని గట్టిగా ఉన్న ఉపరితలంపై పెట్టి నొక్కండి. పైన ఉన్న పటాన్ని చూడండి.
- రెండో పటంలో చూపినట్లు శిశువు తన చేతిపై ఉన్న పటాన్ని చూసేటట్లు చెయ్యండి. దీనికి శిశువు భుజాన్ని వీలైనట్లు త్రిప్పండి. మోచెయ్యిని ముందువైపుకి, పైవైపుకి త్రిప్పండి.
- చేతుల్ని శరీరానికి దూరంగా ఉంచండి. క్రింది పటాన్ని చూడండి.



- శిశువు అరచేతులు నేలపై ఆనించేటట్లు చెయ్యండి.

**సూచన :** శిశువు చేతుల్ని వంచటం, సాగదీయటం కొంచెం కష్టమైన పనే. శిశువు 8 నెలల వయస్సులో కొన్ని సందర్భాల్లో తన చేతిలోని వస్తువుని వదిలేస్తుంది. ఒక సంవత్సరం వయస్సులో శిశువు వస్తువును గాలిలో క్రిందికి పడేలా వదిలేస్తుంది. అపుడు వస్తువును పట్టుకోవటం, వదలటం అనే ప్రక్రియ నియంత్రణలో ఉంటుంది.

# అంశం 4 శిశువు వస్తువుల్ని, ఆటబొమ్మల్ని నోట్లో పెట్టుకుంటుంది.

## వయస్సు 3-6 నెలలు


### సాధారణంగా

శిశువు తను చేసే అన్వేషణలో భాగంగా వస్తువుల్ని తన నోట్లో పెట్టుకుంటుంది. శిశువు తన మొదటి సంవత్సర జీవితకాలంలో వస్తువుల్ని నాకటానికి, పీల్చటానికి, నోటితో స్పృశించటానికి ఆసక్తికనబరుస్తుంది. ఆ సమయంలో శిశువు నాలుక, పెదాలు, ఇతర నోటి భాగాలు అన్వేషణకు అత్యంత సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. శిశువులు తమ బొటనవేలు, తల్లి రొమ్మును, కాలివేళ్లను నోట్లో పెట్టుకోవటం మనం సాధారణంగా చూస్తాం. అలాగే నిర్జీవులైన వస్తువుల్ని నోట్లో పెట్టుకోవటానికి శిశువు చాలా ఆసక్తి చూపుతుంది. దానికి ఇచ్చిన దేన్నైనా అలాగే నోట్లో పెట్టుకుంటుంది. ఈ ప్రక్రియ ద్వారా శిశువు తన పరిసరాల్ని గురించి తెలుసుకుంటుంది.

### ప్రాముఖ్యత

వస్తువుల్ని నోట్లో పెట్టుకోవటం చెయ్యి, నోరుల మధ్య సమన్వయాన్ని అభివృద్ధి చేస్తుంది. శిశువు వస్తువుల నిర్మాణం, వాటి అమరికను నోట్లో పెట్టుకుని అన్వేషిస్తుంది. వాటిని స్పృశిస్తుంది. రుచి చూస్తుంది. ఇదో రకమైన పరిశోధన అవుతుంది. ఈ నైపుణ్యం శిశువు తర్వాత ఆహారం తీసుకోవటానికి సహాయపడుతుంది. దీని ద్వారా శిశువుకి మానసికమైన తృప్తిని కలిగిస్తుంది. తల్లిపాలు లేనివారికి ఇలా తృప్తిపడటం అలవాటవుతుంది.


### సమస్యలు



- వేళ్లు బాగా ముడుచుకునిపోయి వుండటం వల్ల గానీ బొటనవేలు అరచేతికి దగ్గరగా ఇరుక్కుని ఉండటం వల్లగానీ చేతులు ఎప్పుడు ఛాతికి దగ్గరగా ఉండటం వల్లగానీ శిశువు చేతుల్ని నోటి దగ్గరకు తీసుకురాలేకపోతుంది.
- అలాంటి పరిస్థితిలో మీరు శిశువు చేతుల్ని పట్టుకుని చప్పట్లు చరచటం, చేతిని ముఖం దగ్గరికి తీసుకుని రండి. ఇలా చెయ్యటం వల్ల మంచి ఫలితం కలుగుతుంది.



- అలాగే శిశువు చేతిలో ఏదైనా వస్తువు (తేనేతో ఉన్న స్పూను) ఉంచి దాన్ని నోటిదగ్గరకు తీసుకు వెళ్లేటట్లు సహాయం చెయ్యండి.





- శిశువు ముందు ఒక పళ్లెంలో తినుబండారాల్ని వుంచండి. అందులోనుండి ఒకటి తీసుకుని శిశువు చూస్తున్నపుడు మీ నోట్లో వేసుకోండి. తర్వాత తినుబండారాన్ని శిశువు చేతిలో పెట్టి నోట్లో పెట్టుకోమని ప్రోత్సహించండి. శిశువు మిమ్మల్ని అనుకరించకపోతే. తిను బండారం ఉన్న చేతిని పట్టుకుని నోటిదగ్గరకి తీసుకువెళ్లండి. (రెండో పటాన్ని చూడండి) తర్వాత ప్రయత్నాల్లో శిశువు చేతిమీద ఒత్తిడిని తగ్గించండి. శిశువుకి అలవాటు చెయ్యండి.



- లాలిపాప్‌ను శిశువు చేతిలో పెట్టి దాన్ని నోటి దగ్గరకి తీసుకువెళ్లి దాని రుచిని మొట్టమొదటిసారిగా తెలిసేటట్లు చెయ్యండి.
- ఒక వస్తువుని శిశువు చూసేటట్లు చెయ్యండి. దాన్ని తీసుకోపోతే శిశువు చేతిలో ఆవస్తువును పెట్టండి. దాన్ని శిశువు నోటి దగ్గరకి తీసుకురండి.



- ఈ కృత్యానికి మెత్తని / గట్టియైన ఆటబొమ్మల్ని వాడండి.

- వస్తువు మీద కొంత తేనె, బెల్లం, చక్కెర వేసి శిశువు దాన్ని నోటిలోకి పెట్టేవిధంగా ప్రోత్సహించండి. క్రింది పటం చూడండి.




- శిశువుకి పొడవైన బిస్కెట్, వేఫర్, క్యారెట్ దుంపలలో ఒకటి శిశువు పట్టుకునేటట్టు చెయ్యండి. తర్వాత దాన్ని శిశువు నోటిలో పెట్టుకునేటట్లు చెయ్యండి. నోటిలో ఉన్న దాని పెద్దముక్కను శిశువు కొరకకుండా జాగ్రత్తపడండి.



# అంశం 5 శిశువు ఒక చేతిలోని వస్తువును రెండోచేతిలోకి మారుస్తుంది.


## వయస్సు 4-6 నెలలు

### సాధారణంగా


శిశువు అభివృద్ధి మొదటి దశల్లో రెండు చేతుల్ని సరిగా ఉపయోగించలేదు. తొలిదశలో వేళ్ల కదలికలు రెండు చేతుల్లో ఒకే విధంగా ఉంటుంది (2 వేళ్లు తెరవటం గానీ మూయటం గానీ ఒకే విధంగా చేస్తారు.) శిశువు వస్తువుల్ని పట్టుకుని ఉన్నపుడు రెండు చేతుల్ని ఒకే విధంగా ఉపయోగిస్తూ వేర్వేరు కదలికల్ని చేస్తుంది. శిశువు ఎక్కువగా ఒక చెయ్యినే ఉపయోగిస్తుంది. కానీ కొంత పరిపక్వత సాధించిన తర్వాత ఒకే చేతితో కొన్ని పనులు బాగా చేస్తుంది. శిశువు ఒకచేతిలోని వస్తువు మరొక చేతిలోకి మార్చటం ఎప్పుడు నేర్చుకుంటుందంటే దాని చేతిలో ఒక వస్తువు ఉన్నపుడు మనం మరో వస్తువు అందిస్తే దాన్ని తీసుకోటానికి ఆచేతిలోని వస్తువును రెండో చేతిలోకి మారుస్తుంది. అలా జరగటానికి మరోకారణం ఏమంటే ఒక చేతిలో వస్తువుని పట్టుకున్నపుడు మూసిఉన్న రెండో చేతి వేళ్లు తెరుచుకోవు. కాలక్రమేణ శిశువు రెండు చేతుల్తో వేర్వేరు పనులు చెయ్యటం నేర్చుకుంటుంది.

**శిశువు రెండు చేతుల సమన్వయంతో క్రింది పనులు చెయ్యగలుగుతుంది.**

- ఒకే రకమైన పనిచెయ్యటానికి రెండు చేతుల్ని ఉపయోగిస్తుంది. ఉదాహరణ : డోలులాంటి ఆటవస్తువును కొట్టి శబ్ధం చేస్తుంది.



- రెండు చేతులు ఉపయోగించి వేర్వేరు పనుల్ని చేస్తుంది. ఉదాహరణ : శిశువు ఒక చేత్తో ఒక ఆటబొమ్మ ఆడుతూ రెండో చేత్తో మరో బొమ్మను అందుకుంటుంది.





- ఒకచేత్తో ఒక పని చేస్తూ రెండో చెయ్యి, ఆ పనికి సహాయం చేయటానికి ఉపయోగిస్తుంది. ఉదాహరణ : మెరిసే కాగితాన్ని రెండు చేతుల్తో నలిపి వేయటం.


## ప్రాముఖ్యత


శిశువు తనచుట్టు ఉన్న పర్యావరణాన్ని తెలుసుకునే సామర్థ్యాన్ని వస్తువును ఒకచేతి నుండి మరోక చేతికి మార్చటం తెలుపుతుంది. ఇలా మధ్యస్థంగా గ్రహించటం రెండు చేతులతో పనిచెయ్యటానికి అవసరం. ఒక వస్తువు యొక్క కొలతలన్నింటిని గ్రహించి అది ఒక సంపూర్ణమైనదని తెలుసుకోటానికి శిశువు రెండుచేతుల మధ్య సమన్వయం తప్పనిసరి. ఈ నైపుణ్యాలు శిశువు తన రెండు చేతుల్లోని వ్రేళ్లను సరిగా కదపటానికి, నియంత్రించటానికి పనికి వస్తుంది. దానికి ముందు శిశువు అలాచేయలేకపోతుండేది. ఇపుడు ప్రతిపనిని రెండుచేతుల్తో చెయ్యగలదు.

## సమస్యలు


- శిశువు ఒకచేత్తో పనిని చెయ్యలేకపోవటం కారణం : ఒక చేతివేళ్లు ఎప్పటికి మూసుకుని ఉండటమే
- కొన్ని రకాలైన వస్తువుల అమరికను తాకటానికి శిశువు ఇష్టపడకపోవటం





(అ) శిశువుకి ఒక వస్తువు ఇవ్వండి. అది దాన్ని పట్టుకునేటట్లు చెయ్యండి. (పైన పటం చూడండి) వెంటనే మరొక వస్తువు శిశువుకి ఇవ్వండి. దీన్ని కూడా మొదటి వస్తువున్న చేతిలో పట్టుకునేటట్లు ప్రోత్సహించండి. ఒక చేతిలోనున్న వస్తువును రెండోచేతికి ఎలా మార్చాలో చూపండి. శిశువు రెండు వస్తువుల్ని ఒకే చేతిలో పట్టుకున్నా, లేక తన గుండె దగ్గరగా పెట్టుకున్నా మూడో వస్తువును శిశువుకి ఇవ్వండి. (పైన రెండో పటం చూడండి).



(ఆ) శిశువు ఒకచేతిని విస్మరించి రెండో దానితోనే పనిచేసుకుంటే, ఆ విస్మరించిన చేతికి ఒక తినుబండారం ఇవ్వండి. పై పటాన్ని చూడండి.




➾

(ఇ) శిశువు చేతికి ఒక బొమ్మను ఇవ్వండి. దానితో ఆడుకునే సమయంలో ఆ బొమ్మ రెండు వైపుల్ని శిశువు పట్టుకుంటుందా అని చూడండి. అలాగే ఆ బొమ్మను ఒక చేతినుండి మరో చేతికి మారుస్తుందా అని చూడండి. అలా బొమ్మను మార్చనట్లయితే, ఒక చేతికి అంటుకునే టేపును అంటించండి. దాన్ని శిశువు తీసిపారేసేటట్లు ప్రోత్సహించండి. కావలసిన భౌతిక సహాయం, సూచనలు చెయ్యండి.

శిశువు తన రెండు చేతుల్ని సమన్వయం చేస్తూ ఉపయోగించేటట్లు చెయ్యటానికి క్రింది సూచనలు పాటించండి.

➾ చేతులతో చప్పట్లు కొట్టటం. శిశువు చేతులతో చప్పట్లు కొట్టించటం ద్వారా శిశువు చేతులు సమన్వయంతో పనులు చేయటం నేర్చుకుంటుంది. ఆ సమయంలో పాటలు పాడటం లేదా రేడియోనుండి పాటలు వింటూ చెయ్యటం మంచిది.



సూచన : క్రింద సూచించిన కృత్యాల్లో శిశువు వయస్సు అభివృద్ధి స్థాయికి అనుగుణంగా ఎన్నుకోండి.

- స్పర్శ జ్ఞానాన్ని అభివృద్ధి చెయ్యటానికి కృత్యాలు

అ. నీళ్లతో ఆడుకోనివ్వండి



ఆ. ఇసుకతో ఆడుకోనివ్వండి



ఇ. మట్టి/పిండితో ఆడుకోనివ్వండి.



ఈ. హానికరముకాని ప్రకృతి రంగుల్ని ఉపయోగించనివ్వండి



ఉ. సబ్బు ద్రావణంతో రంగులు దిద్దనివ్వండి.



ఊ. ఒక పాత్రలో చిన్న గులకరాళ్లను వేసి ఆట ఆడనివ్వండి.



ఎ. అలావేసిన గులకరాళ్లను బయటకు తీసి నేలపై పెట్టనివ్వండి.




ఏ. ఒక కట్టె తీసుకుని దాని మీద రింగులను వెయ్యనివ్వండి.



ఐ. అలా వేసిన రింగుల్ని తిరిగి కట్టె నుండి వేరుచేసి నేలపై పెట్ట నివ్వండి.



ఒ. పూసల్లో దారాన్ని ఎక్కింప చేయండి.



ఓ. ఒక పాత్రలో నుండి మరోదానిలోకి నీళ్లు పొయ్యనివ్వండి.



# అంశం 6 శిశువు బొటన వేలు, ఇతర రెండు వేళ్లతో వస్తువును పట్టుకుంటుంది. వయస్సు 6-8 నెలలు

## సాధారణంగా



మొదట్లో శిశువు చేతిని ఉపయోగించదు. కానీ వేళ్లు జ్ఞానేంద్రియాల ఉద్దీపనలవల్ల తెరుచుకోవటం, మూసుకోవటం చూస్తాము. శిశువు 6 నెలల వయస్సులో అరచేతితో వస్తువుని పట్టుకుంటుంది. ఏడునుండి 9 నెలల మధ్య చిన్న వస్తువుల్ని పట్టుకోవటానికి బొటనవేలుని ఉపయోగిస్తుంది. ఎనిమిది నెలలప్పుడు శిశువు బొటనవేలు, దాని పక్కనున్న రెండు వేళ్లతో వస్తువుల్ని పట్టుకుంటుంది.

## ప్రాముఖ్యత


ఇలా మూడు వేళ్లతో పట్టుకోవటం తర్వాత రోజుల్లో శిశువు చేయబోయే సున్నితమైన నైపుణ్యాలకి నాంది అని చెప్పవచ్చు.

## సమస్యలు

- చేతివేళ్లని తెరిచి బొటనవేలుని పొడిగించలేకపోవచ్చు.
- బొటనవేలు ఉపయోగించటం ఎదిరించలేకపోవచ్చు.

## చేయదగిన పని






- ఒక పొడవైన బిస్కెట్‌ని శిశువుకిచ్చి పట్టుకునేటట్లు చెయ్యండి. బొటనవేలు, చూపుడువేలును మాత్రమే ఉపయోగించేటట్లు ఆ బిస్కిట్‌ను బొటనవేలుకు తగిలించండి.
- శిశువు ఒక మెత్తని రబ్బరు / స్పంజ్ పట్టుకునేటట్లు చెయ్యండి. దీన్ని కూడా రెండు వేళ్ల మధ్య పట్టుకునేటట్లు చెయ్యండి.
- అలాగే చెక్కదిమ్మెలను పట్టుకునేటట్లు ప్రోత్సహించండి.
- క్రమంగా చిన్న వస్తువుల్ని ఇస్తూ అభ్యసన కల్గించండి. చివరగా రెండు సెంటిమీటరులున్న దిమ్మెను బొటనవేలు చూపుడు వేళ్ల మధ్య పట్టుకునేటట్లు చెయ్యండి.

## అంశం 7 శిశువు చూపుడు వేలితో వస్తువుల్ని చూపిస్తుంది.

### వయస్సు 6-8 నెలలు

### సాధారణంగా



చూపుడు వేలుతో వస్తువుల్ని చూపటం శిశువుకి క్లిష్టమైన పని. చేతిలోని / వేళ్లలోని / మణికట్టులోని కండరాలు వ్యాకోచించటం, కుంచించటంల మధ్య సమన్వయంతో ఈ సామర్థ్యం ఆధారపడుతుంది. ఒక వేలు యొక్క చలనాలు శిశువు నేర్చుకునే ప్రవర్తన అని చెప్పవచ్చు.

### ప్రాముఖ్యత

శిశువు వస్తువుల్ని వేలితో చూపించటం భాషవాడకుండా ఎన్నో విషయాల్ని తెలుపుతుంది. అది శిశువు ఎంతో అభివృద్ధి సాధించిందని తెలుపుతుంది. ఈ చర్యతో ఇతరులతో సంబంధాలు ఏర్పరచుకుంటుంది. నీరు, తినుబండారం, ఆటవస్తువులు కావాలి అని అడుగుతుంది.


ముఖ్యంగా చూపుడు వేలును మాత్రమే ఉపయోగించటం శిశువు కండరాలపై నియంత్రణ నైపుణ్యాని చూపిస్తుంది.

### సమస్యలు


- వేళ్లన్నీ ముడుచుకుని పోయి ఉండటం
- కండరాలు బిగుసుకుపోయి ఉండటం

### చేయదగిన పని

- క్రింది పటం చూడండి. రంధ్రం ఉన్న చెక్కను తీసుకోండి. ఆ రంధ్రంలో ఎలా వేలు పెట్టాలో చూపించండి. దాని నుండి వేలుని బయటికి తీయటం కూడా చూపించండి. తర్వాత శిశువుచే అదే కృత్యం చేయించండి.



- ఒక కార్ట్‌బోడ్‌లో ఒక రంధ్రం చెయ్యండి. దానిలో మీ చూపుడు వేలు దూర్చి దాన్ని అటు, ఇటూ ఊపండి.



అపుడు శిశువు మీ వేలుని తాకటానికి ప్రయత్నిస్తుంది. అప్పుడు మీ వేలిని రంధ్రంలోనుండి తీసెయ్యండి. దాంతో శిశువు మీ వేలుని అనుసరిస్తూ రంధ్రంలో తన వేలుని పెడ్తుంది.



అపుడు ఆ కార్డుబోడ్‌ని ఒకవైపుకు తిప్పండి. శిశువు తన వేలుని కార్డ్‌బోర్డ్ బయట చూసి వింత అనుభూతిని పొందుతుంది.

**సూచన :** ఈ కృత్యం వల్ల శిశువు తన చూపుడు వేలుని మిగిలిన వేళ్ల నుండి దూరం చేసే సామర్థ్యం వస్తుంది. ఇలాంటివే మరికొన్ని కృత్యాలు చేయించండి.

**చూపుడు వేలుకదలికల్ని మిగిలిన వేళ్లనుండి వేరుచేసే మరికొన్ని కృత్యాలు**



- టెలిఫోను నెంబర్లు నొక్కటం



- ఇసుకలో గీతల్ని చూపుడు వేలుతో గీయించటం

- వేలుతో పెయింటింగ్ చెయ్యటం




- దుస్తుల్లోని గుండీలు నొక్కటం




- విద్యుచ్ఛక్తితో నడిచే ఆటబొమ్మల స్విచ్ నొక్కటం




- గోరు పపిట్‌లతో ఆడుకోవటం



- అలాగే కీబోర్డ్, టైప్‌రైటరు, కంప్యూటర్ అక్షరాల్ని నొకటం.



- ఒక చిన్న పరీక్షనాళికలో తినే వస్తువులు (చాకలెట్, టాఫి, పల్లీ గింజలు) ఉంచి వాటిని బయటికి తీయటానికి శిశువు చూపుడు వేలును పరీక్ష నాళికలో పెట్టి ప్రయత్నిస్తాడు.



## అంశం 8 శిశువు గోళీల లాంటి చిన్న వస్తువుల్ని బొటనవేలు, తర్వాత రెండు వేళ్లతో పట్టుకుంటుంది.

### వయస్సు 8-10 నెలలు

### సాధారణంగా




శిశువు 8-10 నెలల మధ్య వస్తువుల్ని బొటనవేలు తర్వాత రెండు వేళ్లతో పట్టుకుంటుంది. అలాగే వేర్వేరు వస్తువుల్ని వేర్వేరు పద్ధతుల్లో పట్టుకుంటుంది. చాలా చిన్న చిన్న వస్తువుల్ని పట్టుకోవటంలో కౌశలాన్ని సాధిస్తుంది.

### ప్రాముఖ్యత

గోళీలు లాంటి వస్తువుల్ని బొటనవేలు తర్వాత రెండు వేళ్లతో శిశువు పట్టుకోగలిగితే పెద్దయ్యాక పెన్సిల్‌ను పట్టుకుని రాసే నైపుణ్యం కలుగుతుంది.


### సమస్య



- చిన్న వస్తువుల్ని బొటనవేలు, రెండువేళ్లతో పట్టుకోలేకపోవటం
- బొటనవేలిని సరిగా మడవలేకపోవటం
- వేళ్లను ఒకదాని నుండి మరొకటి దూరంగా ఉంచలేకపోవటం
- బొటన వేలు ప్రక్కనున్న రెండు వేళ్లు సరిగా మడవలేకపోవటం.

### చేయదగిన పని

- చిన్న చిన్న తినుబండారాలు (బూంది, మరమరాలు లాంటివి) ఒక పళ్లెంలో పెట్టి శిశువు ముందు ఉంచండి. వాటిలో ఒక్కోదాన్ని ఎలా తీసుకోవాలో చూపించండి. (బొటన వేలు, తర్వాత రెండు వేళ్లతో). తర్వాత శిశువు బొటనవేలు, తర్వాత రెండు వేళ్లను పట్టుకుని వాటిని ఎలా పట్టి ఎత్తాలో సహాయం చెయ్యండి.




- జిగురుతో వేలికి అంటుకునే ఆహారపదార్థాల్ని (ఎండు ద్రాక్ష, బెల్లం పాకంలో వేసిన మరమరాలు మొ॥) ఉపయోగించి శిశువు పైకృత్యంలో చిన్న వస్తువుల్ని తీసిన ప్రతిసారి బహుమతిగా ఇవ్వండి.

జాగ్రత్త :


తినుబండారాలు పెద్దవిగా ఉండకూడదు. అవి చిన్నగా, మెత్తగా ఉండాలి. శిశువు వాటిని నోట్లో వేసుకున్నపుడు లాలాజలంతో ఇంకా మెత్తగా అయిపోవాలి. ఒకేసారి ఎక్కువ తినుబండారాల్ని నోట్లో వేసుకోకుండా చూడాలి. లేకపోతే శిశువు గొంతులో ఇరుక్కుపోయి అపాయం కలుగవచ్చు.

- నేలపై చిన్న పూసల్ని ఉంచి శిశువును వాటిని తీసి మీకు ఇవ్వమని అడగండి.



- మూడు వేళ్లకు టేపు అంటించి వాటిని ఉపయోగించలేకుండా చెయ్యండి. శిశువు వస్తువుల్ని సరిగా తీస్తే మెచ్చుకోండి. మళ్ళీ మళ్ళీ చెయ్యండి.







- పెన్సిలును శిశువు చేతిలోని మూడు వేళ్లతో పట్టుకునేటట్లు సహాయపడండి. కాగితంపై వ్రాసేటట్లు చెయ్యండి. పెన్సిల్‌ను సరిగా పట్టుకుని శిశువు కాగితంపై ఏదైనా గీస్తే, దాన్ని అభినందించండి.



- గోధుమపిండి ముద్దను తీసుకోండి శిశువుకి ఆ ముద్దలో బొటనవేలు, తర్వాత రెండు వేళ్లతో ఎలా రంధ్రాలు చెయ్యాలో చూపించండి. శిశువుకి ఆటవస్తువులు ఆకారం పెద్ద వాటినుండి చిన్నవాటికి తగ్గించండి. అపుడే హస్తంతో కాకుండా వేళ్లతో చిన్న వస్తువుల్ని పట్టుకోవటం నేర్చుకుంటుంది.






- శిశువుకి తినుబండారాలు సైజు తగ్గిస్తూరండి. అపుడే శిశువు బొటనవేలు, తర్వాత రెండు వేళ్లతో చిన్న వస్తువుల్ని పట్టుకోవటం అలవాటు చేసుకుంటుంది.

# అంశం 9 శిశువు రంగు బలపాలు లేక చాక్‌పీస్ పట్టుకొని గీతలు గీయటానికి ప్రయత్నిస్తుంది. వయస్సు 10-11 నెలలు

## సాధారణంగా



శిశువు రాయటానికి, గీతలు గీయటానికి ప్రయత్నించే మొదట్లో రాసే పరికరాన్ని పైన పటంలో చూపినట్లు అరచేయి వేళ్ళ మధ్య పట్టుకుంటుంది. చెయ్యి అంతా దాన్ని పట్టుకున్నట్లు ఉంటుంది. ముంజేయి లోపలివైపుకి తిరిగి ఉంటుంది. ముంజేయి టేబులు మీద ఆనించబడదు. అందువల్ల ముంజేలు కండరాల కదలికవల్ల శిశువు గీతలు గీస్తుంది. చేయికూడా ఒక పరికరమైపోయి రాయటానికి కావలసిన కదకల్ని చెయ్యదు. కొంతకాలమైన తర్వాత శిశువుకి పెన్సిల్‌ని ఇంతకన్నా బాగా కదల్చి రాయగలగని తెలుసుకుంటుంది. మోచెయ్యి, కుడిభుజం స్థిరపరిచి చేతి కదలికల్ని సౌష్టవమైన విధంగా నియంత్రించగలుగుతుంది.

## ప్రాముఖ్యత

- చిన్న వస్తువుల్ని పట్టుకోటానికి చేతివేళ్లను పట్టకారు నమూనాలో శిశువు వాడుతుంది.
- శిశువు చేతికి రెండువైపులా వేళ్లను ఉంచుతుంది. అపుడు బొటనవేలు, చూపుడు వేలు మొనలను ఉపయోగించగలదు.
- కాగితంపై గీచే గీతలు, రాతలు నిజమైన రాతకు ముందు వచ్చే నైపుణ్యంగా భావించవచ్చు

## సమస్య

- చేతి బొటనవేలును స్థిరంగా ఉంచి వస్తువుల్ని పట్టుకోలేకపోవచ్చు
- శిశువు బొటనవేలు, చూపుడు వేళ్లలోని కీళ్లని మడచలేకపోవచ్చు.
- ముంజేతి ఎముకలను నియంత్రించలేకపోవటం




శిశువుకి ఒక కాగితం, రంగు బలపాలు ఇచ్చి వాటితో ఆడుకోవటానికి అవకాశం కల్పించండి. కాగితం మీద ఎలా గీతలు గియ్యాలో చూపించండి. అవసరమైతే భౌతికంగా సహాయం చెయ్యండి. అలా గీతలు గీయటం మొదలు పెట్టాక అపుడుప్పుడు కాగితం, రంగు బలపాలతో ఆటకార్యక్రమం ఏర్పాటు చేయండి. శిశువు ఏ ఏరకాలైన గీతలు గీస్తుందో చూడండి. లేకపోతే ఎలా గీతలు గీయాలో చూపించండి.

- శిశువుకి హానికల్గించని రంగుల్లో వేలిని అద్ది కాగితంపై చిత్రాలు గీయమని ప్రోత్సహించండి. కాగితం లాగే అద్దం, టేబుల్‌పైన కూడా గీయమనవచ్చు. కావలసిన సహాయం చెయ్యండి. క్రమంగా సహాయం తగ్గించండి. ఇలా వేళ్లతో పెయింటు ఉపయోగించి బొమ్మలు, ఆకారాలు గీయటం తెలుసుకుంటుంది. తర్వాత చాక్‌ముక్క, రంగు బలపాలతో ఇదే కృత్యం చేయించవచ్చు.



- శిశువుకి పెయింటు, బ్రష్, కాగితం ఇచ్చి బ్రష్‌ను పెయింటులో ముంచి గీతలు, గుర్తులు కాగితంపై గీయమని చెప్పండి.





- పొడుగైన రంగుబలపం లేదా మార్కింగ్‌పెన్ తీసుకుని శిశువు చేతివేళ్ల మధ్య ఉంచి మీ చేత్తో దాన్ని పట్టుకుని కాగితంపై గీతలు నమూనాలు గీసేటట్లు చెయ్యండి.





- పైవిధంగా గీతలు గీసే కార్యక్రమంలో మీరు శిశువుకి సహాయం చెయ్యటం తగ్గించండి. అలాచేసి శిశువు తనకు తానుగా గీతలు ఆకారాలు గీచేటట్లు చెయ్యండి. శిశువు మంచిగా చేసినపుడు మెచ్చుకోండి, బహుమతి ఇవ్వండి.

వేలుని పెయింట్‌లో ముంచి ఆకారాలు తయారు చేయించండి. అలాగే దారాలు, బట్టను ఉపయోగించేటట్లు చెయ్యండి. శిశువును చక్కెర, ఉప్పుపొడి, ఇసుకలో కూడా గీతలు ఆకారాలు గీయమని చెప్పవచ్చు. ప్రకాశవంతమైన రంగు కాగితాలపైన గీయించటం లాభదాయకం.

# అంశం 10 శిశువు ఒకసారికి ఒక పుస్తకంలోని 2 లేక 3 పుటలను త్రిప్పగలదు వయస్సు 10-11 నెలలు

## సాధారణంగా



- శిశువు ఇంట్లోని వారు చేసే పనుల్ని అనుకరించే కృత్యాల్లో పేపరు, పుస్తకాలు, వార్తాపత్రికల్ని చూడటం ఒకటి.



- శిశువు తన తండ్రి వార్తాపత్రిక చదవటం చూసి తనుకూడా ఒక కాగితాన్ని చదివినట్లు అనుకరిస్తే లేదా తన అక్క / అన్న బడిపుస్తకాల్ని చదవటం గమనించి పుస్తకాల పుటలు తిప్పటం నేర్చుకుంటుంది. ఇది 10-11 నెలల వయస్సులో జరుగుతుంది. శిశువు ముఖ్యంగా రంగురంగులు బొమ్మలున్న పుస్తకాలంటే ఆసక్తి చూపిస్తుంది.



- పుస్తకాల పుటల్ని తిప్పే సమయలలో శిశువు పేపరు స్పర్శ అంటే ఎక్కువ ఇష్టపడుతుంది. అలాగే పేపరు చింపటానికి కూడా ఇష్టపడుతుంది. మొదట్లో మోటుగా 2 లేక 3 పుటలు ఒకేసారి తిప్పేస్తారు. తర్వాత ఒక్కో పుట త్రిప్పటం నేర్చుకుంటారు.

- ఈ కృత్యం శిశువు జ్ఞానరంగ సామర్థ్యాలైన శ్రద్ధ, జ్ఞాపకశక్తిని పదునుపెట్టటానికి పనికివస్తుంది.
- ఒకచేతిని స్థిరంగా ఉంచి రెండవ చేతిని ఉపయోగించటానికి సహాయపడుతుంది.
- శిశువుకి దృశ్యాల్ని జ్ఞాపకముంచుకునే శక్తి అభివృద్ధి చెందుతుంది. రెండు కొలతలున్న వస్తువుల్ని గుర్తించటం, మూర్తమైన వాటి నుండి అమూర్త భావనల్ని తెలుసుకుంటుంది.
- భాషా నైపుణ్యాలు అభివృద్ధి చెందటానికి సహాయపడుతుంది. శిశువు పటాల్ని గుర్తిస్తుంది. ఉచితమైన శబ్ధాల్ని చేస్తుంది. తర్వాత పదాల్ని ఉపయోగిస్తుంది.


### సమస్య

- శిశువు తన వేళ్లకండరాల్ని సరిగా వంచలేకపోవచ్చు. దాని వల్ల వస్తువుల్ని పట్టుకోలేకపోవచ్చు.
- ముంజేయి, చెయ్యిలోని వేళ్లలోని ఎముకల్ని కావలసినంత కదల్చలేకపోవచ్చు.


## చేయదగిన పని



- మీ శిశువుని దగ్గర కూర్చోపెట్టుకొని పుస్తకంలోని కథలు చదివి వినిపించండి. అందులో భాగంగా పుస్తకంలోని పుటలు త్రిప్పిటం చూపించండి. తర్వాత శిశువుని పుటలు త్రిప్పమని చెప్పండి. అవసరమైతే చేసి చూపండి. క్రమంగా మీరు చదువుతుంటే పుటలు త్రిప్పేలా సహాయం చెయ్యండి.



- శిశువుకి పాత వారపత్రికలు మొ॥ ఇవ్వండి. వాటితో ఆడుకోనివ్వండి. పనికిరాని కార్డు బోర్డులతో పుస్తకాన్ని తయారు చేసి దానిపై రంగురంగుల బొమ్మలు అతికించండి.





- ఒక నోట్‌బుక్ కాగితాలపై తినుబండారాల్ని టేపు ఉపయోగించి అతికించండి. శిశువు ముందే ఈ పని చెయ్యండి. పుస్తకాన్ని శిశువుకి ఇచ్చి దాని పుటలలో ఉన్న తినుబండారాలను కనుక్కోమని ప్రోత్సహించండి.




- శిశువుకి ఇష్టమైన ఏదైనా పుస్తకం తీసుకోండి దానిలోని కుక్క బొమ్మను చూపమని చెప్పండి. అప్పుడు శిశువు పుటలు తిప్పితే అభినందించండి.

# అంశం 11 శిశువు ఒక వస్తువుపై మరోవస్తువు పెడుతుంది.

## వయస్సు 12-14 నెలలు

### సాధారణంగా





- ఒక వస్తువుపై మరొక వస్తువును పడిపోకుండా సమతుల్యంగా ఉంచటం ఒక సామర్థ్యమే. శిశువు ఆటలాడుకునేటప్పుడు ఆటవస్తువుల్ని ఒక దానిపై ఒకటి పెడ్తుంది. ఒక్కోసారి సరిగా పెట్టలేకపోతుంది. అలాగే తన ఆటవస్తువులతో శిశువు రకరకాలుగా వాడుతుంది. అంటే విసిరివేయటం, ఎవరైనా వేసిన వస్తువుని పట్టుకోవటం, కొట్టటం, అమర్చటం మొదలైనవి.





- ఇలా శిశువు ఒకవస్తువుపై మరోవస్తువు పెట్టటమనే నైపుణ్యం పెద్దవస్తువులు క్రింద, చిన్న వస్తువుల్ని పెద్దవాటిపైన పెట్టటం, ఒకే రకమైన ఆకారాలు ఉన్న వస్తువుల్ని పేర్చటం, ఒకే కొలతలున్న వాటిని ఒకదానిపై మరొకటి పెట్టటం నేర్చుకుంటుంది.

### సమస్య

- మణికట్టు దగ్గర, వేళ్లలో సరైన కదలికలు లేకపోవటం.
- ముంజేయి సరైన స్థానంలో ఉంచి వేళ్లతో వస్తువుని స్థిరంగా ఉంచటం చెయ్యలేకపోవటం.


## ప్రాముఖ్యత

- శిశువు సున్నితమైన చలనాలున్న కృత్యాల్లో సామర్థ్యాన్ని అభివృద్ధి చేస్తుంది.
- శిశువు ఆటవస్తువుల్ని సర్దడం, ప్రణాళిక ప్రకారం అమర్చటం చెయ్యగలదు.
- శిశువు ఘనరూపం (మూడు కొలతలున్న) గల ఆటవస్తువుల్ని అర్థంచేసుకోగలదు.
- ఈ నైపుణ్యం భావాత్మక, జ్ఞానరంగ, జ్ఞానేంద్రియ, చలనాత్మక నైపుణ్యాలను సమన్వయం చెయ్యటానికి సహాయపడుతుంది.


## చేయదగిన పని

- వేర్వేరు ఆకారాలు, కొలతలు ఉన్న వస్తువుల్ని శిశువు పట్టుకోవటానికి శిక్షణ ఇవ్వండి.


ఉదా : ప్లాస్టిక్ చెక్క దిమ్మెలు, రింగులు చిన్న పాత్రలు మొ॥




- అలాపట్టుకున్న వస్తువుల్ని స్వచ్ఛందంగా వదిలిపెట్టటం నేర్పించండి.



- అవసరమైతే శిశువు మణికట్టు దగ్గర పట్టుకొని స్థిరత్వాన్ని కల్గించండి.






- శిశువు పట్టుకొన్న వస్తువుల్ని ఒక పాత్రలోపడేటట్లు వదలనీయండి.
- వేళ్లకు బలంకల్గించే వ్యాయామాలు చేయించండి.
- వేళ్లపై నియంత్రణ సాధించటానికి శిశువు కేరంస్ ఆట ఆడనివ్వండి. అలాగే పటంలో చూపినట్లు మెట్లపై వేళ్లు ఎక్కే ఆట ఆడించండి.

# అంశం 12 శిశువు తనకు తానుగా కాగితంపై నిర్లక్ష్యమైన గీతలు గీస్తుంది. వయస్సు 12-14 నెలలు

## సాధారణంగా



శిశువు మొదట్లో పెన్సిల్‌ని అరిచేయి తాకేటట్లు పట్టుకుంటుంది. (మొదటి పటంలో లాగా). తర్వాత చూపుడు వేలు, బొటనవేలు, మరో వేలితో పెన్సిల్‌ను పట్టుకోవటం అలవాటు చేసుకుంటుంది. నిర్లక్ష్యమైన గీతలు గీయటం వల్ల తర్వాత రోజుల్లో రాతకుసంబంధించిన పరిపక్వమైన గుర్తుల్ని రాయటానికి ఉపయోగపడుతుంది. క్రమంగా మూడువేళ్లతో పెన్సిల్‌ను పట్టుకునే నైపుణ్యానికి దోహదపడుతుంది.

## ప్రాముఖ్యత

శిశువు పెన్సిల్ / పెన్ మూడు వేళ్లతో పట్టుకోవటం మొదలు పెట్టగానే కాగితంపై గీతలు గీయటానికి ఆసక్తి చూపుతుంది. శిశువు తండ్రి జేబు నుండి గానీ, అన్న / అక్క పెన్సిల్ పెట్టె నుండి గానీ పెన్సిల్ / పెన్నుల్ని తీసుకొని గీతలు గీయటం తరచుగా చూస్తాము. ఎంతో సృజనాత్మకమైన గీతలు గియ్యాలనుకున్నా పిచ్చిగీతలేగీస్తుంది. మొదట్లో సరైన పట్టులేకపోయినా క్రమంగా, సరిగా పట్టుకోవటం అలవడుతుంది. అలాగే మొదట్లో పెద్దపెద్ద రంగు బలపాలు పట్టుకోగలిగినా, తర్వాత సన్నగా ఉండే పెన్సిల్ లాంటివి పట్టుకోగలుగుతుంది. శిశువులు గీతలు గీయటానికి అత్యంత ప్రియమైన వస్తువులు పలక, బలపం లేదా చాక్‌పీస్ అని చెప్పవచ్చు.

## సమస్య

- శిశువు బొటన వేలుని సరిగా నియంత్రించలేకపోంటం
- బొటనవేలు, చూపుడు వేళ్ల కీళ్లను సరిగా వంచలేకపోవటం
- చిన్న వస్తువుల్ని వేళ్ల కండరాలలో సరిగా పట్టుకోలేకపోవటం

## చేయదగిన కార్యం





➡ పైన పటంలో చూపినట్లు లావుగా ఉండే పెన్సిల్ / రంగు బలపం ఉపయోగించండి. తెల్లకాగితాన్ని టేబులుపై పెట్టి టేపుతో కదలకుండా చెయ్యండి. కాగితంపై ఒక గుర్తుపెట్టి శిశువును ఒక సరళరేఖ గీయమనండి. కాని శిశువు అదే విధంగా గీయలేకపోవచ్చు. శిశువు ప్రయత్నాల్ని అభినందించండి. మెచ్చుకోండి.






➡ పైన పటంలో ఉన్నట్లు పెద్ద / పొడవైన గీతలు కాగితం అంతా గీయండి. శిశువును అనుకరించనీయండి. మీరు గీచిన తర్వాత రంగుబలపం ఇచ్చి శిశువు గీచేటట్లు దాని చెయ్యిపట్టుకొని సహాయపడండి. ఇలా చేస్తూ శిశువుని ప్రోత్సహిస్తూ మీసహాయాన్ని తగ్గిస్తూ శిశువు గీతలు గీచేలా చెయ్యండి. తర్వాత మీ వేలు మాత్రమే కాగితంపైన గీతగీచినట్లు చూపండి.



- మామూలు తెల్లకాగితాలు చాలవనుకుంటే వార్తా పత్రికలపై శిశువుచే గీతలు గీయించవచ్చు వాటి సైజు క్రమంగా తగ్గించండి. శిశువు గీతలుగీయటానికి ఉత్తేజపరిచే చాకుముక్క, నల్లబల్ల, రంగులు, మ్యాజిక్ పలకలు మొ।। మీరు ఉపయోగించవచ్చు.



- శిశువు నిలబడే గీతలు గీయాలనుకుంటే, కాగితాన్ని గోడమీద / అల్మారా మొదలైన వాటిపై అతికించవచ్చు. అవసరమైన రంగుబలపాల్ని కరిగించి రంగు దిమ్మెలుగా మార్చి శిశువు సులభంగా పట్టుకుని గీతలు గీచేటట్లు చెయ్యవచ్చు.




- శిశువు వేళ్లతో గీతలు గీయాలనుకుంటే వేళ్ల రంగులు, కుంకం, షేవింగ్ క్రీము వాడవచ్చు.


# అంశం 13 శిశువు బంతిని ఒక దిక్కుగా పైకి విసురుతుంది.

## వయస్సు 12-14 నెలలు

### సాధారణంగా


**బంతితో ఆడుకోవటం**







- బంతిని అనుసరించటం, పట్టుకోవటం, తనతో తానే ఆడుకోవటం

- తోటి ఆటగాడికి బంతిని తిరిగి పంపగలగటం




- మరో శిశువు తన వైపుకి పంపిన బంతిని అందుకోగలగటం.







- బంతిని మోటుగా పైకి గాలిలోకి విసరగలగటం

- తనతో ఆటలాడే శిశువు వైపు బంతిని విసరగలగటం





- ఒక నిర్ణీత ఎత్తులో (ఛాతి లేక కాళ్లు) బంతిని సమాతరంగా విసరగలగటం



- బంతిని తలకుపైన విసరటం (30 నెలల వయస్సులో)

శిశువు బంతిని విసరటానికి ముందు దాన్ని తన్నటం నేర్చుకుంటుంది. అంటే మోటు చలన నైపుణ్యం తర్వాత సున్నితమైన చలన నైపుణ్యం లభిస్తుందన్నమాట. ముందు బంతిని దొర్లించటం, అందుకోవటం, తర్వాత బంతిని విసరటం, పట్టుకోవటం. మొదటి స్థాయిల్లో శిశువు మోచెయ్యి చలనాన్ని ఉపయోగిస్తాడు. ఆ చలనం తొయ్యటంలా ఉంటుంది. శిశువు శరీరాన్ని సమతుల్యం చెయ్యటానికి వెనక్కి జరుగుతుంది. మొండెంని త్రిప్పదు. బంతివిసిరేటప్పుడు కాళ్లు ఒకే తలంలో ఉంచి మొండాన్ని నిటారుగా ఉంచుతుంది. అలాగే కాళ్లు కూడా కదలకుండా ఉంచుతుంది.

## ప్రాముఖ్యత

శిశువులకు బంతితో ఆడుకోటానికి ఆసక్తి చూపిస్తారు. వేర్వేరు సైజుల్లో వేర్వేరు రంగుల్లో బంతులు అన్ని వయసులోని పిల్లల్ని ఆకర్షిస్తాయి. అవన్నీ తల్లిదండ్రుల్ని, శిశువుల్ని ఆడుకునేందుకు అనుకూలమైనవి.


శిశువులు బంతిని విసరటంలో ఎక్కువ నైపుణ్యం చూపించరు. కానీ ఆరునెలల వయస్సులో శిశువులు వస్తువుల్ని విసిరేస్తుంటారు. వస్తువుల్ని ఊపుతున్నపుడు అకస్మాత్తుగా ఇలా చేస్తుంటారు.

సాధారణంగా శిశువులు వస్తువుల్ని చేతికంటే క్రిందగా విసరటం నేర్చుకుంటారు. అలాగే 75% పిల్లలు 22 నెలల వయస్సులో తలకంటే ఎత్తుగా బంతిని విసరగలరు.


## సమస్య

- భుజం స్థిరంగా ఉంచటం, మోచెయ్యిని సాగదీయటం చెయ్యలేకపోవటం.
- మోచెయ్యి కీలును స్థిరంగా ఉంచటం, వేళ్లు, బొటనవేలు సరిగా సాగదీయలేకపోవటం
- మొండెం, చేతులకదలికలో సమన్వయం లేకపోవటం
- దూరాన్ని, వేగాన్ని, నిర్ధిష్టత కొలవలేకపోవటం.


## చేయదగిన పని



- మొదట్లో తేలిక బంతులు, సులభంగా పట్టుకునేవి, తర్వాత ఫుట్‌బాల్, తర్వాత చిన్న, గట్టి బంతులు ఉపయోగించి విసరటం, పట్టుకోవటం నేర్చుకున్నాక రింగ్ (tenni-koit) ఆడటం నేర్పించండి.
- పైన పటంలో చూపినట్లు శిశువు వెనుకకూర్చోండి బంతిని లేదా కదిలే బొమ్మ (కారు లాంటిది)ను ముందుకు తొయ్యటం చేయించండి. ఈ కృత్యం వల్ల వస్తువుల్ని బలం ఉపయోగించి కదల్చవచ్చని శిశువు తెలుసుకుంటుంది.





- శిశువు ముందువైపు కూర్చోండి. శిశువుకు దగ్గర బంతిని ఉంచి దాన్ని మీ వైపుకి తొయ్యమని చెప్పండి. సరిగా తోస్తే శిశువుని అభినందించండి. శిశువు ఏదైన ఇష్టం లేని వస్తువుని వద్దనుకొని విసర్జించేటప్పుడు గమనించండి.







- మొదటిపటంలో చూపినట్లు బంతిని విసిరి చూపించండి. విసిరేస్తున్నానని చెప్పండి. శిశువు కూడా అలాగే బంతిని విసరమని చెప్పండి. మీరు విసరటం తలపైకి గానీ, చేతికన్నా క్రిందగానైనాకావచ్చు. శిశువు చేతికి బంతిని ఇచ్చి తన ముంజెయ్యి బలం అంతా ఉపయోగించి విసరమని చెప్పండి.





- శిశువుకి బంతిని ఇచ్చి మీరు కొంచెందూరంగా జరిగి మీ వైపుకి విసరమని చెప్పండి. పై పటం చూడండి. అలాగే బంతిని ఒక టబ్‌లో పడేటట్లు విసరమనండి. క్రింది పటం చూడండి. అవసరమైతే ముందు మీరు చూపించి శిశువుని అభ్యసించమని చెప్పండి.






- శిశువు చేతికి టెన్నిస్ బాల్ ఇవ్వండి. దాన్ని ఎలా విసరాలో చూపించండి. శిశువుని విసరమని చెప్పండి. మీరు కొంచెం దూరం జరగండి. శిశువుని సరైన గురి చూసి విసరటం అలవాటు చేయించండి.





- ఒక సంచిని వేలాడదీయండి. ఆ సంచిని తాకేటట్లు శిశువును బంతిని చేతి కిందుగా విసరమనండి.

### సూచన

### పట్టుకోవటం


విసరడానికన్నా పట్టుకోవటానికి ఎక్కువ దృష్టి-చెయ్యి సమన్వయం అవసరమవుతుంది. శిశువు పట్టుకునే ప్రయత్నంలో కదులుతున్న బంతిని ఆపటానికే ఎక్కువ శ్రద్ధ చూపుతుంది. సుమారు 3 సం॥ వయస్సులో శిశువు గాలిలోకి విసరిన వస్తువుని విజయవంతంగా పట్టుకుంటుంది.





# అంశం 14 శిశువు బియ్యం గింజలు దారంలాంటి చిన్న వస్తువుల్ని పట్టి ఎత్తగలుగుతుంది. వయస్సు 12-14 నెలలు


## సాధారణంగా



బొటనవేలు, చూపుడువేలు మొనలకు ఒకదానికి ఎదురుగా ఒకటి చేర్చి శిశువు చిన్న వస్తువుల్ని పట్టుకొని ఎత్తుతుంది. మొదట్లో బొటనవేలుతో రెండుమూడు వేళ్లతో వస్తువుల్ని పట్టి ఎత్తుతుంది. తర్వాత బొటనవేలు, చూపుడు వేళ్లతోనే వస్తువుల్ని పట్టుకోవటం నేర్చుకుంటుంది.

## ప్రాముఖ్యత

- శిశువులు పెరిగేకొద్దీ వాళ్లకు తెలుసుకోవాలనే కోరిక పెరుగుతుంది. అపుడు వాళ్ల జ్ఞానేంద్రియాలు చురుకుగా పని చేస్తాయి. వాళ్ల శ్రద్ధ సున్నితమైన, క్లిష్టమైన వివరాలపై కేంద్రీకృతమై సాధారణమైన వాటిపై అశ్రద్ధ ఏర్పడుతుంది.




- శిశువులు పేపరు ముక్కలు, దారం లాంటిపై శ్రద్ధ చూపిస్తారు. చేయి, వేళ్ల సమన్వయం చెయ్యగల సామర్థ్యం పొందుతారు. ఈ సమర్థ్యాలు శిశువు తర్వాత చేసే ఎన్నోపనులకు ఆధారం అవుతుంది.

## సమస్య

- వేళ్లు సరిగా ఉపయోగించలేకపోవటం
- బొటనవేలు, చూపుడు వేలు కీళ్లను సరిగా కదలించలేకపోవటం
- బొటనవేలు, ఇతర వేళ్లతో నొక్కి వస్తువుల్ని పట్టుకోలేకపోవటం


## చేయదగిన పని



- మరమరాలు, చిన్న బూంది లాంటి తినుబండారాలను ఒకొక్కటిగా పట్టి ఎత్తటం ప్రోత్సహించండి.





- సంచికి ఉన్న జిప్‌ను శిశువు తెరవటం మూయటం చేయించండి.
- అలాగే ట్యూబులో ఉన్న పేస్ట్ బయటికి రావటానికి బొటనవేలు చూపుడు వేళ్లతో నొక్కటం చేయించండి.



- ప్రక్కన పటంలో లాగా బంకమన్ను, రొట్టెల పిండిముద్దను పిసకటం, దానిలోనికి రెండు వేళ్లను పోనివ్వటం చేయించండి.


# అంశం 15 శిశువు మూడు చెక్కదిమ్మెలను ఒకదానిపై మరొకటి ఉంచుతుంది. వయస్సు 14-17 నెలలు

## సాధారణంగా



ఒక వస్తువుపై మరొకటి పెట్టటం ఒక సామర్థ్యం. చాలాసార్లు ఆ వస్తువులు ఒకదానిపై మరొకటి ఉండక క్రింద పడిపోతూ ఉంటాయి. మళ్లీ మళ్లీ ప్రయత్నించి శిశువు ఈ సామర్థ్యాన్ని పొందుతుంది. పట్టుకోవటం, సరైన స్థానంలో వదిలిపెట్టటం ద్వారా శిశువు ఈ సామర్థ్యం పొందుతుంది.


శిశువు ఒకవస్తువుపై మరొకటి పెట్టి అది పడిపోయి చేసే శబ్దాన్ని వాళ్లు ఆస్వాదిస్తారు. తర్వాత ఒక వస్తువుపై మరొకటి పెట్టి చాలా ఆనందిస్తారు. ఈ నైపుణ్యం నిదానంగా స్థిరంగా పెంపొందుతుంది. దీనికి తల్లిదండ్రుల ప్రోత్సాహం, అభ్యసన అనుభవాలు కల్పించటం ముఖ్యం.



### సమస్య

- శిశువు స్వచ్ఛందంగా వస్తువుల్ని పట్టుకుని వదిలిపెట్టటం చెయ్యలేకపోవచ్చు.
- ఈ కృత్యంలో మణికట్టు దగ్గర కండరాలను సాగదీయలేకపోవటం
- వస్తువుల్ని ఒక దానిపై ఒకటి పెట్టలేకపోవటం.


## చేయదగిన పని







(అ) చెక్కదిమ్మెలతో శిశువును కొన్ని నిమిషాలు ఆడుకోనివ్వండి. ఒక భవనాన్ని నిర్మించబోతున్నానని చెప్పండి. మూడు, నాలుగు దిమ్మెలలో భవనం నిర్మించిన తర్వాత వాటిని క్రింద పడేయండి. మరల నిర్మించండి. అలాంటిదానే శిశువును చెయ్యమని చెప్పండి.






(ఆ) రెండు-మూడు దిమ్మెలతో ప్రారంభించండి. శిశువు స్పంధించకపోతే తగిన సహాయం చెయ్యండి. శిశువు సరైన ప్రయత్నం చేసినపుడల్లా అభినందించండి.






(ఇ) ఇదే కృత్యాన్ని చెప్పుల డబ్బాలు, ప్లాస్టిక్ పాత్రలు, ఖాళీ అగ్గిపెట్టెలు, పుస్తకాలతో చేయించండి.

# అంశం 16 శిశువు నిర్లక్షంగా గీసే గీతల్ని సరళరేఖల్ని గుర్తించగలుగుతుంది. వయస్సు 18-22 నెలలు

## సాధారణంగా



శిశువు పెన్సిల్‌ని పట్టుకోగలిగిన వెంటనే గీతలు గీయటం ప్రారంభిస్తుంది. అలా రాసిన గీతలు శిశువుల చేతిరాతగా మారుతుంది. గీతలు ఒక దిశ లేకుండా ఉంటాయి. కొన్ని సరళరేఖలైతే మరికొన్ని వక్రరేఖలుగా ఉంటాయి. కాని చేతిరాత అలవడేటప్పటికి గీతలు నిటారుగా లేక వంకరగా లేక భూమికి సమాంతరంగా లేక వివేకవంతంగా ఉంటాయి.

చెప్పకుండానే గీతలు గీచే శిశువులు గీతలకు, సరళరేఖకు మధ్య బేధాన్ని గుర్తిస్తారు. చేతిరాతకు చెయ్యి, శ్రద్ధల అనుసంధానం కావాలి. అలా గీతలు గీయటం వారికి ఆనందాన్నిస్తాయి.


## సమస్య

- వేళ్లను విడివిడిగా కదలించలేకపోవటం
- రాసే పరికరాన్ని సరిగా పట్టుకోలేకపోవటం
- కండరాలు బిగుసుకుపోవటం, వేళ్లను కదల్చలేకపోవటం, వేళ్లను కావలసినంతగా కదల్చలేకపోవటం మొ॥

## చేయదగిన పని


గీతలు గీయటానికి చేతిలోని రాసే పరికరం సరిగా పట్టుకొని కదల్చటం మొదటి మెట్టు.
ఈ నైపుణ్యాన్ని అభివృద్ధి చెయ్యటానికి

- ప్రక్క పటంలో చూపినట్లు చిన్న పట్టకారుతో చిన్న చిన్న తినుబండారాలను (కిస్‌మిస్ లాంటివి) పట్టి ఎత్తటం చేయించండి.





- శిశువు తన బొమ్మలను చిన్న చిన్న తినుబండారాలను తినిపించటం నేర్పి చేయించండి. (ఆ బొమ్మలకు తెరుచుకున్న నోరు ఉండాలి).




- అరచేతిలోని తాళం చెవిని వేళ్లమధ్యకు తెప్పించండి (పైన పటంలో చూడండి)
- కాగితంపై చుక్కలు పెట్టి వాటిని పెన్నుతో కలిపించండి.
- బొటనవేలు, చూపుడువేళ్లతో టూత్‌పేస్ట్ పిండటం చేయించండి.

# అంశం 17 శిశువు తలుపులకు ఉండే గుండ్రని గుబ్బను త్రిప్పగలదు

## వయస్సు 22-25 నెలలు


### సాధారణంగా

శిశువు తన చేతిని ఎంత నిర్దిష్టంగా, సమర్థవంతంగా ఉపయోగిస్తుందో అంత బాగా పనులు చెయ్యగలదు. ఆటవస్తువులు, ఇసుక, నీరు ఆహారపదార్థాలు మొ॥ ఉపయోగించటం వల్ల ఎన్నో విషయాలు నేర్చుకుంటుంది. వస్తువుల్ని తొయ్యటం, లాగటం, ఒక చేతినుండి మరోదానికి మార్చటం, కొట్టటం మొ॥ చేస్తూ బొమ్మపై తనచర్య ఎలాంటి ప్రభావం కలుగుతుందో తెలుసుకొంటుంది.






సీసాల మూతలను త్రిప్పటం ఒక ప్రధాన నైపుణ్యం



తలుపు గుబ్బలు



షెల్ఫు మీద ఉన్న వస్తువును తీయటం



కిటికి తలుపు తెరవటం

## ప్రాముఖ్యత

ఈ కృత్యంలో శిశువు చేతుల్ని సరియైన విధంగా కదల్చటంవల్ల అన్వేషణకు, ఆటల్లో పాల్గొనటానికి ఉపయోగిస్తుంది.

## సమస్య

- మోచేయి సరిగా వంచలేకపోవటం
- చేతితో సరైన పట్టు సాధించలేకపోవటం
- మోచేయి బలహీనంగా ఉండి సరిగా పనిచెయ్యలేకపోవటం

## చేయదగిన పని




ఒక గదిలోకి వెళ్లేటప్పుడు లేదా బయటికి వచ్చేటపుడు శిశువుని తలుపు తీయమని చెప్పండి. శిశువుకి ఏవైన ఇబ్బంది ఉంటే దాన్ని దూరం చెయ్యండి. తలుపు తెరవటం, మూయటం, తోయటం లేదా లాగటం ద్వారా చూపించండి, నేర్పించండి. తోయటం ద్వారా తెరుచుకొనే తలుపు తెరవటం సులభం.



తర్వాత సీసాల మూతల్ని శిశువు త్రిప్పుతూ తెరవటం అలవాటు చెయ్యండి. శిశువు కృత్యం సులభంకావటానికి కొన్నిరోజులు మూతను బిగుతుగా ఉండకుండా చెయ్యండి.




అలాగే శిశువు అరచేతిని పైకి పెట్టి దానిపై ఒక నాణెంను ఉంచుకోవటం, దాని మీది మరికొన్ని పెట్టటం చేయించండి. మొత్తం మీద ఎన్ని నాణాలు కిందపడకుండా చేతిలో పెట్టుకోగలదో చూడండి.

# అంశం 18 శిశువు పుస్తకంలోని పుటల్ని ఒకొక్కటిగా త్రిప్పగలదు

## వయస్సు 22-25 నెలలు

### సాధారణంగా



పుస్తకంలోని పేజీలు తిప్పటం, నిర్లక్ష్యంగా గీతలు గీయటం, బొమ్మలు గీయటం మొ॥ సున్నితమైన చలనాలు. వీటికి చక్కని సమన్వయం కావాలి. ఈ కృత్యాలు శిశువు చేయబోయే విద్యాసంబంధ కృత్యాలకు నాంది అవుతాయి.


### ప్రాముఖ్యత

- ఈ కృత్యం వల్ల శిశువు వేళ్లతో పనిచెయ్యటం సాధ్యమవుతుంది.
- రెండు కొలతలున్న వస్తువుల్ని రెండిటిని గురించి శిశువు చెప్పగలదు.

### సమస్య


- శిశువు బొటనవేలుని సరిగా ఉపయోగించి వస్తువుల్ని ఇతర వేళ్లతో పట్టుకోలేకపోవటం
- చేతి కండరాల్ని, కీళ్లను, వేలికండరాల్ని, కీళ్లను సరిగా ఉపయోగించలేకపోవటం
- వేళ్లను వేరు వేరుగా చేసి అరచేతితో కలిపి ఉపయోగించలేకపోవటం

## చేయదగిన పని






- పైన పటంలో చూపినట్లు శిశువును మీకు దగ్గరగా కూర్చోపెట్టుకొని, పుస్తకంలోని పుటలు త్రిప్పుతూ బొమ్మల్ని చూపండి. అలాగే ఆ బొమ్మలు ఏమిటో చెప్పండి. అప్పుడపుడు పేజి సగానికే త్రిప్పి శిశువును పూర్తిగా త్రిప్పమని చెప్పండి. శిశువు అలా చెయ్యలేకపోతే మీరు చూపించి నేర్పించండి.




- శిశువుకి బొమ్మల పుస్తకాలు ఇచ్చి వాటిని వాడుకునేటట్లు చెయ్యండి. మీరు కథ చదువుతూ పేజీలు త్రిప్పే పని దానిచేత చేయించండి. అభినందిస్తూ మీకు సహాయం చేసినందుకు కృతజ్ఞతలు చెప్పండి.



- మందమైన కార్డ్‌బోడ్ పేజీలు ఉండే బొమ్మల పుస్తకాన్ని శిశువుకి ఇవ్వండి. పేజీలు త్రిప్పనివ్వండి. ఆ పుస్తకంలో తన ఫోటోను చూపించండి.

- శిశువుకి ఇష్టమైన పటాన్ని ఒక పుటకింద ఉంచి దాన్ని త్రిప్పి ఆ పటాన్ని చూసేటట్లు ప్రోత్సహించండి.






- శిశువుకి ఇష్టమైన బొమ్మలతో ఒక Scrapbook తయారు చెయ్యండి. ఆ పేజిలు సులభంగా త్రిప్పటానికి గుర్తులు పెట్టండి.

# అంశం 19 శిశువు ఆరు చెక్క దిమ్మెలను ఒకదానిపై మరోటి పెట్టగలదు

## వయస్సు 23-26 నెలలు

### సాధారణంగా



శిశువు భుజం, మోచెయ్యి, మణికట్టు యొక్క స్థిరత్వం వల్ల వస్తువుల్ని పట్టుకోవటం, ఉంచటం, వదలటం చేస్తుంది. ఈ కృత్యాల్లో దాని వేళ్లు సాగదీయటం జరుగుతుంది. వస్తువుల్ని పాత్రల్లో వేయటం, వదలటం సున్నితమైన నైపుణ్యంగా భావించాలి. ఇందువల్ల శిశువు ఒక చెక్క దిమ్మెపై మరొకటి చక్కగా పెట్టగలుగుతుంది.


### ప్రాముఖ్యత

- చేతిలో వస్తువును పట్టుకుని, వదిలివేయటం శిశువుకి కండరాలపైగల నియంత్రణ తెలుపుతుంది.
- భావాల, జ్ఞాన సంబంధ, గ్రహణశక్తి చలనశక్తిల సమన్వయం వల్ల శిశువులు ఈ నైపుణ్యాలు పొందగలరు

### సమస్య


- స్వచ్ఛందంగా పట్టటం, వదిలివేయటం చెయ్యలేకపోవచ్చు
- మణికట్టు సరియైన విధంగా సాగలేకపోవటం దానివల్ల వస్తువుని పట్టుకొనటం, వదిలివేయటం చెయ్యలేకపోవచ్చు.
- చెప్పినదాన్ని, కొలతలు, సరియైన దాన్ని తెలుసుకోలేకపోవటం.

### చేయదగిన పని




- సరిగా పెట్టె ఒక్కో దిమ్మెను చూచి శిశువును అభినందించండి.







- మూడో దిమ్మెపెట్టిన తర్వాత శిశువు ఆగిపోతే మరో (నాలుగవ) దిమ్మె ఇచ్చి మూడోదానిపైన పెట్టమని చెప్పండి. అవసరమైతే శిశువు చేయిపట్టుకొని ఈ పని చేయించండి. వీలైనన్ని సార్లు శిశువుని అభినందించండి.

- క్రమంగా మీరు చెప్పటంగానీ, సహాయంచెయ్యటంగానీ తగ్గించండి.







- ఈ కృత్యానికి చివరిదశను చూపే గుర్తు (నక్షత్రం) గోడపై అతికించండి. అంత ఎత్తు నక్షత్రం తాకే వరకు శిశువును దిమ్మెల్ని పెట్టమనండి.



- శిశువు తను నిర్మించిన భవనాన్ని కూల్చేయమనండి. శిశువు దాన్ని చాలాబాగా అస్వాదిస్తుంది.





- చెక్కదిమ్మెలలాగా శిశువును వేరే వస్తువుల్ని ఒకదానిపై మరోటి పేర్చమని చెప్పండి.
  ఉదా : పుస్తకాలు, స్పంజ్‌దిమ్మెలు, పాత్రలు, ప్లాస్టిక్ నాణేలు మొ॥

# అంశం 20 శిశువు నిటారుగా ఉన్న, అడ్డంగా ఉన్న గీతలను అనుకరించి గీస్తుంది. వయస్సు 26-30 నెలలు

## సాధారణంగా



బడిలో రాతలకు ముందు గీచే గీతల్లో శిశువు క్రింది క్రమాన్ని అనుసరిస్తుంది.

- నిర్లక్ష్యగీతల్లో నియంత్రణ
- వివేకవంతమైన గీతలు, చుక్కలు, గుర్తులు

## ప్రాముఖ్యత

తర్వాత శిశువులు నిటారుగా, అడ్డంగా ఉండే గీతలు గీయటం నేర్చుకుంటారు.

## సమస్య

- గీతలు గీయటానికి రాసే పరికరాన్ని పట్టుకునే సామర్థ్యం తగ్గిపోవచ్చు
- గీతల కొలత తెలుసుకోలేకపోవచ్చు
- వేలి కండరాలు బిగుసుకోపోవచ్చు, కలాన్ని సరిగా పట్టుకోలేకపోవచ్చు.

## చేయదగిన పని




- పైపటంలో లాగా శిశువుని మీ ముందు కూర్చోపెట్టుకోండి. ఒక కాగితంపై నిటారుగా ఉండే గీత ఎలా రాయాలో చూపండి. అలా గీస్తున్నపుడు జూ..... అనే శబ్ధం చెయ్యండి. అలాగే శబ్ధం చేస్తూ శిశువుని కూడా రాయమని చెప్పండి.






- మొదట్లో మీరు శిశువుకి కావలసిన భౌతిక సహాయం అందివ్వండి. క్రమంగా తగ్గించి శిశువు నైపుణ్యాన్ని పెంచటానికి ప్రయత్నించండి.







శిశువుని । గీయమని చెప్పండి. అలా రాయలేకపోతే ఒక కార్డుబోడ్‌లో । గీయటానికి ప్రయత్నించమనండి ఇలాగే అభ్యసనం కలిగించండి.





మడతలు చేసిన కార్డ్‌బోడ్‌ను ఉపయోగించి శిశువును నిలువు గీతలు, అడ్డ గీతలు గీయమని చెప్పండి. అలాగే వేలికి వేసుకునే రంగును శిశువు చేతికి రాసి ఆ చేతిని పట్టుకుని అద్దం మీదగానీ కాగితం మీద గానీ కదిలించి ఆకారాలు గీయించండి.






- పైకి, కిందికి, అడ్డంగా అనే పదాలు ఉపయోగిస్తూ నిలువు, అడ్డ గీతల్ని గీయండి. అలాగే పదాలు చెప్తూ శిశువు చేయి పట్టుకుని గీయించండి. తర్వాత శిశువు స్వచ్ఛందంగా అనుకరించేటట్లు సహాయం చెయ్యండి.
- కథల పుస్తకంలో గీతలు గీయించండి.
- చుక్కల్ని గీతలతో కలిపి బొమ్మల్ని గీయనివ్వండి. దారి కనుక్కునే చిత్రాల్లో గీతలు సరిగా గీచేటట్లు నేర్పించండి.

## అంశం 21 శిశువు సీసాలు, పాత్రల మూతల్ని త్రిప్పటం ద్వారా తెరుస్తుంది. వయస్సు 31-34 నెలలు

### సాధారణంగా



దైనందిన జీవితంలో చేతులు ఉపయోగించి కృత్యాలు చెయ్యటమే పనిచెయ్యటమంటే. మన పర్యావరణాన్ని మన అవసరాలకు అనుగుణంగా, మన ఆవశ్యకతలను తృప్తిపరచటానికి పనులు చేయటం మంచి నైపుణ్యం. ఈ నైపుణ్యాల్ని ఉపయోగించటానికి శిశువు స్వతంత్రంగా ఉండటం నేర్చుకుంటుంది. చెయ్యి, భుజం, వేళ్లు, మోచేతులలోని కండరాలను తగిన విధంగా ఉపయోగించగలిగితే శిశువు పనులు చెయ్యటంలో సామర్థ్యం పొందుతుంది.


### ప్రాముఖ్యత

శిశువు చెయ్యి, భుజం, ముంజేయిలోని కండరాలను నియంత్రణ చెయ్యటం చాలా ముఖ్యం. అప్పుడే బొటనవేలు, ఇతర వేళ్లు వస్తువుల్ని అన్వేషించటానికి వీలవుతుంది. అలాగే వస్తువుల్ని ఎలా పట్టుకుంటుందో చూడటం కూడా చెయ్యగలుగుతుంది.


### సమస్య

- మోచేయి కీలు నియంత్రణ సరిగా చేయలేకపోవటం.
- అరచేతిని, వేలి ఉపరితలాన్నీ, సరిగా ఉపయోగించలేకపోవటం
- చేతి కండరాల్ని సరిగా ఉపయోగించలేకపోవటం

## చేయదగిన పని



- వస్తువుల్ని త్రిప్పటానికి అభ్యసనం కోసం కాగితంలో చుట్టబడి ఉండే టాఫీలు శిశువుకిచ్చి రెండువైపులా త్రిప్పి లోపలుండే తినుబండారాన్ని తినేటట్లు చెయ్యండి.



- జిప్ ఉన్న దుస్తులు శిశువుకి తొడిగి జిప్‌ను పైకి, కిందికి లాగించండి.




- కీ ఇస్తే పనిచేసే ఆటవస్తువుల్ని ఎలా నడపాలో చూపించి శిశువుని కూడా దానికి కీ ఇచ్చే పద్ధతి తెలిపి, అలాగే చేసేలా చెయ్యండి.







- సీసాలు మొ॥ మూతల్ని త్రిప్పటం ద్వారా తెరవటాన్ని ప్రోత్సహించండి.





- అలాగే బెల్టుకి ఉన్న బకుల్ ఎలా పెట్టుకోవాలో ఎలా తీయాలో చూపి శిశువు అలా చేసేటట్లు నేర్పించండి.





- బట్టలకుంటే గుండీలు (బటన్‌లు) ఎలా పెట్టుకోవాలో ఎలా తీయాలో చూపించండి. ముందుగా పెద్ద గుండీలు పెద్ద కాజాలు ఉన్న దుస్తులతో ప్రారంభించి తర్వాత చిన్న గుండీలు చిన్న కాజాలు ఉన్న దుస్తులు ధరించటం నేర్పండి.





- పైపటంలో చూపినట్లు ముందు పెద్దబటన్‌లు ఉన్న దుస్తులు, తర్వాత చిన్న బటన్‌లు ఉన్న దుస్తులు ధరించటం అభ్యసన చేయించండి












- శిశువును ఆడుకునే పిండితో ఆడుకోవటానికి ప్రోత్సహించండి. దాన్ని పాముల్లాగా చెయ్యటం సాగతీయడం, రొట్టె కర్రతో గుండ్రంగా పామటం, చేతితో ఒత్తటం మొ॥ పనులు చేయించండి. ఇంకా వేరే విధంగా ఆ పిండిని ఉపయోగించటం తెలుసుకోనివ్వండి.

# అంశం 22 శిశువు ఒక వృత్తాన్ని చూస్తూ గీస్తుంది.

## వయస్సు 32-36 నెలలు

### సాధారణంగా



శిశువు గీతలు గీస్తున్నప్పుడు వ్రాతపరికరాన్ని (పెన్సిల్, పెన్) ఉపయోగిస్తుంది. ఈ కృత్యం బాగా చేయగలిగిన తర్వాత క్లిష్టమైన రేఖాగణితంలోని ఆకారాలు (ఉదా : వృత్తం) గీయటానికి ప్రయత్నిస్తుంది. అందుకోసం చేతిలోని పెన్సిల్‌ను సరైన వంకర వచ్చేటట్లు త్రిప్పి వృత్తాన్ని గీయగలుగుతుంది.


### ప్రాముఖ్యత

శిశువు వృత్తాన్ని గీయగలిగితే అక్షరాల్ని సరిగా రాయగలదని అర్థం. వృత్తాన్ని గీయలేని వారు అక్షరాల్ని సరిగారాయలేరని అర్థం. కాబట్టి వృత్తాన్ని చూపి రాయటం అలవాటు చెయ్యండి.


### సమస్య

- రాసే పరికరాన్ని సరిగా పట్టుకోలేకపోవటం.
- కుడి, ఎడమల్ని సరిగా అవగాహనచేసుకోలేకపోవటం
- ఒక దిశగా పెన్సిల్‌ను నడిపించలేకపోవటం

### చేయదగిన పని




శిశువు చేతిని (పటంలో చూపినట్లు) పట్టుకుని గుండ్రంగా త్రిప్పుతూ పెన్సిల్‌తో వృత్తాన్ని గీయించండి. శిశువు గీయగలిగితే అభినందించండి.






- శిశువును కాగితంపై వేలుతో వృత్తాలు గీసేలా గుండ్రంగా త్రిప్పటానికి ప్రోత్సహించండి. అలాగే గోడపై, ఇసుకలో చెయ్యమనండి. తర్వాత రంగుబలపం ఇవ్వండి. మీరు గీచిన వృత్తం చుట్టూ గీయమని చెప్పండి. తర్వాత తానుగా ఒక వృత్తం గీయమని చెప్పండి. గుండ్రంగా గీస్తే శిశువుని అభినందించండి. నవ్వు ముఖాలను దానిలో గీయండి. (చివరి పటంలో చూపినట్లు)





- శిశువు చేయి సులభంగా కదలటానికి ముందు పాత దినపత్రికల్ని వాడండి. దానిపైన రాయటం అలవాటైన తరువాత చిన్న కాగితాలపై గీయమని చెప్పండి. దానిద్వారా వేళ్లకు సున్నితమైన కదలికలు అలవాటవుతాయి.




- బాత్‌రూములో శిశువును గోడలపై ఆకారాల్ని గీయటం ప్రోత్సహించండి.





- నేలపై ఒక వృత్తం గీయండి. శిశువును దాని చుట్టూ నడవటం ప్రోత్సహించండి. అలాగే శిశువు అరచేతిపై వృత్తాలు గీయండి. వాటిని తన వేలుతో దిద్దమనండి.

- ఒక కాగితంపై దట్టమైన రంగుబలపంతో ఒక వృత్తం గీయండి. దానిపై వేలుతో దిద్దిన తర్వాత పెన్సిల్‌తో దిద్దమని చెప్పండి.





➜ క్రింది పటం చూడండి. ఒక వృత్తం గీచి శిశువును దాన్ని చూస్తూ గీయమనండి. తర్వాత శిశువుకి బహుమతిగా ఆ వృత్తంలో కళ్లు ముక్కు నోరు గీచి నవ్వుతున్న మొఖాన్ని గీయండి.



# అనుబంధం

## అనుబంధం - అ

# కఠినమైనచలన నైపుణ్యాలు


| అంశం | వివరణ | పేజి. నెం. |
|---|---|---|
| 1. | శిశువు కడుపు మీద పడుకుని తలను ఇటు అటు తిప్పుతుంది. (వయస్సు 0-1 నెలలు) | 23 |
| 2. | శిశువు కాళ్లు చేతులు ఆడిస్తూ ఆడుకుంటుంది. (వయస్సు 0-2 నెలలు.) | 25 |
| 3. | శిశువు తన కడుపుపై పడుకున్నపుడు తలను నిటారుగా శరీరం మధ్యగ నిలబెడుతుంది. ఎత్తుకున్నపుడు అలాగే కూడా తలను నిలబెడుతుంది. (వయస్సు 1-3 నెలలు.) | 29 |
| 4. | శిశువు మోచేతుల మీద, కడుపుపై భారం వేసి తలను, ఛాతిని పైకి ఎత్తుతుంది. (వయస్సు 3-5 నెలలు) | 32 |
| 5. | శిశువు కడుపుపై పడుకొని బరువుని చేతిపై భరిస్తుంది. (వయస్సు 4-6 నెలలు.) | 34 |
| 6. | శిశువు ఆధారం కల్పిస్తే కూచుంటుంది. (వయస్సు 3-4 నెలలు.) | 39 |
| 7. | శిశువు శరీరాన్ని కడుపు మీద నుండి వీపు పైకి తిప్పుతుంది. (వయస్సు 5-6 నెలలు) | 41 |
| 8. | శిశువు శరీరాన్ని వీపుపై నుండి కడుపుపైకి తిప్పుతుంది (వయస్సు 6-7 నెలలు) | 44 |
| 9. | శిశువు ఎలాంటి ఆధారం లేకుండా స్థిరంగా కూర్చోగలదు (వయస్సు 6-8 నెలలు) | 46 |
| 10. | శిశువు పొట్టను నేలపై ఆనించి పాకుతుంది (వయస్సు 6-8 నెలలు) | 51 |
| 11. | శిశువు చేతులు, మోకాళ్లను ఉపయోగించి దోగాడుతుంది (వయస్సు 9-11 నెలలు) | 53 |
| 12. | శిశువు వస్తువుల్ని (కుర్చీ లాటి వాటిని) పట్టుకుని తన శరీరాన్ని పైకి లేపి నిలబడుతుంది. (వయస్సు 9-11 నెలలు) | 58 |
| 13. | శిశువు బెంచిలాంటి వస్తువును పట్టుకుని నిలబడి, పక్కలకు నడుస్తుంది. (వయస్సు 10-12 నెలలు) | 63 |
| 14. | స్వతంత్రంగా ఇతరుల సహాయం లేకుండా శిశువు నిలబడుతుంది. (వయస్సు 11-13 నెలలు.) | 65 |
| 15. | శిశువు స్వతంత్రంగా నడుస్తుంది. (వయస్సు 13-15 నెలలు.) | 71 |
| 16. | శిశువు ఒంటికాలిపై నిలబడుతుంది (వయస్సు 14-16 నెలలు) | 74 |
| 17. | శిశువు పెద్దల సహాయంతో లేక మెట్లపక్కనున్న అడ్డుకొయ్యల్ని పట్టుకుని మెట్లపైన నడుస్తుంది.(వయస్సు 16-18 నెలలు) | 77 |
| 18. | శిశువు మెట్లపక్కనున్న అడ్డుకొయ్యల్ని ఆధారంగా చేసుకుని మెట్లు దిగుతుంది (వయస్సు 18-20 నెలలు) | 79 |
| 19. | శిశువు కొద్దిసేపు కాలి వేళ్లపై నిలబడుతుంది. (వయస్సు 22-24 నెలలు) | 81 |
| 20. | శిశువు నిలుచున్న స్థలంలోనే (రెండు కాళ్లు గాల్లో పెట్టి)దుముకుతుంది.(వయస్సు 26-30 నెలలు) | 82 |
| 21. | శిశువు ఎలాంటి ఆధారం లేకుండా మెట్లు ఎక్కుతుంది. ముందు రెండు పాదాలు ఒకే మెట్టుపై ఉంచుతారు. (వయస్సు 26-30 నెలలు) | 86 |
| 22. | శిశువు రెండు కాళ్లు ఒకేసారి లేపి పైమెట్టు నుండి క్రింది మెట్టుపైకి దుముకుతుంది. (వయస్సు 30-36 నెలలు) | 88 |
| 23. | శిశువు ఎటువంటి ఆధారం లేకుండానే మెట్లపైకి ఎక్కటం, దిగటం చేస్తుంది.(వయస్సు30-36నెలలు) | 90 |

## అనుబంధం - ఆ

# సున్నితమైన చలనం


| అంశం | వివరణ | పేజి. నెం. |
|---|---|---|
| 1. | శిశువు చేతిపైన ఉంచిన వస్తువును పట్టుకుంటుంది. (వయస్సు 0-3 నెలలు) | 113 |
| 2. | శిశువు శరీర మధ్యస్థంగా ఉంచిన వస్తువును రెండు చేతులతో అందుకొని పట్టుకుంటుంది. (వయస్సు 2-4 నెలలు) | 115 |
| 3. | శిశువు చేతిలో ఉన్న వస్తువుని వదిలివేస్తుంది. (వయస్సు 3-6 నెలలు) | 119 |
| 4. | శిశువు వస్తువుల్ని, ఆటబొమ్మల్ని నోట్లో పెట్టుకుంటుంది. (వయస్సు 3-6 నెలలు) | 122 |
| 5. | శిశువు ఒక చేతిలోని వస్తువును రెండోచేతిలోకి మారుస్తుంది. (వయస్సు 4-6 నెలలు) | 125 |
| 6. | శిశువు బొటన వేలు, ఇతర రెండు వేళ్లతో వస్తువును పట్టుకుంటుంది. (వయస్సు 6-8 నెలలు) | 131 |
| 7. | శిశువు చూపుడు వేలితో వస్తువుల్ని చూపిస్తుంది. (వయస్సు 6-8 నెలలు) | 132 |
| 8. | శిశువు గోలీల లాంటి చిన్న వస్తువుల్ని బొటనవేలు, తర్వాత రెండు వేళ్లతో పట్టుకుంటుంది. (వయస్సు 8-10 నెలలు) | 136 |
| 9. | శిశువు రంగు బలపాలు లేక చాక్‌పీస్ పట్టుకొని గీతలు గీయటానికి ప్రయత్నిస్తుంది. (వయస్సు 10-11 నెలలు) | 139 |
| 10. | శిశువు ఒకసారికి ఒక పుస్తకంలోని 2 లేక 3 పుటలను త్రిప్పిగలదు (వయస్సు 10-11 నెలలు) | 142 |
| 11. | శిశువు ఒక వస్తువుపై మరోవస్తువు పెడుతుంది. (వయస్సు 12-14 నెలలు) | 145 |
| 12. | శిశువు తనకు తానుగా కాగితంపై నిర్లక్ష్యమైన గీతలు గీస్తుంది. (వయస్సు 12-14 నెలలు) | 147 |
| 13. | శిశువు బంతిని ఒక దిక్కుగా పైకి విసురుతుంది. (వయస్సు 12-14 నెలలు) | 150 |
| 14. | శిశువు బియ్యం గింజలు, దారంలాంటి చిన్న వస్తువుల్ని పట్టి ఎత్తగలుగుతుంది. (వయస్సు 12-14 నెలలు) | 156 |
| 15. | శిశువు మూడు చెక్కదిమ్మెలను ఒకదానిపై మరొకటి ఉంచుతుంది. (వయస్సు 14-17 నెలలు) | 158 |
| 16. | శిశువు నిర్లక్ష్యంగా గీసే గీతల్ని, సరళరేఖల్ని గుర్తించగలుగుతుంది. (వయస్సు 18-22 నెలలు) | 161 |
| 17. | శిశువు తలుపులకు ఉండే గుండ్రని గుబ్బను త్రిప్పగలదు (వయస్సు 22-25 నెలలు) | 163 |
| 18. | శిశువు పుస్తకంలోని పుటల్ని ఒకొక్కటిగా త్రిప్పగలదు (వయస్సు 22-25 నెలలు) | 166 |
| 19. | శిశువు ఆరు చెక్క దిమ్మెలను ఒకదానిపై మరోటి పెట్టగలదు (వయస్సు 23-26 నెలలు) | 169 |
| 20. | శిశువు నిటారుగా ఉన్న, అడ్డంగా ఉన్న గీతలను అనుకరించి గీస్తుంది. (వయస్సు 26-30 నెలలు) | 173 |
| 21. | శిశువు సీసాలు, పాత్రల మూతల్ని త్రిప్పటం ద్వారా తెరుస్తుంది. (వయస్సు 31-34 నెలలు) | 177 |
| 22. | శిశువు ఒక వృత్తాన్ని చూస్తూ గీస్తుంది. (వయస్సు 32-36 నెలలు) | 182 |

# పరిశీలన గ్రంథాలు

# పరిశీలన గ్రంథాలు


Coupe.J, Goldbart.J, (1987), Communication before Speech, Beckenhan, Croom Helm Publishers, London.

Ingram.D, (1989) First Language Acquisition, Cambridge University Press, New York.

Robert.E, Owens JR, (1984) Language Development an Introduction, Merrill Publishing Company, Columbus.

KiernanC, Reid B, Goldbart J, (1987) Foundation of Communication and Language, A Course Manual, Manchester University Press, British Library Cataloguing.

Goerge H. Shames (1990) Human Communication Disorders, Merill Publishing Company, Columbus.

Robyn Elewis and Claire penn (1989), Language Therapy a Program to Teach English. Whurr Publishers, London.

Thomas J. Hixon (1980) Introduction to Communication Disorders Prentice - Hall Publishers New Jersey.

Soladier (1980) Interdisciplinary Language Intervention Program for the Moderately to Profound Language Retarded Child, Grune and Stratton Publishers, New York.

Charles Vanriper (1996), (Ix Ed) Speech Correction An Introduction to Speech Pathology and Audiology, Allyn and Bacon Publishers, London.

Diana Williams (1995), Early Listening Skills. Winslow Press Publishers. Tellford Road, Bicester.

Gleason BJ, (1989) Development of Language (II Ed) Merrill Publishing Company, Columbus.

Gilbert Mackay, and William Dunn (1989) Early Communicative Skills, Routledge publishers, London and New York.

Subba Rao T.A, NIMH, A Manual on Developing Communication Skills in Mentally Retarded.

Lunch, C and Cooper, J (1991) Early Communication Skills, Winslow Publishers, Bicester.

Vickim Johnson, (1975) Step By Step Learning Guide for Regarded Infant and Children. Syracuse University Press, New York.

M.N.Hegde (1996) A Course Book On Language Disorders in Children. Singular Publishing Group, Sandiego - London.

L. Makohon (1980) Teaching Expressive and Receptive Language to Students with Moderate and Severe Handicaps. Pro.Ed, Publishers, Texas.

Michaelis. C.T, (1983) Handicapped Infants and Children, University Park Press Publishers, Baltimore.

Gorge T. Mencher, Ph.d (1981) Early Management of Hearing Loss, Grune and Statton Publishers, New York.

Jerry L. Northern Ph.d (III Ed) (1984) Hearing in Children, Williams and Williams Publishers, Baltimore / London.

Sharon A. Raver, (1991) Strategies for Teaching at risk and Handicapped Infants and Toddlers. A Tran disciplinary Approach, Merrill Publishers, New York.

Ronald S. Illingworth (X Ed) (1987) The Normal child, Churchill Livingstone London.

Ronald S. Illingworth (VIII Ed) (1984) The Development of Infant and Young Child Normal and Abnormal, churchill Livingstone, London.

Charles W. Snow (1989) Infant Development, Prentice Hall, Englewood Cliffs Publishers, New Jersey.

Wesly Brown, S. Kenneth Thurman, Lynda F. Pearl (1993) Family Centered Early Intervention with Infants and Toddlers, Paul. H Brookes Publishers, Baltimore.

Sharma. P. L, Source book for training teachers of Hearing Impaired (1987), National counsel of educational research and training New Delhi.

Cruttendes, language in infancy and childhood a linguistic introduction to language (1979), Manchester University press publishers.

M.C.Garthy, physically handicapped child (1984), Faber and Faber publishers, London.

Sophia levitte, treatment of cerebral palsy and motor delay (1995), Black well publishers, London.

Ravera. S.A. Strategies and techniques for infants and toddlers with severe disabilities (1991) Merrill Publishers.

Hayes and Newby, Audiology (1979) University of Merry Land, Prentice-hall Publishers, New Jersy.

Holle.B, Motor development in children normal and retarded, (1976) Black well Publishers, London.

Mc. Cormick screening for hearing impaired in young children, (1988) Croom Helm Publishers, London.

Finnie. NR (1974) Handling the young cerebral palsied child at home, (II Ed) New York. Duntton - Sunrise, Inc.

Levitt.S (1995) Treatment of Cerebral Palsy and Motor Delay (III Ed) Oxford, Blackwell Science Ltd.

Hincheliffe.A (2003) children with Cerebral Palsy - A Manual for therapists, parents and community workers, New Delhi Vistaar Publications.

Scherzer.A.L, Tscharnuter.I, (1990) Early Diagnosis and therapy in Cererbal Palsy - A Primer on Infant Developmental Problems New York, Marcel Dekker Inc.

Penso.D.E (1987) Occupational therapy for children with Disabilities. South Wales, Croom Helm Ltd.

Winson.E.B (1998) Occupational therapy for children with special needs, London, Whurr Publishers Ltd.

Short De Graff. A.M., Palisano.J.R. (1988) Human development for occupational and physical therapist, Baltineore, USA, Williams & wilkins.

Shepherd B.R (1995) Physiotherapy in Pediatrics (III edition) Oxford. Butterworth & Heinemann Ltd.

Campbell K.S, Physical therapy for children Saunders Publishers.

Campbell K.S (1984) Pediatric Neurologic Physical therapy USA, Churchill Livingstone Inc.

Thomson A, Skinner A, Piercy J, (1996) Tidy's Physiotherapy (XII Ed) Mumbai, India, Varghese publishing house.

Wilhelm J.I, (1993) Physical therapy Assessment in early Infancy USA, Churchill Livingstone.

Long M.T, Toscano.K, (2002) Pediatric Physical therapy (II Ed) Maryland, Lippincott Williams and wilkins.

Scrutton.D, Gilbertson.M (1975) Physiotherapy in Pediatric Practice. London, Butter worths group.

O Brien.C, Hayes.S (1995). Normal and Impaired motor development, London, Chapman and Hall.

Holle.B (1976) Motor Development in children Normal and Retarded, Oxford, Blackwell scientific Publications.

Werner.D (1987) Disabled village children - A guide for community health workers, Rehabilitation workers and families, USA, The Hesperian foundation.

Bailey.B.D, Wolery M, (1989) Assessing Infants and preschoolers with handicaps, USA, Mancmillan Publishing Company.

Persha. AJ, Sivakumar.T.C., Narayan.J, Madhavilatha.K, (2003) RAPID - Reaching and Programming for Identification of Disabilities - A Package on Prevention and Early detection of childhood disabilities for grass root level workers, Secunderabad, NIMH.

Persha A.J, Rao.S. (2003) Early Intervention to IUGR children at risk for developmental delays, Secunderabad, NIMH.

Snow.W.C, (1989) Infant Development, USA, Prentice Hall International Ltd.

Illingworth S.R, (1991) The normal child some problems of the early years and their treatment (Xed) London, Churchill livingstone.

Illingworth S.R, (1984) The development of Infant and young child (VIII Ed), London, Churchill livingstone.

Martin N.J, Jens G.K, Attermeier M.S, (1986) The Carolina curriculum for Handicapped Infants and Infants at Risk Battimorem, Paul H, Brookers Publishing Co.

Jaeger.L, (1987) Home Program Instruction Sheets for Infants and Young children, USA Arizona, Therapy Skill Builders.

Kohli.T (1987) Portage Basic training Course for Early Stimulation of preschool children in India, New Delhi, United Nations Children's fund.

Batshaw.L.W, Perret.M.Y, (1986) children with Handicaps - A Medical Primer (II Ed) Baltimore, Paul.H, Brookes Publishing Co.

Brown L.S, Donovan.M.C (--) Developmental Programming for Infants and Young Children (II Ed) (Vol 5) USA, The university of Michigan Press.

Zelle S.R, coyner B.A, (1983) Developmentally Disabled Infants and Toddlers, Assessment and Intervention, Philadelphia, F.A. Dawis Company.

Banerjee.A, Hamblin.T, (1995) Physical Management for the Cerebral Palsied child. Calcutta, India, Indian Institute of Cerebral Palsy.

Burns.R.Y, Macdonald.J (1998). Physiotherapy and the growing child, London, W.B. Saunders Company Ltd.

Gallahue.D.L, Ozmun.J.C (1998) Understanding Motor Development - Infants, Children, Adolescents, Adults (II Ed) Singapore, MeGraw - Hill Companies.

Keefe.J (1999) Assessment of low vision in developing countries book 2 - Assessment of functional vision, Geneva, WHO.

Krajicek.M.J, Tomlinso, A.I.T (1983) Detection of Developmental Problems in children -Birth to Adolescence (II Ed) Baltimors, University Park Press.

Calancy.H, Clark.J.M (1990) Occupational therapy with children, Melbourne, Churchil livingstone.

Thopson.J.R, O'Quinn.A (1979) Developmental Disabilities - Etiologies, Manifestations, Diagnosis and Treatment, New York, Oxford University Press.

Handbook of care and training for developmental disabilities (1991). No:4 No:3, Japan League for the mentally retarded.

Shafer.S.D, Moerch.S.M, (1989) Developmental Programming for Infants and young children (III Ed) (Vol 3) USA, University of Michingan Press.

Snow. W.C, (1989) Infant Development, New Jersey, Prentice Hall.

Illingworth.S.R (1991). The Normal Child - Some problems of the early years and their treatment (X Ed) Edinburgh, Churchill Livingstone.

Illingworth.S.R (1983). The development of the Infant and young child - Normal and Abnormal (VIII Ed) Edin burgh, churchill Living stone.

Rosen blith.J.F, Sims-knight J.E, (1985) In the beginning - Development in the first two years of life, New Delhi, Sage Publications.

Gentile.M, (1997) Functional Visual Behavior - A Therapists Guide to Evaluation and treatment Options, USA, AOTA.

Warre.H.D, (1994). Blindness and children - An Individual differences approach New York, Cambridge University press.

Persha. A.J, Nawvi.K.R, (2004) Visual stimulation Activities for Infants and Toddlers - A Guide to parents and Caregivers, Secunderabad, NIMH.

Bee,H, (1999). The growing child! An Applied Approach (IV Ed) New York, Longman.

Cole,M, & Cole.S.P, (2001). The Development of Children (IV Ed). New York! Worth Publishers.

Berk, L.B.(1993). Infants, Children, and Adolescents. Boston: Allyn and Bacon.

Osofsky J.B. (1979). Handbook of infant development. New York: john Wiley & Sons.

Seifert, K. Hoffnug.R.J. (2000). Child and Adolescent Development (V Edition). Boston: Monghton Mufflin Company.

Snow C.W. (1998) Infant Development. New Jersey: Englewood Cliffs.

Mussen H.P. et.al (199--). Child Development & Personality (VII Ed) New York: Marper & Row.

Faber R. & Martin C.L (2003). Exploring Child development. Boston: Allyn and Bacon.

Bee M. & Boyd D.(2002) Lifespan development (III Ed). Boston: Allyn and Bacon.

Hurlock E.B. (1975) Developmental Psychology (IV Ed) New Delhi. Tata McGraw hill Publishing Company Ltd.

Jones F.R. & Margun R.F. (1985). The Psychology of Human Development (II Ed). New York: Marper & Row, Publishers.

Chaube S.P (1987). Developmental Psychology Agra: Lakshmi Narain Agarwal Educational Publishers.

Lefrancois C.R (1990). The Lifespa (III Ed). California: Wadsworth Publishing Company.

Lugo J.O. & Mershey G.L, (1979), Human Development: A Psychological, Biological, and sociological Approach to the Life Span (II Ed). New York: Macmillan Publishing Co., Inc.

Hughes F.P & Lloyd D.N (1985). Human Development Access the Life Span. New York: West Publishing Company.